# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

MAY 1991

Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాంస్కృతిక పత్రిక

సంపుటి: 8 మే 1991 సంచిక: 5

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(908) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Srilata Rao - Shah
(718) 720-5632

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthropic Projects*
Mr. Munagala V. Ramana
(908) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(908) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట :

ఇరువది సంవత్సరాలుగా తెలుగు కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తున్నాం. ఇదే గాక మిగతా ప్రదేశాలలోని తెలుగు సంఘములతో కూడా పరిచయం వుంది. అన్ని చోట్ల ఒకే కష్టం. కార్యక్రమాల్లో వంట చేయటం అనేది. చేసిన వారే ప్రతి సంవత్సరమూ, ప్రతి పండుగకూ చేస్తూంటే ఎప్పుడో ఒకప్పుడు విసుగనిపించక పోదు. క్రొత్త వారు వస్తూండాలి. కనీసం 50 మంది వాలంటీర్లు వుంటే, 25/25 మందిని మనం చేసే రెండు (ఉగాది, దీపావళి) కార్యక్రమములకు విభజించుకోవచ్చును. అందరూ అందలం ఎక్కుతే మోసేవారెవరు? ఎవరికి వారు ఏదో కారణాలను చూపించుకుని, తప్పించుకుంటూవుంటే కావలసిన పని ఎలా జరుగుతుంది? ఏమ... అంటే అందరూ CATERING అనటమే. కానీ 21వ పేజీలో వ్రాసినట్లు మనిషికి $15 చొప్పున, నలుగురు కలిసిన స్వాములే $60 ఇచ్చి కార్యక్రమానికి రాగలరా? అప్పుడు ఇంకో ప్రాబ్లమ్. ఇలా ఒకచేయి వేస్తే బాగుంటుందూ... మీ అభిప్రాయాలు తెల్పండి

— కి.ర —

అట్టమీది బొమ్మ :

"ప్రణయం"

— సాయికృష్ణ

## విషయసూచిక


1. మా మాట ... 2
2. టార్చిలైటు..... కరుణ కుమార్ ... 3
3. పసిపాప కన్నీరు... గేయం... తరంగిణి ... 3
4. TANA CONFERENCE ... 5
5. గతుకులు.. కథ... బమ్మిడి జగదీశ్వరరావు ... 6,7,8,25
6. 20 QUESTIONS OF THE MONTH ... 9
7. పాముల పుట్ట... కథ... అరిగే రామారావు ... 11,12,13
8. కిటుకంతా... గేయం... పాలాని సోమరాజు ... 13
9. దీపావళి రామాయణం.. కథ ...విశ్వనాథ పావని శాస్త్రి ... 15
10. నీటమునిగిన నిజాలు.. కథ.. భమిడిపాటి వెంకటరమణ ... 16,17
11. కమ్మని జ్ఞాపకాలు.. గేయం.. ఎస్. శంకరయ్య ... 17
12. TOUR OF SIVA PRASAD, KALA KRISHNA ... 19
13. మధుగీతి.. గేయం.. పప్పు వేణుగోపాలరావు ... 19
14. REVIEW OF SIVA PRASAD CONCERT ... 20
15. FROM PRESIDENT ... 21
16. మనలో మాట ... 21
17. అవతలి ఒడ్డు ... కథ... కె. సరునాయుడు ... 22,23,24,25
18. సినిమా రివ్యూ .. పిప్పళ్ళ సూర్యప్రకాశరావు ... 26
19. మదర్... గేయం... ఇందిర ... 27
20. MATRIMONIAL ... 29
21. తెల్లారింది కదా!-గేయం- మల్లాప్రగడ రామారావు ... 29
22. బస్సు కథ... కథ... అనామధేయం ... 30,31
23. వీరమరణం.. కథ.. నన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి ... 30
24. కోపం... అనామధేయం ... 31
25. వందే వాల్మీకి కోకిలమ్.. ప్రయాగ రామకృష్ణ ... 33
26. QUESTION OF THE MONTH ... 33
27. దోషి దొరక్కపోతు.. మల్లాది వెంకటకృష్ణమూర్తి ... 34
28. చందమామ రావే, జాబిల్లి రావే.. కొండపల్లి కోటేశ్వరమ్మ ... 35
29. కా, పురుషులు... కె. వరలక్ష్మి ... 36
30. ANSWERS TO THE QUESTIONS ... 37


—o0o—


EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


================================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**********************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

కొత్తగా ఎన్నికైన జిల్లా బోర్డు ప్రెసిడెంటు గంటయ్యగారి పుణ్యమా అంటూ రెడ్డిపాలెం గ్రామంలో ఒక ఎలిమెంటరీ పాఠశాల వెలిసింది.

ప్రెసిడెంటుగారి ఆజ్ఞ ప్రకారం ఊళ్లో మోతుబరుల దగ్గర చందాలు వసూలుచేసి, ఆటల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ఇచ్చి ఆ సంవత్సరం ఆరోగ్యవారం జరిపించారు హెడ్మాస్టర్లు జకరయ్య. కాని ఆ బహుమతులన్నీ కింది కులాల వారికే సంక్రమించటంవల్ల ఆ ఊరి పెద్దల ఆధిక్యత విన్నబుచ్చుకుంది. అంతే. సభ చేసి ఇచ్చిన వస్తువులు వెనక్కి తీసుకుని తమ పిల్లలకే యివ్వవల్సిందనీ లేకుంటే తన్నుతామనీ జకరయ్యను బెదిరించారు. దిక్కు తోచని జకరయ్య ప్రెసిడెంటుగారి శరణు జొచ్చాడు. ఎన్నికలు దగ్గర పడ్డాయి. అందులోనూ తను ఎమ్మెల్యేగా నిలబడబోతున్నాడు.




— కరుణాకుమార్

అంత ముందుచూపు లేకుండా వ్యవహరిస్తాడా ప్రెసిడెంటు? గ్రామం వొచ్చి పరిశీలించి పరిష్కరిస్తాను వెళ్ళమన్నాడు.

గ్రామపెద్దల ఒత్తిడి వల్ల బహుమతులన్నీ వాపసు ఇచ్చేసేరు పిల్లల తల్లిదండ్రులు. ఒక్క టార్చిలైటు పుచ్చుకున్న చాకలి తప్ప. ఆ కుర్రవాడి తండ్రి ఇవ్వకపోగా యిచ్చినవారిని రెచ్చగొట్టాడు. అందరూ కత్తులూ, కటార్లూ పట్టుకుని పెదరెడ్డి ఇంటి మీద పడ్డారు. అరాచకం చెలరేగింది.

ప్రెసిడెంటుగారు గ్రామం వొచ్చి రెడ్డిగారింట విందారగించి వెళ్లిపోయారు.

ఊళ్లో అరాచకం రేపిన కారణంగా జకరయ్యను ఉద్యోగం నుంచి బర్తరఫు చేసినట్లు గంటయ్యగారి సంతకంతో జిల్లా బోర్డు ఆఫీసు నుంచి తాఖీదు వచ్చింది. *

రాజబాబు స్వగృహానికి వచ్చిన ఓ బాల్యమిత్రుడు "బాగుందోయ్- చాలా చక్కని ఇల్లే. చాలా చౌకగా కూడా కొన్నావటగా? అవునూ- ఇక్కడ ఇంత చౌకలో ఇల్లుందని ముందు నీకెలా తెలిసిందోయ్?" అని కుతూహలంతో అడిగాడు.

"ఏముందీ... ఓ రోజు ఈ రోడ్డంట వెళ్తాంటే, ఈ చుట్టుపక్కల ఏ ఇంట్లో నుంచో ఓ అమ్మాయి చెవులు గింగురుమనేలా సంగీత సాధన చేయడం వినిపించింది. అంచేత, తప్పకుండా ఇక్కడ ఏ ఇల్లయినా చౌకలో దొరుకుతుందని వాకబు చేశాను అంతే!" అన్నాడు రాజబాబు. ●


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

JEWELS INDIA INC.
at Sam & Raj
The Trendsetters in diamond & Gold jewelry

24 KT. Bangles
CHAINS & KARA BARS & COINS
22 KT. Jewelry
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
Jewels de paragon Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

37-08 74th Street, Jackson Heights, NY 11372




While You Are in India Visit:
JEWELS DE PARAGON
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


## పసిపాప కస్సు

ఏడవకు-ఓ బాబు.
ఏడవకు నా బాబు!
ఏడిస్తే.

నువ్వు కన్నీరు చిందిస్తే
చూడలేదు ఈ తల్లి!
నువ్వు చిరునవ్వులు చిందించు!
మా చికాకులు మరిపించు!

నీ తడబడు అడుగుల్తో.
ముద్దు మాటల్తో
ఆనంద శిఖరాలు ఎక్కించు!
నిన్ను అక్కున చేర్చి అమ్మగా
ఆత్మీయత అందిస్తాను!
మమతానురాగాలు కురిపిస్తాను!

—'తరంగిణి'



# SKYLINE

## INTERNATIONAL TRAVEL CORPORATION

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA



# *The Fastest Way For Your Savings To Grow...*

**Earn highest interest**

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

**Fast, efficient service**

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

**It's easy to bank with SBI**

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

**You can benefit by banking with SBI**

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# *The 8th North America Telugu Conference*

**July 5 - 6, 1991**

**The World Congress Center, Atlanta, Ga.**

**మనసంస్కృతి - మనప్రగతి**

**"Our Culture - Our Progress"**

Keynote Speaker: Sri Ramoji Rao, Chief editor of *Eenadu*
Distnguised Guest: Hon'ble Abid Hussain,Indian Ambassador to USA
Visiting Movie Artists: Murali Mohan, Gummadi, Satyanarayana, Sarat Babu, Janaki, Rallapalli and others
Visiting Scholars and Poets from Andhra Pradesh; Music concert by Smt. Vedavathi Prabhakar and Party; *Ashtavadhanam* by Sri Medasani Mohan

*** Performances by Telugu artists from North America * Telugu America Pageant * Panel discussions for youth and Adults * Alumni Meetings * Youth Mixer * Exhibits ***

**Commercial Exhibits**

The rental rates are $300,$500, and $1,000 per booth depending upon the size and location . Those who are interested in renting a booth to sell jewelry, sarees, arts and crafts can call Smt. Sheela Lingam at (404) 882-8596.

**Art Exhibits**

Entries of paintings or drawings and photographs from youth and adults are invited . Prizes will be awarded for the best entries. For additional information, please contact Sri Rama Rao Meka at (404) 643-7576.

**Souvenir**

Advertisements are invited for publication in the conference souvenir.The rates are as follows: Back Cover - $1,000, Inside front cover - $750, Inside back cover-$750, Full page - $350, Half Page - $200. Finished page size is 8.5" X 11". Please send the camera ready copy with a check payable to the 8th North America Telugu Conference. For further information on Souvenir, please call Sri P.Ravi Sarma (404) 491-9305

**Hotel Reservations**

Please call the Omni Hotel directly at (404) 659-0000 or (800) THE OMNI and ask for special rates for TANA conference .

**Cultural Programs**

Those who wish to particpate in the cultural programs must call as early as possible and make the necessary arrangements. We particularly solicit entries by our talented children and youth. For further Information, please call Smt. P. Seshu Sarma (404) 491-9305

**Registration and Donation**

| | |
|---|---|
| Grand Benefactor(includes Registration): | $1000 or more |
| Benefactor(includes Registration): | $500 |
| Early Family Registration(post marked by 4/30/91) | $160 |
| Early Single registration(post marked by 4/30/91) | $50 |
| Family Registration(after 4/30/91) | $200 |
| Single Registration(after 4/30/91) | $60 |

For Further Information Call
**Convenor: Mangaraju Vanapalli (404) 471-7928**
**Co-Convenor: Ranakumar Nadella (404) 973-0436**
**Co-Convenor: T.Ramachandra Reddy (404) 863-5558**
P.O.Box 870250 Morrow, Georgia 30287-0250








కపిలేశ్వరపురంలో వేదపాఠశాల

హిందూ సనాతన ధర్మ గ్రంథాలు వేద
ములు. వాటిలో ప్రార్థనలు, విధులు,
నిత్యావసర విధానములన్నీ క్రోడీక
రించబడి యున్నవి. సంస్కృత
భాష వెనుకబడినప్పుడు, వాటితో
పాటు వేద విద్య కూడా వెనుకంజ
వేసింది. అయితే మానవ జీవన
సరళిని రూపొందించే ఈ వేదము
లను పునరుద్ధీకరించుటలో కపి
లేశ్వరపురంలోని వేదపాఠశాల
ముందంజవేస్తున్నది. ఈ సనాతన
ధర్మమును పోషించుటకు మీ
యందరి సహాయ సహకారములు
ఎంతో అవసరం. మీ మీ చందాలను
TELUGU FOUNDATION OF TANA
P.O. BOX 1827, TROY, MI 48098 కు
TELUGU FOUNDATION OF TANA పేరు
మీద పంపించండి. లేకపోతే THE
COMMITTEE FOR HELPING VEDA
PATHASALAS, 15 CONDUIT WAY,
COLONIA, NEW JERSEY 07067.
వివరములకు: శాస్త్రి కంభంపాటి,
(908) 396-3941 ను పిలవండి.

---

నీతో కదిలే ప్రపంచమే నీ మనసు, నీ మనోకల్పమే, ఈ ప్రపంచం

** ** **

ఔన్నత్యాన్ని అగాధం ఆహ్వానించడమే ఆనందం.

# గతుకులు

● బమ్మిడి జగదీశ్వరరావు



ఇన్నాళ్ళూ నాలుగు బియ్యపు గింజలో ధాన్యపు గింజలో పడితే ఆ ఇంటి ముందు కోళ్ళేరుకొనేవి. కానీ ఇప్పుడు నాలుగ్గింజలు పడితే కోళ్ళు కన్నా ముందు కన్నప్పడు ఏరుకుంటున్నాడు. 'లచ్చిమీ తల్లీ' అని కళ్ళకద్దుకుని 'కళ్ళవుపడవా' అని ఇంట్లోకి కేక పెట్టి యజమాన్నని నిరూపించుకుంటున్నాడు. ఇప్పుడూ అదే పనిలో వుండి బుగ్గిపాలయిన చేటలో నుండి జారిపడ్డ నాలుగు గింజల్నీ కోడిలాగ కళ్ళెట్టుకొని ఏరాడు. అసలు కాలమే మారిపోయింది. అందుకనే తన బతుకూ మారిపోయిం దనుకుంటాడు అప్పుడు.

కన్నప్పడిని కవాదిలేసి, రెండెకరాల భూమ్మాత్రం ఇచ్చి ఎళ్ళిపోయారు అతడి తలిదండ్రులు. నలుగురు కూతుర్లను గన్న తాను అది నిలుపుకోవడానికి నానా జెంజాటూ పడిపోయేడు. ఇప్పటిద్దరు కూతుర్లకీ పెళ్ళి చేసేసాడు. మరో కూతురుకి ఈమధ్యే సంబంధాలు చూస్తున్నాడు. ప్రస్తుతం ఎకరా భూమే మిగిలింది. అయినా ఎకరాకి ఎన్ని గరిసెలు పండుతాయని? ఆ పంట ఏడాది పొడువునా ఎలా వస్తుంది? బత్తెము వెచ్చముకే చాలదు. పైగా చుట్టాలూ వచ్చిపోయే వాళ్ళూ...సాకలి కర్చూ, మంగలి కర్చూ...కూర కర్చూ...ఇవన్నీ ఎట్టాగో తంటాలు పడ్డా పొయ్యి మీదకుంటే కిందకుండదు. పొయ్యి కిందకుంటే పొయ్యి మీద కుండదు. అందుకే కన్నప్పడు కూలి పనికెళ్తాడు. నుయ్యి తవ్వుతాడు...పునాదులు తీస్తాడు. సొప్ప కొడతాడు. మట్టి పనికెళ్తాడు. ఒకటని ఏటి, అన్ని పనులూ చేస్తాడు. మరి కన్నప్పడుతోపాటు ఆడి పెళ్ళాం వరాలు గొప్ప తవ్వటానికి...గాబు తీతకి...ఎగరబోతకీ...చేమకోతలకీ అన్నిటికీ బయలుదేరుతుంది. అదీ చాలదని తమ ఇద్దరి కూతుర్లనీ ఎంటేసుకు ఎల్తుంది. ఎకరా పంట పనులకు ఇంటిల్లిపాదీ కష్టపడతారు. అలా అయితేనేగానీ ఈదుకు రాలేక పోతున్నారు అన్న ఆలోచన వారికేనాడూ రాలేదు.

"బియ్యమేరివావుగావాలా, అందులో దొరికివ దాన్నెపు గింజలు సెంబుతో సిదుపుతానుగానీ... కూరేదన్నా బ్రటామి...నువ్వూ నేమా అయితే పరవాలేదు. పెద్దమ్మి కూడా వచ్చింది కదా... ఎళ్ళు" అంది వరాలు.

భార్య మాట విని అక్కడ నుండి నడిచాడు కన్నప్పడు. పెద్దమ్మి మళ్ళీ వచ్చింది. 'పెళ్ళి సెయ్యడాకే సచ్చీసెడీ ఒకొద్దుకొస్తుంటే...ఈ పురుడులూ పున్నేలూ నావల్ల కాదు' అనుకున్నాడు. కానీ కూతురు ఏడుపు గుర్తొచ్చి కడుపు కరిగి పోయింది. 'అదేటో ఎదవ దురదుష్టం కాపోతే దానికి ముగ్గురూ ఆడపిల్లలే. నాలుగో పురిటికి వచ్చిందిప్పుడు. ఈసారన్నా మొగపిల్లాడు పుడితే బావున్ను' అనుకున్నాడు. ఎవరయితే ఏంలేం' అంత లోనే మరేం గుర్తుకొచ్చిందో పెదవి విరిచాడు.

చెవ్విరక నుండి ఆరిపోయిన చుట్ట తీసి వెలిగించి రెండు గుక్కిళ్ళు లాగి, తాగాలని వున్నా మళ్ళీ ఆర్పేశాడు. కన్నప్పడికి చుట్టంటే ప్రాణం. ఆ అలవాటు ఈనాటిది కాదు. తాతల తండ్రుల నాటిది. తన తండ్రీ తనూ కలసి మణుగులకు మణుగులు పొగాకు ఎండబెట్టి బాగుచేసి సంవత్స రానికి సరిపడ్డట్టూ నిలవావుంచుకొని...ఊసుపోక పోయినప్పుడల్లా ఆ కట్టలు దించి చుట్టలు చుట్టే వారు. అవి ఎక్కువ తాగటం మూలాన్నే తన తండ్రి వేగిరం సచ్చిపొయ్యాడని అందరూ అంటారు.

"అప్పుడు రూపాయిస్తే మణుగుడు పొగాకు... ఇప్పుడో, నాలుగు సుట్టలే రావు" అనుకున్నాడు. అంతలోనే కన్నప్పడికి ఆయన తాత గుర్తొచ్చేడు. తాత మ లుగురుతొచ్చేవి. "పావలా ఇస్తే పట్టు పీంాచ్చేదట. అద్దురూపాయికి ఆవుని కొనుక్కో వచ్చుట! అమ్మో...ఆ కాలమొస్తే బావుణ్ను" అనుకు న్నాడు. అయితే ఉప్పుడు కూలి డబ్బులూ పెరి గాయి. అన్నిటి మీదా రేటులూ పెరిగాయి. కానీ రేటులు పెరిగినంతగా కూలి డబ్బులు పెరగలేదు.

కన్నప్పడు బడ్డీ ముందాగాడు. అప్పుడు కన్నప్ప డికి కళ్ళకెదురుగా షాపు...సామాన్లూ...బడ్డీవాడి నగల భార్య...ఏమీ కనిపించలేదు. బడ్డీ కృష్ణ మూర్తి జిగజిగల బంగారపు రంగు చొక్కాకూడా కనిపించలేదు. కళ్ళంతా తయారయిన పట్ట (బట్ట) తలా కనిపించలేదు. కనిపించిందల్లా ఒక్కటే... చింకి పాత కట్టుకొని పేగోడీలు సున్నాలు జంతికలు అమ్ముకొనే కిష్టిగాడు. అపుడంతా 'ఒరే కిష్టా... కిష్టిగా' అని వాడిని పిలిచేవారు. అప్పుడు వాడెంతో మర్యాదగా మాట్లాడే వాడు. జవాబు చెప్పేటప్పుడు బితుకుగా చేతులు కట్టుకొనేవాడు...' ఇదంతా తలపుకు రావడంతో నవ్వొచ్చింది అప్పడికి.

"ఏంట్రా...అప్పుడూ...ఏటి బాకీ డబ్బులివ్వ డానికొచ్చావా?" కృష్ణమూర్తి అడిగాడు.

"ఏమండీ" అని సంబోధించేవాడు తప్ప ఎప్పుడూ పేరు పెట్టి పిలవడానికే జంకే కిష్టిగాడు ఇప్పుడు ఏకవచన ప్రయోగం చేస్తూ అప్పడ్ని పిలవడంతో అప్పుడు ఆశ్చర్యపడలేదు. ఆలోచనకు గురయ్యాడంతే. "ఒకప్పుడు ఆడి స్థానంలోకి నేనెళ్ళి పోయాను...అందుకే" అని నిట్టూర్చాడు.

"సలకవేటి బాకీ సొమ్ము కడతన్నావా? ఆ మధ్య కూతురు సమర్తాడి[illegible]దని నాలుగొందలొట్టికెళ్ళావు. దానికి వొడ్డీ లేదు మొదులూ లేదు. ఆ సమర్తాడిన కూతురికీ పెళ్ళయిపోయి-పురిటికొచ్చినా నువ్వు తీర్చినట్టు

లేవు. సెత్తి నాల్నోడివి...గతిలేనోడివి ఏనికి పట్టికెళ్ళాల పౌరుషం వుంటే పడెయ్యి" కృష్ణమూర్తి మాటలు అవి మాటలు కాదు, అరుపులు...తిట్లు...కొరడా దెబ్బలు!

కన్నప్పుడు కిక్కురు మనలేదు. తన చెయ్యి రాయికిందున్నట్లుగా అనిపించింది. చెయ్యి కదిపితే తనకే కష్టం. పెదవి విప్పితే తనకే నష్టం. అందుకే మరేమీ అనలేదు.

"...ఇచ్చేస్తాను...ఈ నెల...ఎలా అయినా చూసి..." అని మౌనంగా తల దించుకుని అక్కడి నుండి కళ్ళం మడివేపు వెళ్ళాడు కన్నప్పుడు.

రెండేళ్ళు కళ్ళంలో వదిలేసిన నాటుబండి వర్షానికి తడిసిపోయి బాగా మురిసిపోయి మన్ను తినేస్తోంది. అది చూసి కన్నప్పుడికి ఏడుపొచ్చింది. తన జోడెడ్లు గుర్తుకొచ్చాయి. ఆ ఎడ్ల బండి మీద తను కూర్చొని 'ధా...ధ...దదధ' అని అదిలిస్తూ తోక పట్టుకుంటే పది నిముషాల్లో పదామడలు చుట్టబెట్టి వచ్చేవి. వాటి మెడలోని మువ్వలు అమ్మోరు సంబరాల డప్పుల మోతలా వుండేవి. అలాంటిది అనికూడా కూతురు పెళ్ళికి భోజనాలు పెట్టే నపుడు అమ్మేసాడు. ఆ రోజు తనకయితే అన్నమే సయించలేదు. అని కూడా వెళ్ళే ముందర చూసిన



చూపు ఇప్పటికీ అగుపిస్తోంది.

మళ్ళీ ఎడ్లను కొందామనే బండి అమ్మలేదు. ఈలోగా ఒక దానిమీదొకటి కర్వూ...కరవుత్తూ వచ్చి పడ్డాయి. ఎడ్లు కొనలేదు కదా బండి కూడా ఇప్పుడు మట్లో కలిసి పోవడం...మనిషి పుట్టి పెరిగి మట్లో కలిసిపోయినట్లుగా తోస్తోంది అప్పడికి.

"ఏటయ్యా కూరట్టుకు రమ్మంటే ఇక్కడ కూకున్నావూ" ఆశ్చర్యంగా మొగం పెట్టి పిడకల కుచ్చిరి దగ్గరకు వచ్చిన వరాలు అడిగింది. జవాబివ్వ లేదు గానీ పెళ్ళాం వైపు తల ఎత్తి చూసాడు.

కన్నప్పుడు కళ్ళముందు గతం మబ్బులా కదిలింది. అప్పుడెలా వుండేది వరాలు! నిజంగా వరాలు వరాల మూటే అని పిల్లని చూసొచ్చి అనాడే అమ్మ అంది. అవును వరాలు తనని కట్టుకోబట్టి ఇలా అయిపోనాది గానీ అది రాజింటి బిడ్డ. వయసులో ఎల్లా వుండేది? దుబ్బుగా జాకెట్లు ఏసుకుంటె పెయ్యెత్తితే పరపరా సిరిగిపోయేవి. అంత కండ పట్టిన గట్టోళ్ళు. కానీ వరాలు జాకెట్టు ఏసుకోడ మెరగదు. అసలాకాలంలో అందరూ జాకెట్లు లేకుండానే పీర మా సక్కగా కట్టుకొనీ వోళ్ళు-పెళ్ళయిన కొత్తలో అందరూ ఏసుకోమంతే వరాలు జాకెట్టు ఏసుకుంది కొన్నాళ్ళు. గానీ ఎంత సిగ్గుబడిపోయిందనీ, అసలు తను పెళ్ళయిన మొదట్లో తను కళ్ళం కొస్తే తను కూడెట్టుకొచ్చే నెపం మీద పనుల్లో కొచ్చే మనుషుల సేత పంపకుండా తనే వచ్చేది. పిడకలకని కుచ్చిరి దగ్గరకు వచ్చేది. కొంటెగా చూసేది. అప్పుడు తాను మాత్రం ఒగ్గోడా? గడ్డిమవెళ్ళి గడ్డి కుప్ప మీదకు తోసేసి మరీ ఎన్ని ముద్దులు పెట్టోడు? ఎన్నిసార్లు తెల్ల లాల్చీ మీద ఎర్రటి, నల్లటి మరకలవలేదు? అని చూసి వరాలు ఎన్నిసార్లు మురిసిపోలేదు. అది తెలియక పైనుండి ఇంటికి వచ్చి తన్ను చూసి అమ్మకు ఎన్నిసార్లు అనుమానం రాలేదు...?!

"ఏకే ఏటాలోసిత్తన్నావ్" వరాలు అప్పుడ్ని కుదిపేసింది.

ఆ...అన్నాడు అప్పుడు నిద్రలోంచి లేచినట్టు.

"ఈ పూటకు ఆ షావుకారి కాడ దేనికిగానీ ఆ టమాట్లు, సిక్కుడు కాయలు నాలుగేరి బట్రా. మద్దేనం ఏలకి మళ్ళీ మీకు తిండి అమర్చాల..." అంటూ వెళ్ళిపోయింది వరాలు.

అప్పుడు మళ్ళీ ఆలోచనలో పడ్డాడు.

...అన్నిట్లోనూ ఎంత మార్పు...చివరకి మొగుడూ పెళ్ళాల బాంధవ్యం దగ్గర కూడా. ఇప్పుడు ఇద్దరూ ఏకాంతంగా కలిసే సమయమే దొరకదు. అదనా దొరికినా వాళ్ళిద్దరి కౌగిళ్ళుండవు...సక సకలుండవు...పట్టుకోడాలుండవు... కొంటెతనాలుండవు... వుండేదల్లా కృష్ణమూర్తి... పిల్లల పెళ్ళి...వాళ్ళ కాపు రాలు...వాళ్ళ జీవితాలు ఇవే. కూలిపని మరో నాల్రోజులు దొరికితే అన్న ఆశే ఇద్దరికీ! వరాలు అవే మాట్లాడుతుంది, తనూ అదే మాట్లాడతాడు. ఏమిటో ఆలోచించినా అర్థం కాదు అప్పడికి. అప్పుడప్పుడు అందుకేనేమో జీవితం మీద రోత కలుగుతుంది. 'మానవ జన్మ ఉత్తమమైంది' అంటారెందుకో, ప్రశ్నించుకున్నాడు అప్పుడు.

...ఏది ఏమి జరిగినా రోజుకు మూడు పూటలు తినాలి. తన చిన్నవయసప్పుడయితే అయిదుసార్లు అంటే-అలబొద్దు...తెల్లారగట్ల తినేవాడు. నాలికె మీదకు ఏదో కూరాకుండాలి. మొగుడికి పెళ్ళమున్నట్టు...అన్నముంటే సొల్లు కూర కావాలి. అప్పుడు సుట్టమొస్తే గొర్రెపోతునే ఏసేవాళ్ళు. ఇప్పుడు కోడయినా కొయ్యడం లేదు. ఆ కోడమ్మితే పాతికో పరకో వస్తే కూతురికి సీర కొనెయ్యొచ్చు. లేదంటే అల్లుడు అనరాని మాటలు అన్నా అంటాడు.

అప్పుడు అక్కడి నుండి లేచి నిలబడ్డాడు.

చిక్కుడు కాయలు, టమాటోలు ఏరి తువ్వాలులో కట్టి ఇంటికి తీస్కెళ్ళాడు. తరువాత స్నానం చేసి కూర్చున్నాడు.

పెద్ద మనమరాలు వెంకటి టీ తెచ్చి అప్పడికిచ్చింది. అది టీ అంటే టీ కాదు డికాషను. ఆ డికాషను త్రాగుతూ బ్రాందీ తాగినట్లుగా ఫీలవుతాడు అప్పుడు. అప్పుడు టీ త్రాగుతుంటే మౌనంగా నిలబడి చూసి చూసి "మీ ఇంట్లో పాల్లేవా?" అడిగింది మనవరాలు.

కన్నప్పడికి ఏం చెప్పాలో తెలియలేదు.

"మా అమ్మ అన్నీ గొప్పలు చెప్పుతాది.'.మా ఇంట్లో జున్ను పాలు మీగడా' అని. మీకు టీలోకే పాల్లేవు అమ్మవన్నీ అబద్ధాలే..." అంది మళ్ళీ వెంకటి.

"ఇప్పుడు లేవు అమ్మేసాం" అని మనమరాలితో అన్నాడు.

"ఎందుకమ్మేసారు?" మళ్ళీ ప్రశ్నించింది వెంకటి.

ఎలా చెప్పాలో అప్పడికి బోధ పడలేదు. చెప్పినా చిన్న పిల్లకి అర్థం కాదనుకున్నాడు. కానీ వరాలు పోరు మీద తనూ ఒకప్పుడు పాలేపారం చేసాడు చాన్నాళ్ళు. నాలుగ్గేదెలూ, ఒక ఆవూవుండేవి. ఆటికి తిండి పెట్టడమే కష్టమయిపోనాది. కరువొచ్చి పంటనేల్లన్నీ కాష్టం నేల్లయిపోనాయి. పచ్చగరిక ఎక్కడా దొరకలేదు. ఎవరో బోరింగులున్నోళ్ళకే అన్ని సదుపాయాలూ ఎండు గడ్డి ఏనాడో అయిపోయింది. పనగడుగు గంజీ ఇరుగూ పొరుగూ ఇచ్చిన మినప్పొట్టుతో ఎన్నాళ్ళు ఆటి దాణా నింపగలడు? అందుకే అని వట్టిపోయాయి. వట్టిపోయాక పెంచడం మరింత నల్ల కాలేదు. అప్పుడు వట్టిపోయినవని రేటు సరిగా రాలేదుగానీ అమ్మేసాడు. ఆనాటి బక్కలు, గొర్రెలు, కోళ్ళు ఒక్కొక్కటి అన్నీ పోయాయి.

"తాతయ్యా...నువ్వేం పండిస్తావ్" వెంకటి ప్రశ్నించింది.

వెంకటి తొమ్మిదో తరగతి చదువుతూ హాస్టల్లో వుంటోంది. తల్లిని చూద్దామని సెలవులకు వచ్చింది. అల్లయ్య అంతకూ పట్టించుకోడు. ఆడపిల్లకు దేనికి చదువు? అనుకున్నాడు గానీ తిండెడతారని చదువుకోమని పంపేసాడు. ఏది ఏమయినా వెంకటి ఆల్ల కుటుంబంలో తెలివయిందంటారు. అందుకే గావాల బోలెడన్ని ప్రశ్నలేస్తుంది.

"ధాన్యం...నువ్వులు...సెనక్కాయలు అప్పడప్పుడూ వర్షం పడితే" చెప్పాడు అప్పుడు.

"ధాన్యం అమ్ముతావా...బియ్యమా?"

"అమ్మడమేటీ?" అర్థం కావట్లు ముఖం పెట్టాడు అప్పుడు.

"పండించిన వన్నీ మనింటికేనా?" మనుమరాలు.

"మిగలవు" పైకి అన్నాడు. పంటంతా ఇంటికే సాలదు. కాని అవసరాలకి అమ్మేసి తరువాత కూలి డబ్బుల్తో కొనుక్కోడానికి నానా యమయాతన పడిపోతాడు. ఇవన్నీ చిన్న పిల్లకు అర్థం కావని చెప్పలేదు అప్పుడు.

"మొన్న అమ్మమ్మ...నువ్వూ ధాన్యం అమ్మేరు నే చూసా" అంది మనుమరాలు.

"ఆ అమ్మాము. అయితేటంటావు?" అడిగాడు గాని, అవన్నీ నీకెందుకు' అని అనలేదు. ఎందుకంటే మనుమరాలు మాట్లాడుతుంటే ముద్దనిపిస్తోంది.

"తాతయ్యా ఒకటడగనా?"

"వందడుగు" అన్నాడేకాని అప్పడి గుండే కొట్టుకుంది. 'పైసలడిగితే?' తన దగ్గర చిల్లిగవ్వ కూడా లేదే...అప్పుడు బాధపడిపోయాడు.

అప్పడనుకున్నట్లు వెంకటి డబ్బులడగలేదు.

"తాతయ్యా ధాన్యం నీకు వచ్చిన రేటుకి అమ్ముతావా? ఎలాగమ్ముతావు" వెంకటి ప్రశ్న అప్పడికి ఆశ్చర్యం కలిగించింది. పెద్ద ప్రశ్న? ఎంతయినా చదువుకుంటోంది గదా! అనుకున్నాడు మనసులోనే.

"చెప్పు"

"మనిష్టమొచ్చినట్లెలాగమ్ముతాం" అప్పుడు చెప్పబోయాడు.

"అదేటి తాత నీళ్ళు కట్టి దున్ని అన్నీ చేసి కష్టపడి పండించింది నువ్వు? మరి నువ్వు పండించింది నీ ఇష్టం కాదా?" కాస్సేపు అప్పడికి ఏం చెప్పాలో తెలియక నోరావులించాడు.

"...ఎందుకంటే తాతా, సుప్పులు జంతికలు చేసిన వోళ్ళే దానికి ఒక రేటు పెడతారు కదా! మనకి బల్లల పెట్టి చేసి అమ్మిన షరాబు పెట్టి రేటు ఆడే ఇమ్మన్నాడు కదా" వెంకటి ఏదో ఆలోచిస్తూ అంది.

ఇప్పుడు అప్పడిలో ఆలోచన మొదలయింది.

నిజమే...నిజమే...సామాన్లు చేసి అమ్మినోళ్ళే ఆళ్ళిష్టమొచ్చిన రేటు అన్నీ సూసుకొని మరీ ఎడతారు. కాని తమ రైతులు పండించే పంటకు ఎవడో వచ్చి రేట్లు నిర్ణయిస్తాడు. ఆడు సెప్పిన రేటులకి అమ్మాల" తాము పండించే పంటకు ఏ నాయకులో వచ్చి రేటెట్టడం ఆశ్చర్యంగానే తోచింది అప్పడికి.

అప్పడి ఆలోచనలు మరింత వేగంగా పరుగెత్తుతున్నాయి.

"యూరియా గట్రా తయారు చేసిన ఫేక్టరీ వాళ్ళే దానికో రేటెట్టి ఆల్ల ఇష్టానికి అమ్ముతారు. సిలవరి...రాగి...స్టీలు...ఇత్తడి సామానులు తయారుసేసినోడే తనిష్టమొచ్చిన రేటు లాభాన్ని సూసుకుని మరీ అమ్ముతాడు. ఏ పేక్టరీ వోళ్ళయినా తాము తయారుసేసిన వాటిని తామే రేటు నిర్ణయం సేత్తారు. మా రైతుల కాడికి వచ్చేసరికి మాత్రం అందుకు ఇరుద్దం...

అయితే ఏటి సెయ్యాలా?

తమ పంటకు గిట్టుబాటు రేటు తామే ఎట్టుకోవాల...అంటే అలా జరగాలంటే రైతులందరూ ఒక్కటిగా వుండాలి. ఏదో అర్థమయిన వాడిలా అప్పుడు అక్కడి నుండి లేచివెళ్ళి అందరు రైతుల్ని కూడదీసి చెప్పాడు.

మొదట కొందరు నవ్వారు. తరువాత ఆలోచించారు."అలా సెయ్యడం కష్టమేమో?" అనుమానం కొందరు కక్కేసారు.

"మనమంతా ఒక రేటుకే అమ్మాల. ఏ వస్తువు తయారు సేసినోడు ఆ వస్తువు అమ్ముకోగా నేంది...మనం కష్టపడ్డది అమ్ముకోడంలో ఆశించడంలో అన్నేయమేముంది?" అన్నాడు అప్పుడు.

"అయినా మనం అమ్మేటన్ని పండిత్తన్నామట్రా...మనమేం పెద్ద రయితులమా మనకే మనం పండించినా సాలదు" అన్నాడు ఇంకో రైతు.

"అలాగని అవసరాలకి అమ్మడం మానేత్తన్నామా? ఆ అమ్మేదేదో మనకి కిట్టినట్టు అమ్మాలనీ" ఇంకో రైతు సర్దేడు.

"మనమిప్పుడు పుట్టి ఎనభై రూపాయిలకమ్మేత్తాం. కొనేసరికి మూడెనభై లెక్కయినా కావాల. 'అమ్మబోతోటికి అడవి...కొనబోతోటికి కొరివి' అని ఒత్తినే అన్నారా" మరో చిన్న రైతు అన్నాడు.

"ఈ డబ్బున్న మారాజులు మన దగ్గరిప్పుడు పంట రాగానే కొనేసుకొనే ఆళగాడులూ...కొట్లూ అన్నీ నింపుకుంటారు. లారీలతో ఎత్తికెళ్ళి పోతారు. మనం మళ్ళీ బియ్యం కొంటే కేజీ ఆర్రూపాయలంటారు" నిట్టూర్చాడు రైతు.

అయితే ఎన్ని కష్టాలొచ్చినా అనుకున్న రేటుకే అంతా అమ్మాలని అదీ రేటు పలికేకనే అమ్మాలని నిర్ణయానికొచ్చారు అంతా. తరువాత ఎవరిళ్ళకు వారెళ్ళిపోయారు.

కన్నప్పడికి కడుపు నిండా తిన్నట్టుగా తృప్తిగా వుంది. మనసులోనే మనుమరాల్ని అభినందించేడు. పెళ్ళాం ఇంటికెళ్ళగానే కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళిచ్చి భోజనం వడ్డించింది. అప్పుడు భోజనం ముందర కూర్చున్నాడు. రెండు ముద్దలెట్టాడో లేదో "అమ్మా...అమ్మా..." అరుపులు కూతురు నొప్పులు పడుతున్నట్టుగా వుంది.

అప్పుడు గాబరా పడుతూ "డాకటేరు బాబు దగ్గరకి తీసుకెళ్తామేటి?" పెళ్ళాన్ని అడిగాడు.

"ఏవికీ...ఎవల్దగ్గర డబ్బులు మొలస్తన్నాయి. మన రాజమ్మ మంత్రసానికి కబురెట్టినా వస్తుంది" భార్య మాటకు తన దగ్గర డబ్బులుంటే ఎదురు చెప్పేవాడే కాని అవి లేకపోవడంతో మౌనంగా తిని దిక్కుతోచక అలవాటుగా పొలంవేపు నడిచాడు. ఎండ కాస్తున్నా లెక్క చేయకుండా చేనంతా గాలించాడు. ఏదో పురుగు పట్టినట్టుంది. అప్పడికి భయం వేసింది. ఆశల మీద నిరాశ నీడ పడడంతో వెన్నులో వణుకు పుట్టింది. వరి వెన్నేసేటప్పుడే ఈ తెగులు రావడంతో అప్పడిలో గుబులెక్కువైంది. పొలమంతా అదేమాదిరిగా వుంది. అంతే...అప్పడికి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

కాసేపు చూసాక కాళ్ళు ఏకాఏకీన పొరుగింటి పోతరాజును కలవడానికి వడివడిగా పడ్డాయి. అయితే ఎదురుగా నిలబడే పోతరాజుని చూసి విషయం చెప్పాడు. పోతరాజు కాస్తో కూస్తో సదువుకున్నోడని అందరూ ఆయన్నే అడుగుతారు.

అప్పుడు చెప్పకుండానే ఏడ్చేసినంత పనిచేసాడు. పోతరాజుకి విషయం అర్థమయినట్లుంది. అప్పడి భుజం మీద చెయ్యేసి "మరేం దిగులు పడకు...నానే సూసి నీకు సెపుదామనుకున్నాను. ఈ లోపు నీవే సూసినావు. ఇప్పుడు ఎంటనే మందులు పట్నం నుంచి తెప్పించి జల్లకపోతే ఎన్నంతా ఏళబడిపోద్ది...ఈ చీడకి ఒక్క గింజా మిగలదు" చెప్పాడు.

"మందులు ఎంతవుతాయి" అప్పుడు ఆత్రంగా అడిగేడు.

"మూడొందలవొచ్చు..." పోతరాజు మాట పూర్తి కాలేదు. అక్కడి నుండి అప్పుడు ఇంటివేపు పరుగు తీసాడు. డబ్బులిప్పుడెక్కడ దొరుకుతాయి? నా నోటి మీద కూరాకు నిలబడుతుందా? అంత డబ్బు ఎలా? మెదడ్ని దొలిచేస్తోంది.

అసలు అప్పడికి ఊష్టమొచ్చినా (జ్వరం వచ్చినా) ఆస్పెట్లుకి ఎళ్ళి ఎరగడు. ఇంట్లో ఎంతో ఇదయితేగాని తీసికెళ్ళడు. కషాయం...ఇదీ అదీ అని కాలం గడిపేస్తాడు. కానీ పంటకింత రవ్వ పీడొచ్చినా తట్టుకోలేడు. పేణం గిలగిల మంటాది.

ఇల్లు చేరేసరికి ఇంటి ముందు అమ్మలక్కలు గుమికూడున్నారు.

కన్నప్పడి గుండె మరింత వేగంగా కొట్టుకుంటూండగా "ఏటయ్యింది" అడిగాడు.

"...నీ పెద్ద కూతురు కడుపులో బిడ్డ అడ్డం తిరిగి పోనాది. రాజమ్మ తన వల్ల కాదనీసింది. పట్నం పెద్దాసపెట్లకి తీసుకెళ్ళాల" పొరుగింటి పోతరాజు భార్య పోలమ్మ చెప్పింది.

అంతే అప్పడికి కాళ్ళా సేతులూ ఆడలేదు. అమ్మోరమ్మకి బలిచ్చేముందు డప్పుల మోతకు బెదిరిపోయిన పోతులా అటూ ఇటూ చూసాడు. భయం వళ్ళంతా ఆవరించుకుపోయింది. అక్కడ పొలం ఏడాది పొడుగూ పెట్టుకున్న ఆశలూ బతకాల్సిన బతుకూ వున్న ఒక్క ఆధారం...జారిపోతున్నట్టు అనిపించింది.

"...ఏటి పెద్దోడో, మగ మనిషివి నీవే అలా అయిపోతే పెళ్ళం...పిల్లలు అందునా ఆడ కూతుర్లేమవుతారు? ముందా పిల్లని ఆస్పెట్లకి తీసుకెళ్ళే మారగం సూడండి" ఓ ముసలమ్మ అప్పడి చెయ్యి పట్టుకుని వెళ్ళమన్నట్టు తోసింది.

అప్పడి మిత్తవోరయిన గౌరిగాడూ మా లచ్చిమీ రెండీదులవతల నుండి పరుగున వచ్చారు. వరాలు అందర్నీ చూసి మరింత ఏడుస్తోంది.

"ఎవరో సచ్చినట్టు ఏవికా ఏడుపు" గౌరిగోడు కసిర్రాడు. అంతలోనే నాటుబండి సిద్ధం చేసి ఎవులివో ఎడ్లను తెచ్చి కట్టారు. బండి మీద ఎండుగడ్డి పరిసి దాని మీద గోనేసి పైనేమో సింకి గుడ్డపాత, ఓ పాత చీరతెచ్చి ఏసారు. అప్పడి పెద్ద కూతుర్ని అందులో ఎక్కించి మరో ఇద్దరు ఆడాళ్ళు ఎక్కారు.

"నువ్వు డబ్బులు గట్రా సజ్జు చేసుకొనిరారో అప్పడూ, నేనెల్లి ఆస్పెట్లో జాయినింగు సేసేస్తా. దానికేం ఫరవాలేదులే నేనెళ్తున్నాను. నోలే వరాలప్ప నువ్వీక ఏడక ఆపిన్న పిల్లలు మీ మనమరాలు మరీ జడుసుకుంతారు" అంటూ బండి తోలాడు గౌరిగోడు. బండి క్షణాల్లో ఆ ఊరి పొలిమేరలు చూస్తుండగానే దాటేసింది.

అప్పుడు అరుగరుగు తిరిగాడు. అంతా తనలాటోళ్ళే. ఆళ్ళు ఆదుకుందామనుకున్నా ఆదుకోలేరు. అప్పులిచ్చేవోళ్ళకి తనఖా పెట్టాల. అంటే నమ్మకం పోయింది. మనుషుల మీద మనుషులకే నమ్మకం పోయినందుకు అప్పుడు తిట్టుకున్నాడు.

వరాలు "ఏటి తనకా పెట్టడమా?" అని ఆలోచిస్తోంది."మామ సచ్చిపోతే కాళ్ళకడేలు అమ్మి సమయానికి కతా కార్యం సేనా బాగానేసినాం" అనుకున్నారు. ఉన్న సెవికమ్మెలు, ముక్కు బేసరీలకీ అలానే అయింది. రెండో కూతురుకి పెళ్ళి చేసి పదమటినైపిచ్చినారు. ఆలంతా పత్తి పట్టించేవోళ్లు.

మిగతా ... 25వ ... పేజీలో

Youth Forum

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao

In this forum, Telugu Jyothi publishes 20 questions and provides answers elsewhere in this issue on some interesting subject. This month's subject is PEANUTS, the so called Gandhian high protein diet.
The term comes from an African word for peanut, NGUBA; called as 'goober' by enslaved African Americans. Confederate soldiers called them 'goober peas' and soon people called them as monkeynuts, earthnuts and finally groundnuts. Bill Crosby says " Man cannot live by bread alone. He must have peanut butter". Taste aside, peanuts and peanut butter is full of proteins minerals and vitamins. and here are the questions :

1. Is peanut actually a nut? If not, what is it ?
2. What is archibrytyraphobia ?
3. Where did peanut 'sprout' first and who brought them to USA ?
4. How much business does USA do in peanuts and which states grow them ?
5. How did peanuts gain popularity in USA ?
6. Who did the pioneering research work on peanuts ? What did he miss ?
7. What are all the products you can get from peanuts ?
8. Give some statistics about peanut production and consumption.
9. Can you have a nice "total" meal (and tasty too) with peanuts alone ?
10. Which is the National Peanut month and which states celebrate this ?
11. Is there anything like Miss National Peanut Festival Peagent ?
12. Who discovered the peanut butter, and when and how was it introduced ?
13. Kellogs introduced their type of peanut butter. It failed. Why ?
14. National Sandwich Day. When ?
15. Where did USA celebrate the 'centennial year' for peanuts ?
16. How much cholestrol does peanuts have ?
17. Which is the "peanut city" ?
18. Name some cities named after peanuts.
19. Which is the largest peanut ever grown ?
20. Which is the oldest (fossiled) peanut found in the world ?

Answers on page no........37

**Swarna Jewelers**

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles
Chains
Rings
Coins
Bars
Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT**
**DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi**
**Korapati**

**•Latest Designs** **•Reasonable Price**
**•Excellent Workmanship** **•Guaranteed Quality**

FROM ROUTE 80 E AND NJ TURNPIKE N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; FROM ROUTE 4: Take exit for Queen Anne Road. FROM NY CITY (WASHINGTON BRIDGE): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.)**
**Morristown**

**539-7433**

**FINE EXOTIC INDIAN CUISINE**

A MAGICAL DINING EXPERIENCE

**Featuring Seafood • Vegetarian • Meat Dishes**

Prepared With Mild, Medium Or Hot Spices

Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven




Open For Dinner 7 Days

Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm

We Arrange For Private Parties, Birthdays, Weddings

Full-Service On & Off-Premise Catering

Parties & Corporate Functions - All Occasions

Complete Take-Out Service

## 50% OFF

**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Take-Out Order of $10 or More**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**సదానందంగారు పెద్ద ప్రభుత్వాధికారి. ఆయన ఆఫీసుకు రోజూ ఎంతో మంది విజిటర్లు వస్తుంటారు. వాళ్ళల్లో డీలర్లూ, యూనియన్ లీడర్లూ, ప్రజా ప్రతినిధులూ, ప్రజా సేవకులూ - ఇలా ఎంతో మంది వుంటారు. విజిటర్లు ఆయన్ని కలవటానికి నిర్ణీత సమయాలు వుంటాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇది రోజూ జరిగే తంతే!**

కాని, ఆ రోజు నిజంగానే పెద్ద 'తంతు' జరిగింది. ఆ రోజు ఒక ప్రత్యేకమైన విజిటర్, అనిర్ణీత సమయంలో, అతిన్నీ ఆఫీసురుగారి ముందు అనుమతి లేకుండా ఎవర్నీ అడగకుండా నేరుగా ఆయనగారి ఛాంబర్‌లోకి రావడం జరిగింది.

ఆ ప్రత్యేకమైన విజిటర్ను చూడగానే ఆఫీసరుగారు హడలి పోయారు. కూర్చున్న కుర్చీలోంచి ఎగిరిపడ్డారు. భయంతో అదిరి పడ్డారు. ఆయనికి నోట మాట పెగల్లేదు.

గజగజా వణికిపోతూ బజర్ మ్రోగించారు.

బజర్ ఒకసారి మ్రోగితే ఆఫీసు ప్యూనూ, రెండు సార్లు మ్రోగితే స్టెనో, మూడుసార్లు మ్రోగితే పి.ఏ. లోపలికి రావాలని ఇలా సంకేతాలుంటాయి - ప్రభుత్వ కార్యాలయాల్లో.

ఏకధాటిగా ఇలా మ్రోగుతున్న బజర్ మ్రోతకు ఎవరు రావాలో తెలియక, ఆఫీసు ప్యూనూ, స్టెనో, పి.ఏ., కారు డ్రైవరూ, హెడ్ క్లర్కూ, అకౌంటెంటూ - ఇలా అందరూ పాలోమంటూ ఆఫీసరుగారి చాంబర్ లోకి పరిగెత్తారు.

సదానందంగారు, 'పా-పా-పా-పాము- పాము!' అంటూ గంతులేస్తోన్నారు. చిందులు త్రొక్కుతున్నారు.

"పామా? ఎక్కడా - ఎక్కడా?" అంటూ అందరూ తలా ఒక మూల చూడసాగారు.

ఆనాటి స్పెషల్ విజిటరయిన ఒక పెద్ద నల్ల త్రాచు, ఎర్ర తివాచీ మీద నుంచి అది తనకోసమే ప్రభుత్వం వారు ప్రత్యేకంగా ఇస్తోన్న 'రెడ్ కార్పెట్' వెల్‌కమ్ అన్నంత ఠీవిగా, దర్జాగా, అదొక హేలగా జరజరా ప్రాక్కుంటూ గదంతా కలయ తిరిగింది. మన అనుంగు సోదరులయిన విషధరులు నరరూపాల్లో ప్రభుత్వ యంత్రాంగాన్ని భేషుగ్గానే నడుపమన్నార్లే అని సంతృప్తి పడ్డదానిలాగా 'ఓకే' అనుకుంటూ ప్రక్క గుమ్మంలోంచి వెళ్ళిపోయింది.

'పాము, పాము' అంటూ కొంత మంది ధీరులు దాని వెంట పడ్డారు.

'నాయన్లారా, మీరే రూపంలో వున్నా, ఏ పొజిషన్లో వున్నా మన 'విషజాతి' వృద్ధిపొందేటట్లు చూడండి!' అని మనస్సుల్లోనే దీవిస్తూ అది ఆఫీసు ఆవరణలో గుబ్బుగా పెరిగిన దుబ్బుల్లోకి అదృశ్యమై పోయింది.

ఈ గొడవకి ఆఫీసులో వున్న మిగతా సూపర్ వైజర్లూ, బడా గుమస్తాలూ, చోటా గుమస్తాలూ, ఆడ గుమస్తాలూ, మొగ గుమస్తాలూ అందరూ 'ఛలో ఛలో' అంటూ ఆఫీసరుగారి రూంలోకి వచ్చారు. పామును వెతుక్కుంటూ తలా ఒక మూలకి పరిగెత్తారు. ఆఫీసు పైళ్ళల్లోని రంధ్రాన్వేషణల్లో నిష్ణాతులైన ఆడిటర్లు కన్నాలూ కంతలూ వెదకసాగారు. ఆఫీసు కర్ణనాల్లో 'దొడ్డిదార్లు' తెలిసిన దొడ్డ గుమస్తాలు పామును వెతుక్కుంటూ ఆఫీసు దొడ్డిదారిన పడ్డారు.

అయినా పాము కనిపించలేదు. అందరూ పాముల సంగతులే మాట్లాడుతున్నారు.

తల నెరిసినా ఇంకా 'జంట' దొరకని 'వంటరి' కుమారి శమంతకమణి. "నాగుపాములు ఎప్పుడూ జంటగానే వుంటాయి సార్!" అంది - 'జంట'నే మాటను బోలెడు సిగ్గుతో పలుకుతూ, కులుకుతూ.

ఆ మాట వినగానే సదానందంగారు మళ్ళీ భయంతో గంతులేశారు.

"అయితే దీని జంట పాము ఇంకా ఈ రూంలోనే వుంటుందంటారా?" హెడ్ గుమస్తా దైవ సహాయం అన్నాడు. "తప్పకుండా ఈ గదిలోనే వుంటుంది




> చిరుద్యోగికి చిన్న ఆకలీ నక్కజిత్తులూ వుంటే, పెద్ద ఉద్యోగికి పెద్ద ఆకలీ, పెద్దపులి ఎత్తులూ వుంటాయి. బక్క ఉద్యోగి పచ్చిగడ్డి మేస్తే, బలిసిన ఉద్యోగి చెట్లను నమిలేస్తాడు! గుమస్తా గుడిలో లింగాన్ని మింగితే, ఆఫీసర్ గుడినే మింగేస్తాడు!

సార్!" 'సదాకుమారి' శమంతకమణి నొక్కి చెప్పింది.

"మరీ సంగతి ఇందాకట్నుంచి చెప్పవేం తల్లీ?" సదానందంగారు విసుక్కున్నారు. "ఈ అయిడియా నాకిప్పుడే తట్టింది సార్!" అంది. మళ్ళీ బోలెడు సిగ్గుపడుతూ.

"ఏ ఐడియా? ఈ 'జంట' ఐడియానా?" వ్రేలిమీద వ్రేలు ఎక్కించి చూపిస్తూ కొంటెగా నవ్వుతూ అన్నాడొక కుర్ర గుమస్తా.

మిగతా ఆడవాళ్ళు కిసుక్కుమన్నారు.

"ఓరి మీ నవ్వులు వల్లగుండా. ముందా జంట పాము ఈ గదిలో ఎక్కడ తగలడిందో వెతకండయ్యా!" కోపంగా అన్నారు సదానందంగారు.

ఆఫీసరుగారి ప్రాపకం కోసం అంగలార్చే 'ప్రాపక రాయళ్ళు' ఆ మాట వినగానే నానా హంగామా చేశారు. ఎర్ర తివాచీని ఆసాంతం ఎత్తి చూశారు. సోఫాల సందుల్లో, సోఫాల క్రిందా, బీరువాల్లో, రేక్స్‌ల్లో చూశారు. డ్రాయిరు సొరుగులు బయటికి లాగి, ఫైళ్ళూ కాగితాలూ క్రిందపడేసి చూశారు. అయినా పాము కనిపించలేదు.

ఇంతలో లంచ్ టైం అయింది. 'పాము' ఆ రోజు పెద్ద టాపిక్ అయిపోయింది. పాముల సంగతులు చెప్పకుంటూ ఆఫీసు స్టాఫ్ ఫలహారాలు చేయటానికి వుపక్రమించారు. మరో ప్రక్క సదానందంగారు తమ సూపర్‌వైజర్లతో అర్జంటు సమావేశం ఏర్పాటు చేశారు. అసలు ఆఫీసులోకి పాములెలా వస్తున్నాయి. వాట్ని నివారించటానికి తీసుకోవాల్సిన తక్షణ చర్యలూ - ఇవీ, చర్చనీయాంశాలు!

చర్చ కొనసాగుతుండగా బిల్ సెక్షన్లో పనిజేస్తోన్న యూ.డి.సి. ఆంజనేయులు దేనికోసమో లోపలికి వచ్చాడు.

మధ్యలో కల్పించుకుంటూ, "పాములు ఇలా రావటానికి ఆఫీసు ఆవరణలో నిలువెత్తున పెరిగిన ఆ గడ్డే కారణం సార్!" అన్నాడు.

''అవున్సార్. ఆ గడ్డే కారణం సార్!'' సూపర్ వైజర్లంతా ఏకకంఠంగా అన్నారు.

''మొన్న సాయంత్రం సార్, నేనూ మా అసిస్టెంట్ శంభులింగం హెడ్డాఫీసుకు పంపవల్సిన అర్జంట్ స్టేట్ మెంట్ ప్రిపేర్ చేస్తూ ఆఫీసులో లేటవర్స్ కూర్చుని చీకటి పడ్డాక యింటికి బయలుదేరాం సార్! ఇంతలో ఒక పెద్ద పాము మా ముందు నుంచి జరజరా ప్రాక్కుంటూ పోయింది సార్!'' అకౌంటెంట్ ఆర్వీ మూర్తి అన్నాడు.

హెడ్‌క్లర్క్: మరే సార్! ఈ మధ్య శమంతకమణి మధ్యాహ్నపూట కేంటిన్ కెళ్ళి కాఫీ త్రాగివస్తూ ఈ గడ్డిలో జంటగా క్రీడిస్తోన్న రెండు పాముల్ని చూచిందంట!

ఆఫీసరు: ఈ శమంతకమణి ఎవరండీ బాబు! ఇందాక ఒకామె ఈ రూంలో మరో జంట పాము వుంటుందని చెప్పి నన్నదరగొట్టింది.

అకౌం: ఆమేనండీ శమంతకమణి.

ఆఫీ: ఈమె కన్నీ జంట పాములే కనిపిస్తాయల్లే వుందే మన ప్రాణాలు తీయటానికి?

హె.క్ల.: పాపం, ఆమెకింకా పెళ్ళికాలేదండి!

ఆఫీ: దానికీ, ఈ జంట పాములకీ సమ్మంధం ఏంటయ్యా బాబు?

అకౌం: నేచురల్ కదండీ!

ఆఫీ: ఏంటండీ నేచురల్?

హె.క్ల.: జంటలేని వంటరి పిల్లకు అన్నీ జంటలు కనిపించడం!

అకౌం: (వ్యంగ్యంగా) ఆమె పిల్లా?

ఆఫీ: (కోపంగా) వాటీజ్ దిస్సయిసే? అస్సలు విషయం వదిలేసి జంటా? పిల్లా అంటున్నారా? ముందీ పాముల సంగతి చూడండి!

హె.క్ల.: ఆంజనేయులన్నట్లు ఈ పాములన్నింటికి ఈ గడ్డే కారణం సార్!

ఆఫీ: మధ్యలో ఈ ఆంజనేయులు ఎవరు?

''నేనేసార్'' అంటూ ఆంజనేయులు నమస్కారం చేశాడు.

''వాట్ ఆర్ యూ?'' అడిగారు సదానందంగారు.

ఎకౌ: మా ఎకౌంట్స్ సెక్షన్లో యూ.డి.సి. అండీ!

ఆంజనేయులు మళ్ళీ నమస్కారం చేశాడు.

ఆఫీ: కమ్ టు ది పాయింట్

ఎకౌ: ఇటీవల కురిసిన వర్షాలకు గడ్డి మా దారుణంగా పెరిగిపోయిందండి!

ఆఫీ: (కోపంగా) దారుణంగా పెరిగిపోయిందని కూర్చుంటే ఇవ్వాళ పాములొచ్చాయి. రేపు పులులూ, సింహాలూ వస్తాయి! ముందా గడ్డిని పీకించి పారేయండి!

ఎకౌ: దానికి ఖర్చవుతుంది కదండీ! ఈ పద్దుకు మనకి పవర్స్ లేవుకదండీ!

ఆఫీ: (విసుగ్గా) మరెలాగండీ?

ఇంతలో ఆంజనేయులు సెక్షన్లోకి వెళ్ళాడు. 'డెలిగేషన్ ఆఫ్ పవర్స్' అనే బుక్ తీసుకొని మళ్ళీ అందులోకే వచ్చాడు. అందులోని ఒక సెక్షన్‌లోని ఒక ఐటంను ఆఫీసరుగారికి చూపించాడు. దాని ప్రకారం, ఆఫీసును మెయిన్‌టేన్స్‌కి డబ్బు ఖర్చు చేయటానికి పవర్స్ వున్నాయని చెప్పాడు.

ఆఫీ: చూడండయ్యా! ఈ కుర్రాడు ఠక్కున ఈ రూల్ చూపించాడు. మీరూ వున్నారు సూపర్ వైజర్లెందుకు?

హెడ్‌క్లర్క్, అకౌంటెంట్‌న్నూ ఆంజనేయులు వంక గుర్రుగా చూశారు. అతని చేతిలోని పుస్తకాన్ని తీసుకొని ఇద్దరూ తలలు ప్రక్క ప్రక్కన పెట్టి ఆ రూల్ చదివారు.

హె.క్ల.: దీని ప్రకారం మీకు ఐదు వందల వరకే పవర్స్ వున్నాయి సార్! దానిపైన ఖర్చు చేయాలంటే హెడ్డాఫీసుకు వ్రాసి స్పెషల్ శాంక్షన్ తెప్పించుకోవాలి!

అకౌం: అది వచ్చే లోపల ఇదొక మహారణ్యంలాగా పెరిగిపోయి మీరన్నట్లు పులులూ, సింహాలూ కూడా రావచ్చు సార్!

ఆఫీ: పోనీ, నా పవర్స్ ఎంత వర్కు వున్నాయో అంతవర్కే చేయించండి.

హె.క్ల.: ఐదొందలకు ఇంత పెద్ద ఆవరణలో ఒక వైపు కూడా గడ్డి తీయించలేమండి!

ఆఫీ: మరి ఈ సమస్య ఎలాగండీ!

ఆంజనేయులు: దీనికొక వుపాయం వుంది సార్! డెలిగేషన్‌లో ఎటేటైం ఐదొందలు మించకుండా ఖర్చు చెయ్యవచ్చునని కదా వుంది. కాబట్టి గడ్డిని మూడు నాలుగు దఫాలుగా పీకించినట్లు డిఫరెంట్ డేట్స్‌ల్లో డిఫరెంట్ వోచర్స్ తీసుకుంటే సరిపోతుంది. దేనికది మీ పవర్స్ లోపల వుంటుందీ, మన పనీ అవుతుంది!

అకౌం: ఒకే పద్దును ఇలా విడదీసి చూపించడం అబ్జక్షనవుతుంది సార్!

ఆఫీ: గాడిద గుడ్డవుతుంది! మీ వోల్డ్ పీపుల్ అంతా ఇంతే! రూల్స్ పట్టుక్కూచ్చుంటారు. ఆంజ నేయులు లాంటి కుర్రాళ్ళను చూచి నేర్చుకోండయ్యా! మిష్టరాంజనేయులు! యు గో హెడ్! ఈ పనంతా నీవ్వే చెయించు. ఆ గడ్డీ గాదం పీకించి ఆ గ్రౌండంతా క్లీన్ చేయించు!

హెడ్ క్లర్కూ, అకౌంటెంటూ ఒకరి మొగాలు ఒకరు చూచుకున్నారు. ఆంజనేయులు వుషారుగా బయటికి నడిచారు.

ఆంజనేయులుకు పెళ్ళయిన దగ్గర్నుంచీ ఒక కోర్కె వుంది. అర్జంటుగా తనకొక చిన్ని బుజ్జిగాడు పుట్టాలనీ, ఆఫీసు నుంచి యింటికి వెళ్ళగానే ఎంచక్కా ఆచంటి వెధవతో హాయిగా ఆడుకోవాలనిన్నీ! పెళ్ళయి మూడేళ్ళు దాటిపోయినా యింకా అతని భార్య కడుపు పండ లేదు. ఎన్నాళ్ళకీ తన కోర్కె తీర్చడం లేదని అతనికి తన భార్య మీద కోపంగా కూడా వుంది. అలాంటిది అతని భార్యకి ఇటీవల వేవిళ్ళు మొదలయ్యాయి. భార్య మీద అంతకు ముందున్న కోపమంతా వల్లమాలిన ప్రేమగా మారిపోయింది. ఆమె రుచులేంటో అడిగి మరీ తెల్సుకొని వాటన్నింటిని తీసికొచ్చి, లాలించి భార్యచేత తినిపిస్తోన్నాడు.

తనకు జున్ను తినాలని వుందని ఆ రోజు వుదయం భార్య చెప్పింది. ఆ విషయం ఆఫీసు నుంచి యింటి కెళ్ళుతుంటే మధ్యదార్లో ఆంజనేయులకు గుర్తుకు వచ్చింది. వెంటనే తన టీవియస్సును తమకు రోజూ వాడిగ్గా పాలుపోసే పాల రంగమ్మ యింటి వయిపుకి త్రిప్పాడు.

పాల రంగమ్మ పెద్ద ఎత్తున పాల వ్యాపారం చేస్తుంది. ఆమెకు పది దాకా గౌడి గేదలున్నాయి. వాటికి పుట్టిన దూడలూ, దున్నలూ, వాటి పేడారొచ్చుల్తో, వాటి గడ్డీ గాదంతో రంగమ్మయిల్లు పెద్ద సంతలాగా వుంటుంది. ఆంజనేయులు వెళ్ళేసరికి రంగమ్మ ఎవరికో శాపనార్థాలు పెట్టుతూంది. గేదెలకు రోజూ గడ్డి మోపులు తెచ్చే వాళ్ళు సరీగ్గా తీసుకు రాకుండా ఆమెను నానా యిబ్బంది పెట్టుతున్నారని ఆమె తిట్లను బట్టి గ్రహించాడు. పాల రంగమ్మ గేదెల గడ్డి కోసం పాట్లు పడుతుందని అర్థమవ్వగానే అతనికొక బ్రహ్మాండమైన ఆలోచన తట్టింది. గట్టిగా ఈలేసి ఎగిరి గంతేశాడు!

... అంతే, సదానందంగారి ఆఫీసు ఆవరణలో మనిషెత్తున పెరిగిపోయిన గడ్డి ఆమర్నాటి నుంచి కరకు కొడవళ్ళకు కసుక్కున తెగిపోయి, పచ్చ గడ్డి మోపులుగా మారిపోతున్నాయి.! పాల రంగమ్మ యింటికి జేరిపోతున్నాయి. పాల రంగమ్మ మనుషులే వచ్చి కోసుకుపోతున్నారు. ఆఫీసు గడ్డిని కోసుకోనిచ్చినందుకు ఎదురు డబ్బు వసూలు చేస్తున్నాడు ఆంజనేయులు.

ఆఫీసు ఆవరణలో గడ్డి పీకించబడి క్లీన్ అవుతున్నందుకు సదానందగారు సంతృప్తి పడ్డారు. పాముల బెడద తీరిపోతుంది గదా అని సంతోష పడ్డారు. పని వాళ్ళకు అడ్వాన్సు ఇవ్వాలని ఆంజనేయులు అయిదొందలకు వోచర్ పెట్టాడు. 'ఓ.కే.' అంటూ దాని మీద తమ సంతకాన్ని పాడిచాడు.

ఈ లోపల ఆఫీసరుగారు క్యాంపు కెళ్ళి వారం రోజుల తర్వాత తిరిగి వచ్చారు. ఆఫీసు ఆవరణలో గడ్డి సగానికి పైగా ఇంకా అలాగే వుంది.

ఆంజనేయుల్ని పిలిపించి ''వాట్ ఆంజనేయులు, వర్క్ స్లోగా జరుగుతున్నట్లుందే!'' అని అడిగాడు.

''లేబర్ ప్రోబ్లమ్‌గా వుంది సార్!, అదీగాక, ఈ మధ్య వరస పెట్టి వర్షాలు ఖురిసే సరికి ఒక ప్రక్క నుంచి గడ్డి కోస్తోంటే మరో ప్రక్క నుంచి గడ్డి పెరుక్కుంటూ వస్తోంది సార్!'' అన్నాడు.

''ఏదో త్వరగా చేయించవయ్యా! ఈ లోపల మళ్ళీ ఏ పామో నా గదిలోకి దూరుతుందని భయంగా వుంది!'' అన్నారు.

''మీకేం భయంలేద్సార్! చూస్తుండండి. యింకో వారం రోజుల్లో గ్రౌండంతా అద్దంలాగా తయారయి పోతుంది!'' అంటూ మరో అయిదు వందలకు మరో వోచర్ ముందు పెట్టాడు.

రెండు రోజుల తర్వాత –

సదానందంగారు ఆఫీసుకు రావడమే బజర్ నొక్కి ఆంజనేయుల్ని లోపలికి పిలిపించారు.

అతని చేతిలో వున్న కాగితం వంక చూస్తూ, ''మళ్ళీ ఇంకో వోచర్ తీసికొచ్చినట్లున్నావు?'' అన్నారు.

''అవున్సార్, గడ్డి కోసినందుకు లేబర్ ఛార్జీలు సార్!''

''దీన్తో మొత్తం పదిహేను వందలయింది కదూ! అద్సరేగాని ఆంజనేయులు, ఎవరన్నా మంచిగా పాలు పోసేవాళ్ళను చూచి పెట్టవయ్యా! మా పాల మనిషి వుత్తనీళ్ళ పాలు పోస్తోంది!'' అన్నారు.

''పాల వాళ్ళకేం కొదవ సార్!''

''అవును, నీవు ఎవరి దగ్గర పాలు పోయించుకుంటున్నావు.

''పాల రంగమ్మనీ, చిక్కటి పాలు పోస్తుంది సార్!''

''అరే, పాల రంగమ్మా? మాకూ ఆబిడే పోస్తుందయ్యా! మరి మాకలా నీళ్ళ పాలు పోస్తోందేమిటి?'' వోరగా చూస్తూ అన్నారు.

''మీకూ పాల రంగమ్మేనా సార్–''

గుటక మ్రింగుతూ అన్నాడు. ఆఫీసరుగారి కూడా పాల రంగమ్మే పాలు పోస్తోందన్న విషయం పాపం ఆంజనేయులకు తెలియదు.

''మిష్టరాంజనేయులు, నేను నీకెలా కనిపిస్తోన్నా?'' తలవూగిస్తూ అడిగారు కోపంగా.

''మీరాసార్, మీరు మీలాగే కనిపిస్తోన్నార్ సార్!

''అంతేనా, నేనొక వెర్రి వెంగళాయిలాగానో, చచ్చు సన్నాసీలాగో, చవట పీనుగులాగో కనిపిస్తో న్నానా?'' వ్యంగ్యంగా అన్నారు.

"అలా అని ఎవరైనా అన్నారా సార్?" అన్నాడు. మళ్ళీ గబుక్కున నాలిక కొరుక్కున్నాడు.

"ఎవరైనా అంటారయ్యా, నీలాంటి వాడ్ని గుడ్డిగా నమ్మినందుకు!" కోపంగా అన్నాడు.

"అదేంటి సార్ అలా అంటారు?" నీళ్ళు నముల్తూ అన్నాడు.

ఆ రోజు ఉదయం పాల రంగమ్మ పాలు పోయటానికి వచ్చినప్పుడు "సారూ, ఆఫీసులో గడ్డి కోసుకున్నందుకు మోపుకు మరీ ఆరు రూపాయిలు కట్టించుకుంటున్నారు. బీదదాన్ని అంత యిచ్చుకోలేను. మోపుకు నాల్గు రూపాయిలు చేసుకోండయ్యా ధర్మ పెబువులు!" అని మొరపెట్టుకుంది.

అప్పుడు తనకి అర్థమైంది. ఈ ఆంజనేయులు చేస్తోన్న మోసం! ఆఫీసు గడ్డి కోయిస్తున్నానని చెప్పి ఇటు ఆఫీసు డబ్బూ, ఆఫీసు గడ్డి కోసుకున్నందుకు అటు రంగమ్మ దగ్గిరా డబ్బు గుంజుతున్నాడని తెలిసింది.

"ఆఫీసు గడ్డి కోసుకుంటున్నందుకు పాల రంగమ్మ దగ్గర మోపు కెంత వసూలు చేస్తున్నావు ఆంజనేయులూ?" అన్నారు తాపీగా.

ఆంజనేయులకు ముచ్చెమట్లు పోశాయి.

"అమ్మ దొంగముండా, ఎంత పన్జేశావే?' అని పాల రంగమ్మని మనస్సులో తిట్టుకున్నాడు.

అంతలోనే సర్దుకొని, "ఇప్పుడే వస్తా వుండండి సార్!" అని చెప్పి నాల్గు అంగల్లో సెక్షన్లోకి వెళ్ళి మళ్ళీ రెండంగల్లో తిరిగి వచ్చాడు.

ఇప్పుడతని చేతిలో ఒక పేకెట్ వుంది. దాన్ని ఆఫీసరుగారి టేబిల్ మీద పెట్టాడు.

"ఇదేంటయ్యా?"

"మీరే చూడండి సార్!"

"ఆయన దాన్ని విప్పి చూశారు. అందులో తళతళా మెరుస్తోన్న క్రొత్త వెండిగిన్నె వుంది.

"ఇదెవరికి?"

"మీకే సార్, మీకు ప్రెజెంట్ చెయ్యాలని ఇంతకు ముందే బజారుకెళ్ళి కొనుక్కొచ్చా సార్!" వస్తోన్న ఏడ్పును దిగమింగుకుంటూ అన్నాడు.

పాపం నిజానికి ఆంజనేయులు దాన్ని తనకు పుట్టబోయే బాబు కోసం కొనుక్కున్నాడు. 'ఆఫీసు గడ్డి' మీద సంపాదించిన డబ్బులు పెట్టి అంతకు ముందే బజారుకెళ్ళి కొనుక్కొచ్చాడు. ఇంతలో అనుకోకుండా ఆఫీసరు తన మీద విరుచుకుపడ్డాడు. తెలివైన ఆంజనేయులు తన మీదకు పడబోతున్న ఆపద నుంచి కాచుకోవటానికి ఈ వెండి గిన్నెను అడ్డుగా వాడుకున్నాడు.

అనుకోకుండా క్రొత్త వెండి గిన్నె కానుగ్గా రాగానే సదానందంగారు చిదానందంగా మారిపోయారు. ఆంజనేయుల పట్ల ప్రసన్నులైనారు.

"వెండి గిన్నె బుజ్జిముండ ముద్దొస్తోందయ్యా!"

"మీ కోసం స్పెషల్‌గా ఆర్డరిచ్చి చేయించాను సార్!" లోపల్లోపల కసిగా తిట్టుకుంటూ అన్నాడు.

"దీని ఖరీదెంత మిస్టరాంజనేయులు?" దాన్ని ఇటూ అటూ త్రిప్పి చూస్తూ అడిగారు.

"పదిహేనువందల పైచిలుకేనండీ!"

"మరి, ఆఫీసు గ్రౌండ్ క్లీన్ చేయించేందుకు రెండు వేలు దాకా అవుతుందనుకున్నాం కదయ్యా?" ప్రతిమాటా పట్టి పట్టి పలుకుతూ చిర్నగవులు చిందిస్తూ అన్నారు.

"మిగతా బేలన్స్‌తో తమరికి వెండి పన్నీరు బుడ్డికటి బహూకరించుకుంటాను సార్!" పొంగి వస్తోన్న ఏడ్పును దిగమింగుకుంటూ అన్నాడు.

"తెల్సుకున్నావు కదా, వెరీగుడ్! మరి ఆ పచ్చగడ్డి మోపులు మీద వచ్చే ..." అర్థోక్తిలో ఆగిపోయారు.

"అయ్యా... ఆ పచ్చగడ్డి మోపులు నాకు వదిలెయ్యండయ్యా!" పైకే ఏడుస్తూ అన్నాడు.

"సరే సరే, వాట్ని నీవు మేసేయ్!" తమ సరసోక్తికి తానే పగలబడి నవ్వాడు.

ఆఫీసరుగార్ని మనస్సులో తిట్టుకుంటూ ఆంజనేయులు నీర్సంగా కాళ్ళీడ్చుకుంటూ బయటికొచ్చాడు.

**    **    **

రెండు రోజుల తర్వాత లంచ్ టైంలో ఆఫీసరుగారు ఆంజనేయుల్ని లోపలికి పిలిపించారు. సీట్ ఆఫర్ చేశారు సాదరంగా మాట్లాడారు.

"నిజంగా నీవు బ్రిలియంట్‌వయ్యా ఆంజనేయులు!" అంటూ పొగిడారు. "బ్రహ్మాండమైన ఐడియావేశావు. అటు ఆఫీసుపనీ, ఇటు నీ పనీ ... వుభయమూ స్వీయతారకంగా -" అతడేమి అంటాడో అని మధ్యలోనే ఆగిపోయాడు.

"స్వీయతారకం కాదు సార్, వుభయ తారకమే!" చేతిని ఆయన వైపూ, తన వైపూ చూపిస్తూ అన్నాడు.

ఆఫీసు కిటికీలోంచి కనిపిస్తోన్న పెద్ద వేప చెట్టు వంక సాలోచనగా చూస్తూ కొన్ని క్షణాలు మిన్నకుండి ఆ పిదప "ఈ వెధవ వేప చెట్టు చూడవయ్యా!" అన్నారు.

కిటికీ వంక చూస్తూ, "దానికేం సార్, బ్రహ్మాండంగా వుంది. ఈ ఆఫీసు కట్టక ముందు నుంచీ ఈ ఆవరణలోనే వుంది!" అన్నాడు.

వూరికే జీతాలు తీసుకొని ఏ పనీ చేయకుండా కాలక్షేపం చేసే పబ్లిక్కు సర్వెంట్లు కంటే ఆ వేప చెట్టే నయం! ఏ జీతం నాతం లేకుండా ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో వానకి మొలిచి, 'గాలి'కి పెరిగి పెద్ద వృక్షంగా నిల్చింది; అందరూ విడిచే బొగ్గు పులుసు వాయువుని పీల్చి, అందరికీ కావల్సిన ప్రాణవాయువుని సరఫరా చేస్తూ చిక్కటి నీడను, చక్కటి గాలినీ అందరికీ పంచుతూ, ఎంతో వుపయోగకారిగా వుంది.

సదానందగారు చిరాగ్గా మొగం పెట్టి "ఇదొక పెద్ద న్యూసెన్స్‌గా వుంది. పనిలో పని దీని సంగతీ చూడ్రాదు?" అన్నారు.

"ప్రభుత్వం వారు 'చెట్లునాటండీ' అంటుంటే మీరు చెట్లు పడగొట్టండి అంటున్నారేం సార్!" ఆశ్చర్యంగా అన్నాడు.

ఆయన మర్మగర్భంగా మందహాసం చేస్తూ, "ప్రభుత్వం వారు చెట్లు నాటమన్నారు కానీ, న్యూసెన్స్‌గా వున్న చెట్లను పడగొట్టవద్దని చెప్పలేదు కదయ్యా?" అన్నారు.

ఆంజనేయులు అర్థం కాలేదన్నట్లు బుర్ర గోక్కుంటూ "అందరికీ అన్ని విధాలుగా వుపయోగపడుతున్న ఇంత మంచి చెట్టుని న్యూసెన్స్ అని ఎలా చూపిస్తామండీ?" అన్నాడు.

"అది మనం వ్రాసే నోట్‌ని బట్టీ, మనం చూపించే జస్టిఫికేషన్ బట్టీ వుంటుందయ్యా ఆంజనేయులు! ఈ వేప చెట్టునే తీస్కో! ఇది ముసలిదయిపోయింది. ఎప్పుడు ఎవరి మీద పడుతుందో తెలియదు. గాలి వానలకు అటు పడితే ఆఫీసు కాంపౌండు గోడ కూలిపోతుంది. ఇటు పడితే ఎప్పుడూ దాని క్రింద వుండే ఆఫీసు వాహనాలు మీద పడి ప్రభుత్వ ఆస్తికి అపార నష్టం వాటిల్లుతుంది. ఆఫీసుకొచ్చే ఆఫీసు స్టాఫ్ దాని క్రిందుగా నడిచి వస్తోన్నప్పుడు ఈ ముసలి చెట్టు వాళ్ళ మీద గనుక పడితే 'డ్యూటీలో వున్నప్పుడు జరిగే అపాయాల చట్టం క్రింద' బోలెడు నష్ట పరిహారం ఇవ్వవల్సి వస్తుంది!

అదిన్నీగాక, దాని చెత్తాచెదారం మాటి మాటికి గాలికి ఆఫీసు లోపలికి కొట్టుకు వస్తుంది. దాన్ని వూడిపించాలంటే వున్న తుడుపు పని వారికి అధిక భారమౌతుంది . ఇలా..."

"ఇక చెప్పొద్దు సార్! అమ్మో అమ్మో అసలు బ్రిలియెంట్ మీరు సార్!" అని గుండెలు బాదుకున్నాడు.

సదానందంగారు చిదానందం లాగా చిరుహాసాన్ని చిందించారు.

'గడ్డిరుచి' మరిగి పెద్ద చెట్టుకే పెటకం పెట్టారా తండ్రీ! అని మనస్సులోనే తిట్టుకున్నాడు ఆంజనేయులు. ●

## కిటుకంతా.....

నిన్నటి ఆలోచనలు
నీ వర్తమానం
నేటి భావనలు
నీ భవితవ్యం
నేస్తం! .....

నీ హోరోస్కోప్
నువ్వే వ్రాసి కుంటున్నావ్
ఊహాల గంటంతో
విధాత నెందుకు
నిందించటం?
కిటుకంతా...
నీలోనే వుంటే!
చేతనైతే
ఓ పన్జెయ్యి..
నీ మనోప్రవృత్తి నొకమారు
అంజనం వేసి చూసుకో
ఋణాలనన్నిటినీ
ఏరి పారేసి
వాటి స్థానే
మరిన్ని ధనాల్ని చేర్చు
పాతుకు పోయిన
సంకుచిత తత్వాన్ని
ఆ మూలాగ్రంలో పెరికేసి
ఆలోచనా లోలకాన్ని
ఆకాశమంత ఎత్తుకు పోనీయ్ ..
నీ లక్ష్యం వైపు
నిస్సంకోచంతో
పయనించు
ఫలితం
నిక్కచ్చిగా నీ స్వంతం
నమ్ము నేస్తం,
ఆర్కిమిడీసు సూత్రం
ఎంత నిజమో
ఇదీ అంతనిజం!

-పాలాని సోమరాజు
SRIHARI KOTA, INDIA

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982

By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

**LAKSHMI PALACE**

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

Livingston Pediatrics
(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

************************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
************************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901
(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816
(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# KAMALA ENTERPRISES

INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

# దీపావళి రామాయణం — విశ్వనాథ పావనిశాస్త్రి

"శృంగ" పార్టీకి చెందిన సూర్యారావు చుట్ట కాలుస్తూ "భంగ" పార్టీకి చెందిన బాలయ్యని, "ఇదుగో, బాలయ్యా! నిన్న శాస్త్రుల్లుగారు రామాయణం పురాణం చెప్తూ సీతారాముల కళ్యాణం దగ్గర ఆపేశాడు గదా! అక్కడ నాకెప్పుడూ ఒక అనుమాన మోయ్! సీతారాముల పెళ్ళి అయిన తరువాత వచ్చిన మొదటి దీపావళికి రాముడు మిథిల వెళ్ళాడా? సీత అయోధ్య వచ్చిందా? టపాసులు ఎక్కడ కాల్చుకున్నారు?" అని అడిగాడు.

బాటిల్ ఓపెన్ చేస్తున్న బాలయ్య, "దానికి పెద్ద అనుమానం ఎందుకోయ్! రాముడే మిథిల వెళ్ళి ఉంటాడు" అని తేల్చేశాడు.

"అని ఎలా చెప్పగలవు? శ్రీ రామనవమి తరువాత వచ్చే పెద్ద పండుగ వినాయక చవితి కదా! అదే మొదటి పండగ. ఆ పండక్కి రాముడు అత్తవారింటికి వెళ్ళి ఉంటాడు. తరువాత దీపావళికి సీతే అయోధ్య వచ్చి ఉం టుంది." తనకున్న పండగల నాలెడ్జి అంతా బయట పెట్టాడు పాండు రంగారావు.

"అలా వీల్లేదు. మొదటి పండగ వినాయక చవితికి రాముడు మిథిల వెళితే, రెండో పండగ దసరాకి సీత అయోధ్య వచ్చి వుంటుంది. మూడో పండగ దీపావళికి రాముడే మిథిల వెళ్ళి ఉంటాడు." తన లా బ్రెయిన్ అంతా ఉపయోగించాడు రామనాథరావు.

భంగ పార్టీ వాళ్ళంతా "భలే, భలే" అని చప్పట్లు చరిచారు.

అశోక్‌కుమార్ అరుస్తూ లేచాడు," ఈ మొదటి పండగలు గిదడి పండగలు మీ సౌత్ లోనే! మా నార్త్‌లో దీపావళే ముఖ్యం. ఆ రోజునే ఖాతా పుస్తకాలు కూడా మారుస్తాం. అంత ముఖ్యమైన పండక్కి, ఆ యింటి కోడలు సీతే అయోధ్య వచ్చి ఉంటుంది."

శృంగ పార్టీ వాళ్ళు "కరెక్ట్- కరెక్ట్" అంటూ బల్లలు బాదేశారు.

"ఇదేమన్నా వడ్డీ వ్యాపార మనుకుంటున్నావుటోయ్ బడ్డా!" అంటూ ఎద్దేవా చేశాడు సూర్యారావు. "కాదులే! చుట్టల కంపెనీ అనుకుంటున్నాడు!" అని తిప్పి కొట్టాడు బాలయ్య.

ఆవేశాలు పెరిగాయి, కావేశాలు ఖస్సుమన్నాయి. మిత్ర పక్షాలైన శృంగ భంగ పార్టీల్లో చీలికలు ఏర్పడ్డాయి. సౌత్ నార్త్ భావాలు చెలరేగాయి. తలలు పగిలే సూచనలు కనిపించాయి.

ఇండిపెండెంట్ ఈశ్వరరావు లేచాడు. అందరికీ సర్ది చెప్పాడు. "రేపు పురాణం శాస్త్రుల్లు గారినే అడుగుదాం. ఆయన చెప్పిన దానికి అందరం ఒప్పుకుందాం."

రెండు రోజులుగా పాతిక మంది కూడారాని పురాణానికి ఆ రోజు పాతిక వందల మంది తయారయ్యారు. కలెక్టర్, మేయర్ ముందరి వరసల్లో కూర్చున్నారు. పోలీసు బందోబస్తు చాలా పకడ్బందీగా వుంది. తన ఉపన్యాసం రెండు రోజుల్లో ఇంతమందిని ఆకట్టుకుందా అని ఆశ్చర్యపోయాడు శాస్త్రుల్లుగారు. రెండు పార్టీల నుంచి శాస్త్రుల్లు గారి చెవులోకి ప్రలోభాలు ఊదబడ్డాయి. శాస్త్రుల్లు గారికి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది. "అవును"కని చెప్పి అటే పోదామా అనిపించింది. చివరికి ఎలాగో అలాగ విజయవాడ రేడియో ఫ్రీక్వెన్సీకి తన గొంతు సవరించుకుంటూ, "నాయనా! రామాయణ, భారత, భాగవతాలు చదవని మన కుర్రకారుకి యిలాటి సందేహాలే వస్తాయి. దీపావళి కృష్ణావతారం నాటి కథ. రామాయణం నాటికి కృష్ణుడు పుట్టలేదు. అప్పుడు దీపావళి ప్రసక్తేలేదు. శతవిధాల ఆశ్వయుజ బహుళ అమావాస్యనాడు సీతారాములు ఎవరి యింటి అద్దంలో ఎవరి మొహాలు వాళ్ళు చూసుకుంటూ కూర్చుని ఉంటారు." అని తేల్చాడు.

సభలో అందరూ ఒకళ్ల మొహాలు ఒకరు చూసుకున్నారు. ఏనుగు మార్కు ఎలక్ట్రిక్ బాంబు తుస్సుమంది.




## అనుభూతి - అభ్యుదయం

ఈ తోటమాలి అక్షరాలు
కన్నీటి చుక్కల మొక్కలకు
వెదజల్లిన విత్తనాలు!
ఆ వేటగాని తుపాకీ గుళ్ళు
ఆ చుక్కల్నీ మొక్కల్నీ
తుడిచి పెట్టే-
ప్రభంజనాలకు పుట్టిళ్ళు!

—జ్యోత్స్న


**Special offer: Get $5 off regular price of $29.95 per tape up to 3 hrs. with this coupon (limit 1 coupon per conversion. Offer expires 3/31/91). Extra copy $15.00 only.**

R.K VIDEO DUB PAL • NTSC • SECAM

**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**

**DIGITAL SYSTEM**

**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (¾")**

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC**

60-15 ROOSEVELT AVE., WOODSIDE. N.Y. 11377

**(718) 639-2881 • 1-800-734-0880** (Within N.Y.S.)

**1-800-851-8514** (Outside N.Y.S.)

Or visit any of our following locations

**QUEENS:** R.K. VIDEO DUB. INC at SAM & RAJ

37-08 74th St., Jackson Heights, NY 11372 **(718) 803-1013. Ask for LILU**

**MANHATTAN:** 1182 Broadway, Suite 1607, N.Y., N.Y. 10001

**(212) 213-8457** 11AM-5PM

**BOMBAY, INDIA: 483832, 481468. Ask For PRATAP**

# నీట మునిగిన నిజాలు



— భమిడిపాటి వెంకటరమణ

**సుందర్‌పూర్ చేరేటప్పటికి పగలు తొమ్మిది గంటలయింది. అప్పటికింకా ఆ వూర్లో సూర్యరశ్మి ప్రవేశించలేదు. మంచు ఇంకా కురుస్తోంది. రాత్రంతా కురిసిన మంచుతో చెట్లు తెల్లటి ముసుగేసుకున్నట్టున్నాయి.**

సుందర్‌పూర్ ఒకప్పుడు జమిందారీ. అది దాసీల స్థావరం. ఉద్యోగస్తులందరూ బయట నుండి వచ్చినవారే. సుందర్‌పూర్‌లో వుండేది వీరే. చుట్టుపక్కల గ్రామాలయిన పల్లెల్లో ఆదివాసులే నివసిస్తున్నారు.

తెల్లవారేసరికి కావిళ్ళతో బుజాన, బుర్రలమీద బుట్టలతో బియ్యం, అపరాలూ, కూరలూ, తెల్లమట్టి, ఎర్రమట్టి, ఆకులూ, పలు దుంప కూరలూ, అడవుల్లో కాచిన పళ్ళూ తెచ్చి బజార్లో అమ్ముతారు. జమిందారీలు రద్దయాక గవర్నమెంటు ఆఫీసులు స్థాపించారు ఇక్కడ.

నాకోసం గేటు దగ్గర ఆఫీసు ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. మా కారు వచ్చి ఆగగానే ఎదురుగా వచ్చి నమస్కారాలు చేసారు. నాకోసం నిర్ణయించిన బస చూపించారు. నా పెట్టీ, బెడ్డింగూ గౌరవనీయుడుగా కనిపించే ఒక యాభై ఏళ్ళ వృద్ధుడు అతి వినయంగా తీసుకొని బసకు దారి తీసాడు. అతడి పేరు నారాయణ. అప్పటికప్పుడే స్నానానికి వేడి నీళ్ళు సిద్ధం చేసి వున్నాయి. వెంటవెంటనే ఫలహారాలూ, కాఫీ ఏర్పాటు అయాయి. మరో గంటలో నేను ఆఫీసులో ప్రవేశించాను. ఆఫీసు ఒక జమిందారీ భవనంలోనే. మధ్యాహ్నం భోజనాలయాక మళ్ళీ ఆఫీసు పనిలో నిమగ్నమయాను. సాయంకాలం ఐదింటికే చీకటితోపాటు చలి ప్రవేశించింది. మంచు కురవడం ఆరంభించింది. విపరీతంగా కురుస్తోంది. రాత్రి భోజనాలయాక నిద్ర పోదామనుకుంటే చలి భరించరానిదిగా వుంది. నేను తెచ్చుకున్న కంబళీ, రగ్గులూ ఆ చలికి ఆగలేదు. "ఇంతకన్న వెచ్చనయిన చోటు లేదా?" అని అడిగాను నారాయణ్ణి. "లేకేం బాబూ, మన ఆఫీసు వుంది కదా! జమిందారు భవనం. అందులో రాణీ సాహెబాగారు వుండేవారట తమ సంసారంతో. దిగువ భాగంలో మగవారు కూర్చుంటే మేడమీద స్త్రీలు వుండేవారు. చలి ఇక్కడ ఎక్కువే. చలి కాచుకునేందుకు ఇంగ్లీషువారి ఇళ్ళలో లాగ ఇక్కడా ఫైర్ సైడ్ వుంది. ఇదివరకు ఇంకా ఎక్కువ చలిగా వుండేది. అడవులు కొట్టేశాక కొంత తగ్గింది. ఇన్ని సదుపాయాలు వుండికూడ మహారాజులు వెచ్చదనం కోసం పట్నంలో వున్న వాళ్ళ బంగళాలకి వెళ్ళిపోయేవారు. ఏ సదుపాయాలు లేని ఈ ఆదివాసీలు ఈ చలికి ఎలాగ కాచుకొని బ్రతికొస్తున్నారో మరి ఆశ్చర్యం. మీకు అభ్యంతరం లేకపోతే ఆఫీసు టేబుల్ మీద పడుకోవచ్చు. మీ బెడ్డింగ్ అక్కడికి చేర్పిస్తాను. ఉదయం స్నానం అక్కడే చేయవచ్చు. ఫలహారాలు, కాఫీ అక్కడికే తెస్తాను. పది గంటలకి కదా ఆఫీసర్లూ, గుమాస్తాలూ వచ్చేది" అన్నాడు. గత రాత్రంతా నిద్ర లేదు. ఈ రాత్రయినా నిద్ర పోకపోతే మర్నాడు పని పాడవుతుంది. నారాయణ చెప్పినట్టు ఆఫీసులో చలి బాధ లేదు. నాకోసం రెండు టేబిళ్ళు జతచేసి పక్క అమర్చాడు. అతణ్ణి చూసాక అతనితో మాట్లాడాలనిపించింది. అక్కడ కుర్చీమీద కూర్చోమన్నాను.

"నువ్వు చూడగా మర్యాదస్తుడల్లే వున్నావు. ఈ వాచ్‌మేన్ ఉద్యోగానికి ఇక్కడికి ఎలా వచ్చావు?" అని అడిగాను.

"మీరు సరిగ్గానే గ్రహించారు బాబూ, మాది మర్యాదస్తుల కుటుంబమే. రత్నపురంలో మాకు పదీపదిహేను ఎకరాల మాగాణీ వుండేది. ఇల్లు వుండేది. మేము వ్యవసాయం చేసుకొని బ్రతికేవాళ్ళం. దేనికీ లోటు లోటుండేది కాదు."

"అయితే ఇప్పుడేమొచ్చింది? మీ భూమి, ఇల్లూ ఏమయాయి?" అని అడిగాను.

"ఏం చెప్పమన్నారు బాబూ! నీట మునిగిన మా భూముల కథా, మా బ్రతుకుల కథా! మీరు వినలేదా ఇదివరకు? మీరు వచ్చిన దారిలో చూసే వుంటారు. శ్యాంపురం బిజిలీ కేంద్రం. అక్కడ్నుంచీ ఏభై అరవై కిలో మీటర్ల వరకు పారే కాలువలు. చుట్టుప్రక్కల పంట పొలాలకి నీళ్ళు అందిస్తున్న ఆ నీటి క్రింద మునిగాయి అరవై ఆరు గ్రామాలు. అందులో మా గ్రామం ఒకటి" అన్నాడు.

"అట్లయితే మీకు గవర్నమెంటు నష్టపరిహారం చెల్లించవలసి వుంటుంది. మీకు మళ్ళీ పునరావాసం ఏర్పరచవలసి వుంటుంది. ఇప్పటికప్పుడే పాతిక ముప్ఫై ఏళ్ళు పైబడింది కదా, ఇంతవరకూ మీకే సదుపాయం చెయ్యలేదా ఈ ప్రభుత్వం?" అని అడిగాను.

"అదే బాబూ మా దురదృష్టం. మా గ్రామానికి రికార్డ్ ఆఫ్ రైట్స్ లేదు. నీట మునిగాక ఇప్పుడు తయారు చేస్తున్నారు. జమిందారీ రికార్డు సరిగా లేదు. సహాయ పడలేదు. మా భూములు ఎక్కడున్నాయో, ఎంతెంతో, ఎంతెంత పంటలు పండేవో తెలిపే వివరాలు లేవు"

"మీ భూములు ఎక్కడున్నాయో మీరు చూపలేరా? వివరాలు మీరు చెప్పలేరా?"

"చెప్పలేకేంబాబూ! చూపించగలం. ఇప్పుడు ఈ నీటిలో మునిగాక కూడా పడవమీద వెళ్ళి నీళ్ళ క్రింద కర్రతో పొడిచి మా భూములు ఎక్కడున్నాయో చూడగలం. మా పొలాలు ఎంత సారవంతమయినవో, ఏ కాలంలో ఏం పండించేవాళ్ళమో కూడ చెప్పగలం. కానీ, మా మాట వినేదేవరు? మా బాధను ఆర్చే దెవరు? తీర్చేదెవరు? పెద్ద పెద్ద బాబులంతా చదువుకున్న వాళ్ళూ, వకాల్తా చేసే వాళ్ళూ, తమ భూములు వున్నదానికన్నా అధికంగా రాయించుకుని మెట్ట పరకల్ని కూడా ఫస్టు క్లాసు భూములుగా మార్పించుకుని తహసిల్‌దార్, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లకి లంచాలిచ్చి లక్షల కొద్దీ నష్ట పరిహారాలు సంపాదించారు. పట్నాల కెళ్ళి ఇళ్ళు కట్టుకుని, పిల్లలకి పెద్ద చదువులు చెప్పించి బాగా సంపాదించుకుంటూ సుఖంగా వున్నారు. మా బ్రతుకులే ఇలా గంగపాలైపోయాయి. మాకూ ఏదో ఇల్లు కట్టుకోవడానికి జాగాలిస్తామనీ, నష్ట పరిహారంతో ఇల్లు కట్టుకోవచ్చునని ఏదైనా వ్యవసాయమో, వ్యాపారమో చేసుకోవచ్చుననీ ఎన్నో కబుర్లు చెప్పారు. ఇంతవరకూ అటువంటిదేమీ లేదు. మేమూ పిల్లలం బ్రతకడం ఎలాగు? మా పిల్లల చదువులెలా సాగుతాయి? ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు ఎలా జరుగుతాయి? పెళ్ళి ఈడు ఆడపిల్లల్ని ఇంట్లో పెట్టుకుంటే మాలో ఆంక్ష పెడ్తారు. అందుకని ఈ వాచ్‌మన్ ఉద్యోగానికి సిద్ధపడవలసి వచ్చింది. రాంపురంలో ఖాళీ లేదంటే ఈ సుందర్‌పూర్‌లో ఉద్యోగానికి వప్పుకొని వచ్చాను" అన్నాడు. అతని దురవస్థ వింటే నాకు చాలా జాలి వేసింది.

"మరి అక్కడున్న ఆదివాసుల గతి ఇంక ఎలాగుంటుందో" అని అడిగాను.

"వాళ్ళ సంగతి ఇంక చెప్పడానికేమి మిగిలి వుంది బాబూ? గుండె రగిలిపోతోంది. ఈ అభివృద్ధి ప్రణాళికలూ, ఈ బిజిలీ ఏర్పాట్లూ, ఈ నీటి సదుపాయాలూ అన్నీ నాగరికుల కోసం వచ్చినవేకాని ఈ పేదల బాధ తీర్చడానికి మాత్రం కాదు. బాధలకి అలవాటు పడ్డ వాళ్ళు బాధలు పడుతూ వుండడమే లోక నీతిలా అనిపిస్తోంది. అయినా వాళ్ళు ఈ నష్ట పరిహారం క్రింద ఇచ్చే డబ్బుతో ఏం చేసుకుంటారని? మా వూళ్ళోనే వుండే ఒక ఆదివాసీ కుటుంబ గాథ మీకు చెప్తాను వినండి. వాళ్ళు నలుగురు అన్నదమ్ములు. నలభై, యాభై ఎకరాల భూమి సాగు చేసుకునే వారు. తాతల కాలం నుంచి వాళ్ళకదే వృత్తి- వ్యవసాయం. నలుగురు అన్నదమ్ములు సోమరిపోతులయారు. తప్పతాగి ఒళ్ళు మరిచి చెట్ల క్రింద దొర్లే వాళ్ళు. పని చేసేవారు కాదు. ఆడవాళ్ళే నడుంకట్టి పొలం పనులు చేసేవాళ్ళు. వాళ్ళకి కావలసిన తిండి గింజలు ఇంటికి చేర్చే వాళ్ళు. కర్ర పుల్లలకి, కాయ గూరలకి వెతుక్కోనక్కర్లేకుండా వారి పొలాల నుండి తెచ్చుకునేవారు. మట్టి గోడలు, పూరి గుడిశల్లోనే గడుపుకునేవారు. డబ్బంటే ఏమిటో వాళ్ళకి తెలీదు. తెలిసిందల్లా ఒక ఇరవై కాకపోతే రెండు ఇరవైలు. అవయినా రూపాయిల కాసులయితేనే లెక్క తెలుస్తుంది. కాగితాలు వాళ్ళు గుర్తు పట్టలేరు. పదికీ వందకీ తేడా తెలీదు. వారం వారం సంతలకిపోయి వాళ్ళకి కావలసిన తాడూ, పలుగూ, పశువులకి మేత, విత్తనాలూ, ఎరువులూ ఇతర పనిముట్లూ ఇంటికి కావలసిన ఉప్పూ, కిరసనాయిలూ, బట్టా, పారా తెచ్చుకునేవారు. ఒక ఇరవై, లేక రెండు ఇరవైలు అప్పుచేస్తే రెండు లేక నాలుగు

సంతల్లో తీర్చుకునేవారు. వాళ్ళ పొలాలూఇళ్ళూ నీటిలో మునిగాక తలదాచుకోడానికి చోటు లేక, తినడానికి గింజలు లేక ఊరూర తిరిగారు. వేరే పనిపాటా చేతకాని వాళ్ళు తిండికి లేక అల్లల్లాడిపోయారు. పెద్ద వాళ్ళంతా ఆకలికీ, రోగాలకీ ఆహుతి అయారు. ఆ కుటుంబం అంతటికీ మిగిలింది ఒక్కడే 'సోనియా' గాడు. వాణ్ణి మేమందరం సన్యాసీ అని పిల్చేవాళ్ళం. వాడికి లోక జ్ఞానం అసలే లేదు. ఇన్నాళ్ళకి వాళ్ళకి నష్ట పరిహారం



నిర్ణయమయింది. లక్షకి పైచిలుకు ప్రస్తుతం ఇస్తామని ప్రభుత్వం తెలియచేసింది. ఈ సంగతివూళ్ళో వాళ్ళకి తెలిసింది. వాళ్ళూ 'సోనియా' గాడికోసం వెతికారు. ఎక్కడో ఎవరిదగ్గరో పొలం పనులు చేసుకుని బ్రతుకు తున్న వాణ్ణి పట్టుకున్నారు. సంగతి చెప్పారు. "యాభై వేలా? అది ఎంత? రెండు ఇరవైలు వుంటుందా?"అని అడిగాడు వాడు. రెండు ఇరవైలు ఏం ఖర్మం. రెండు వేల ఇరవైలు. రెండు చేతులూ చాలవు అవి అందుకోవడానికి. నీ గోని సంచిలో మూట కట్టు కునే అంత డబ్బు అన్నారు. అది ఎంత డబ్బో వాడికి అర్థం కాలేదు.

ఎస్.డి.ఓ. గారు రమ్మన్నారు వాళ్ళ కచ్చేరికి. వస్తే డబ్బు ఇస్తారు. నువ్వు అడిగినంతా ఇస్తారు. అంత డబ్బూ కావాలన్న ఇచ్చేస్తారు. లేదా సగమయినా అడిగి తీసుకోవచ్చు. ఒకమారు, మరోప్పుడు మరికొంత తీసుకోవచ్చు. నిన్ను మేమంతా తీసుకెళ్ళి ఎస్.డి.ఓ. గారికి తెలియజేస్తాం. నీకు దొరికిన దాంట్లో కొంత మాకు పారేయ్ అంతా నీకు అక్కర్లేకపోతే"అన్నారు. సోనియాకి వెళ్ళక తప్పింది కాదు.

ఎస్.డి.ఓ. గారు అడిగారు "నీకెంత కావాలి"అని. "రెండు ఇరవైలు ఇప్పించండి" అన్నాడు సోనియా. ఎస్.డి.ఓ., ఇతర ఉద్యోగులూనవ్వుకున్నారు. అంతకన్న అధికం అడగమన్నారు. సగం అడిగినా ఇస్తామన్నారు. ఆ సగం ఎంతో తెలీదు సోనియాకి. మరి అడగలేదు. బయటకు వచ్చేసాడు. శ్రేయోభిలాషులు అడిగారు ఏమయిందని."మీరు బలేవాళ్ళే! నన్ను కోతిని చేసి ఆడిస్తున్నారు. బుద్ధిలేనివాణ్ణి అని అంత ఇస్తారు, ఇంత ఇస్తారు అని చెప్పారే!ఆ ఎస్.డి.ఓ. గారు రెండు ఇరవైలు అడుగుతే ఇచ్చారు కాదు"అన్నాడు. అందరూ నవ్వులు దాచుకున్నారు. వాడికి నచ్చ చెప్పారు. ఈసారి పోయి పాతిక వేలు అడగమన్నారు."దాంతో"ఏంచేసుకోవాలి"అని అడిగాడు సోనియా."ఇల్లు కట్టుకోవచ్చు,ఎడ్లు కొనుక్కోవచ్చు, బండి చేయించవచ్చు, విత్తనాలు కొనవచ్చు. ఎరువులు కొనవచ్చు,పని వాళ్ళను పెట్టుకోవచ్చు.."

"అన్నీ బాగున్నాయికాని అసలు నాకు భూమే లేదు. నాకు తిండిపెట్టే తల్లే లేకపోయాక ఇవన్నీ తెచ్చుకుని ఏంచేయడం? ఎక్కడో ఎవరి దగ్గరో వ్యవసాయ కూలీగా వుండి నా తిండి సంపాదించుకుంటాలెండి. ఆ డబ్బేదో వాళ్ళనే వుంచుకోమనండి. లేకపోతే ఇంకెవరికయినా పంచిపెట్టమనండి."అని అక్కణ్ణుంచి చరచరా నడిచెళ్ళి పోయాడు. శ్రేయోభిలాషులు ఎంత పిలిచినా ఆగలేదు. వెనక్కు తిరిగి చూడ లేదు. అందరూ తెల్లబోయారు.

ఆ కథ వినేసరికి నాకు కళ్ళ నీళ్ళు తిరిగాయి.

"బాబూ, చాలా రాత్రి అయింది. మీరింక నిద్ర పొండి. ప్రొద్దుటే వచ్చి నిద్ర లేపుతాను."అని లైట్లు ఆర్పి తలుపులు వేసుకొని బయటకి పోయాడు నారాయణ.

నాకు నిద్ర మగత వచ్చింది. అందులో నేను నీటిలోకి దిగి ఇంకా మునిగిపోయిన నిజాలకోసం వెతుకుతున్నాను.

చెరుకు పురుగులతో పుచ్చిపోవచ్చు. అలాంటి పరిస్థితిలో పుచ్చులేని కొద్ది భాగాన్ని తీసుకుని మందుల సహాయంతో క్రొత్త వంగడాలను సృష్టించడానికి యెవడో ఒక శాస్త్రజ్ఞుడు ప్రయాస పడ్తాడు. మానవుడు చెరుకుగడలాంటి వాడు. పుచ్చిపోతున్న మానవుడ్ని వుద్ధరించడానికి పుట్టిన శాస్త్రజ్ఞులే బుద్ధుడు, క్రీస్తు, మహమ్మదు, నానక్, మహాత్మాగాంధి లాంటి వారు.

— బలివాడ కాంతారావు

తన సౌందర్యంతో మనల్ని దుర్మార్గానికి త్రిప్పే మోహిని జీవితం. ఆమె జిత్తుల్ని తెలుసుకున్నవాడు, ఆమె వశీకరణాల నుంచి తప్పించుకుని పారిపోతాడు.

** ** **

జీవితమంటే, అనేక రకాలైన కొక్కాలతో తయారుచేయబడ్డ గొలుసు .

** ** **

# కమ్మని జ్ఞాపకాలు

ఒక ఊరు ఉండేది
మూరు మూలన ఒక పల్లెటూరు ఉండేది
ఒక అమ్మ ఉండేది
వెచ్చని చనుపాల కడుపు నింపే ఓ అమ్మ ఉండేది ॥ఒక ఊరు॥

ఎండకు తానుండి నీడన నడిపేది
వానకు తన కొంగు గొడుగు చేసేది
బుగ్గలను ముద్దాడి తనువంత తడిమేది
ఒడిలో పెట్టుకుని జగతినే మరిచేది
అమ్మ ఉండేది
ఒక అమ్మ ఉండేది ॥ఒక ఊరు॥

తలకు నూనె రాసి
చలికి చంకల్లు కట్టేది
మలమూత్రాలు కడిగి
రాత్రింబవళ్ళు సేవలు చేసేది
అమ్మ ఉండేది
ఒక చల్లని తల్లి ఉండేది ॥ఒక ఊరు॥

ఒక నాన్న ఉండేది
ఒక అతిపేద నాన్న ఉండేది
పల్లెలు తిరిగేది
అంగళ్ళ ముల్లెలు మోసేది
తన పిల్లల చదువులకు
పెద్దోళ్ళ కాళ్ళు మొక్కేది.
ఒక నాన్న ఉండేది
ఒక స్వార్థమెరుగని అమాయకపు నాన్న ఉండేది.॥

ఒక బడి ఉండేది
బడిముందు రావి చెట్టు ఉండేది
చెట్టు క్రింద ఉదయం ప్రార్థనల తర్వాత
జ్ఞాన బోధలు చేసే క్రిష్ణయ్య పంతులుండేది. ॥ఒక ఊరు॥

రామస్వామి ఉండేది
గాండ్ల స్వామి ఉండేది
గుండు రాయి మీద జారుడు బండ ఆడేది
గాలి పటాలు చేసి ఎన్నో ఎగురవేసేది ॥ఒక ఊరు॥

మల్లయ్య ఉండేది
మ్యాన నారాయణ ఉండేది.
మోట బావుల్లో ఈతలాడేది
చింత గున్నలు ఎక్కి చిగుర్లు మేసేది ॥ఒక ఊరు॥

— డా॥ యస్. శంకరయ్య
ELMHURST, NY.

మాటల పంజరంలో తన రెక్కల్ని ఆడిస్తుందే కాని, ఎగిరిపోలేని ఆకాశ విహంగమే ఆలోచన

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

WITH BEST COMPLIMENTS FROM

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

**The Tour of "Whistle Wizard" K. Siva Prasad, Classical Musician and "Madhura Lasya Kalanidhi" Kala Krishna, Perini Nritya Exponent, accompanied by Peri Sriramamurthy on Violin, D.V.S. Sairam on Mridangam and M. Srinivasa Rao on Tabla. Organized by The Telugu Fine Arts Society.**

| Date | Place | Contact Person | Phone No. |
|---|---|---|---|
| 4/27/91 | Edison, NJ | Dr. Murthy Bhavaraju | (201) 334-4586 |
| 4/28/91 | Washington, DC | Dr. Sarma Modali | (301) 262-5891 |
| 5/02/91 | Madison, WI | Dr. Narayana Rao Velcheru | (608) 274-0726 |
| 5/04/91 | Chicago, IL | Mr. Ramachandra R. Hejeebu | (708) 798-6794 |
| 5/05/91 | Pittsburgh, PA | Dr. Sundararaman | (412) 367-3592 |
| 5/10/91 | Jacksonville, FL | Dr. Subban | (904) 721-2185 |
| 5/11/91 | Tampa, FL | Dr. K. S. Rao | (813) 863-8810 |
| 5/12/91 | Miami, FL | Dr. Bose | (305) 753-3039 |
| 5/17/91 | Indianapolis, IN | Ms. Moorthy | (317) 291-4246 |
| 5/18/91 | St. Louis, MO | Ms. Shantha | (314) 458-1840 |
| 5/19/91 | Memphis, TN | Dr. Padigipati | (901) 754-6673 |
| 5/24/91 | New Orleans, LA | Dr. Pratap Reddy | (504) 469-0769 |
| 5/25/91 | Houston, TX | Mr. Babji | (713) 240-3545 |
| 5/26/91 | Dallas, TX | Ms. Sandhya Reddy | (214) 423-6775 |
| 5/27/91 | Temple, TX | Mr. Vijay | (817) 773-5490 |
| 5/31/91 | Phoenix, AZ | Mr. Desiraju | (602) 992-0419 |
| 6/01/91 | Los Angeles, CA | Mr. K.C. Seshagiri Rao | (818) 349-4254 |
| 6/02/91 | San Francisco, CA | Mr. D.V. Sastry | (415) 992-1414 |
| 6/07/91* | Milwaukee, WI* | Ms. Rajani | (414) 529-5730 |
| 6/08/91* | Chicago or Detroit | | |
| 6/09/91* | Detroit or Cleveland | | |
| 6/14/91* | Connecticut | Ms. Usha Ramakantha | (203) 397-1784 |
| 6/15/91* | Philadelphia or Boston | | |
| 6/16/91* | Queens, NY | Dr. Murthy Bhavaraju | (201) 334-4586 |

**For further information and for arranging a program by these artistes, please call Dr. K.V. Rao (718) 886-4647, Dr. Murthy Bhavaraju (201) 334-4586 or Mr. Mahesh Saladi (718) 956-9151. * means program not confirmed as of 4/29/91.**



మధుగీతి:

డా. పప్పు వేణుగోపాలరావు
CAMP NEW YORK, 4/29/91

మరపురాని మధురమైన అనుభూతివి నీవు
జనాంతర హృదయాంతర మధుగీతివి నీవు"

కనుదమ్ముల కలిమి నీవు
చిరునవ్వుల చెలిమి నీవు
అనురాగపు అలలపైన
తేలియాడు ఆమనివే "మరపురాని"

ప్రవహించే కవిత నీవు
మురిపించే మమత నీవు
యమునా నది వీచికలో
సుమసుందర రజని నీవు "మరపురాని"

కదలాడే శిల్ప -వు
నడయాడే నాట్యమీవు
వేణుగాన మాధురిలో
మంజుల మృదు రవళి నీవు "మరపురాని"

శ్రీ పప్పు వేణుగోపాలరావు గారు మద్రాసులోని American Institute of Indian studies లో రీజనల్ డైరెక్టరుగా వున్నారు. తెలుగు, సంస్కృత, ఇంగ్లీషు భాషలలో నిష్ణాతులు. కవితలను, గేయములను, వ్యాసములను రచించారు. ఏప్రిల్ 24 నుండి మే 28 వరకూ అమెరికాలో వివిధ విశ్వవిద్యాలయములలో ఉపన్యసిస్తారు. వారికి స్వాగతం చెప్తూ, అడిగిన వెంటనే 4/29/91 నాడు ఈ గేయం మన తెలుగు జ్యోతికి వ్రాసి యిచ్చినందుకు తె.క.స., తెలుగు జ్యోతుల తరఫున కృతజ్ఞతలు.

Founder President :

Bharathakalaprapoorna

**Dr. NATARAJA RAMAKRISHNA**

# PERINI INTERNATIONAL

**ASHOKNAGAR, HYDERABAD-500 020 A. P. (India)**

Tel : 62376

ఆప్తులు, సహృదయులు, కళాభిమానులు, శ్రీయుత Dr. K.V. Rao గారికి కళాంజలి —
సహృదయులైన, ఆంధ్ర కళాలోకం మీకు శాశ్వతంగా ఋణపడివుండాలి. వుంటారు. తమరు, నూతన ప్రక్రియలను ఆరాధించిన ఇరువురు యువకళాకారులను, అమెరికా దేశంలోని కళాకారులకు పరిచయం చేయడానికి తీసుకొన్న శ్రద్ధ, శ్రమ నిజంగా మరువరానిది.

చి|| శివప్రసాద్ ఈలపాట యింతవరకు ఎవరూ చేయని ఒక నూతన ప్రయోగమే. అరుదైన కష్టతరమైన విద్య.

చి|| కళాకృష్ణ ప్రదర్శించే, అలాగే ఆంధ్రనాట్యం - నవ జనార్దన పారిజాతం. 2000 సంవత్సరాలుగా తెలుగు వనితలు ఆలయాల్లో, ఆరామాల్లో, పండిత సభల్లో, సామాన్య ప్రజల కొరకు ప్రదర్శించిన లాస్య నర్తన రీతి. అది కూడా మొదటిసారి అమెరికాల్లో ప్రదర్శించే అవకాశం మీరు కల్పించారు.

నేను నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఆ చిరంజీవులిరువురు తరఫున తమకు సమర్పించుకుంటున్నాను.

నా గ్రంథాలు కొన్ని పంపుతున్నాను. స్వీకరించండి. ...నమస్సులతో

d by male artistes

**PERINI SIVA TANDAVAM:** The 10th Century's fastest unique Classical Indian Dance performed by male artistes only. PERINI flourished greatly under the patronage of Emperors of the Kakateeya Dynasty who ruled Orugallu, Andhra Pradesh from 10th to 13th Centuries. After seven hundred years this dance is revived and dedicated to Lord Siva by Dr. Nataraja Ramakrishna.

*(The letter of Nataraja Ramakrishna is Re-scripted by Raghunath.*

## GREAT MUSIC AND DANCE, BUT......

TFAS sponsored Carnatic and Hindustani classical music by "Whistle Wizard" and Andhra Natyam by "Kala Krishna". Their first program in New Jersey on April 27, 1991 made skeptics ask us "when are they coming back again, we want to bring our friends". Those who thought (before the program) that even one hour is too long for music by whistle felt the one and one-half hour program to be too short. If I didn't have breakfast with Kala Krishna that morning I wouldn't know that the dancer was his female impersonation.

The "but" in my title of this note is to express my disappointment that only 70 people came to enjoy this great program. I know what you are going to say...too many other things to do! The five "young, budding" artists came from India with a lot of enthusiasm and it would have been nice to encourage them at the beginning of their tour. Of course, Mr. Murphy did not help either. They got the visas late and we could give only a short notice to you. Also, we are sorry that, due to the use of an older set of mailing labels, some of you new members did not get the flyers. Anyway, due to popular demand, we will repeat this program on June 16 before they return to India, and we hope to see you there!

Dr. K.V. Rao worked very hard to get this program to us and also to arrange 22 programs so far across the nation. The group is travelling by Amtrak. Dama Venkaiah, Lakshmi Rao, Vijayalakshmi Chimmiri, Mahesh Saladi, Jyothi Rao and Bharati Bhavaraju helped in hosting the artists. Venkata Meka, Satya Jasti, Krishna Vemuri, Munagala Ramana, Prabha Raghunath, Eswara Venugopal, Vijaya Chalikonda, Indira and Murali Kolli, and Siva Jonnada helped at the program. Lakshmi Karra introduced the artists. Ramakrishna Chalikonda arranged the school auditorium, helped with audio (our asthana audio-man Raghunath was out of town) and, at the end, presented trophies to the artists. The trophies had TFAS logo, US flag and the eagle, wishing the artists a successful tour. An anonymous member gave $116 to the artists. I am including the background of the artists below:

Whistle Wizard K. Siva Prasad is a disciple of Dr. Balamurali Krishna, Sri N.S.Srinivasan and Shenanai Mastreo Ustad Bismilla Khan. Whistle music is a specialized art. In the world of music Siva Prasad has mastered it so well that it has given him a good place in the world of enchanting musicians. Siva prasad had neither formal initiation into the world of music nor dedicated instruction. He has brought the level of whistle in par with other traditional instruments in the Indian classical music. Siva Prasad participated in the festival of India in USSR and in the National Celebrations Day at Mauritius in 1988. Peri Srirama Murthy, Violinist, hails from a family of musicians and had his training in violin from his father Sangeeta Vidwan Sri Peri Subba Rao. He has participated in the sangeet sammelans and national programs on radio and TV. He has accompanied leading artists like Balamuralikrishna, D.K. Jayaraman, and Mandolin Srinivas.

D.V.S. Sairam, plays mrudangam as a hobby, but mastered the art and accompanied many leading artists on radio and TV. He is the desciple of Sri K. Sudersanacharya in the tradition of Sri Kolanka Venkata Raju. He has been accompanying Siva Prasad for the last ten years and has participated in the festival of India in the USSR in 1987.

M. Srinivasa Rao, Tabla player, was initiated to music by his father at the age of six. He is the desciple of well-known tabla Mastreo Taalmani Kiran Deshpande. He has a Sangeet Visharad in tabla and a Masters degree in vocal music.

Kala Krishna is the desciple of the world renowned Indian classical dance exponent Kalaprapurna Dr. Nataraja Ramakrishna. He has given more than 1000 stage performances in India and abroad. He had to his credit titles of "Abhinava Satyabhama" and "Madhura Lasya Kala Nidhi."

Andhra Natyam is a traditional Lasya dance performed for centuries by female artists of Andhra Pradesh as a dedication to the Gods in the temples. Kala Krishna adopted this Lasya tradition of Andhra Natyam in his female impersonation. He specialized in Navajanardanam, a rare Bhama Kalapam which used to be performed for nine nights in the olden days, for which he won the Andhra Pradesh Nandi award.

Murty Bhavaraju - President, TFAS


MOVIE TIME




42-92 Main ST., FLUSHING, N.Y. 11355

718 539 2214

ORIGINAL

TELUGU MOVIES

WE DO CONVERSION:

PAL ↔ NTSC

WITHOUT COLOR DROP

WE CARRY

TAMIL, MALAYALAM & KANNADA ALSO

WE SHIP BY U.P.S.

## FROM THE PRESIDENT......

Most TFAS activities are cultural and literary oriented and provide entertainment and some education. Unfortunately some people face serious problems in life and such TFAS activities do not help them. They need encouragement, advice and direction which are more complex to provide. Last week an incident occurred which illustrates my point.

One of our TFAS members called me regarding a Telugu family in distress. The father died suddenly due to illness. The surviving wife and two children found themselves helpless. Being new immigrants, they do not have a house or big savings. We visited the family to find how they can be helped. The wife has basically adminstrative/secratarial experience in India. She has been trying for jobs but has had little success. A concerned friend found a small temporary job for her. If any of our members are aware of job opportunities in Morris county and sorroundings, please send me a note which I will pass on to her.

This incident was not unique, and I am sure some of you are involved in helping people in such situations. While talking about this with two of our friends (and TFAS members), a thought occurred to us that a loosely structured group can be formed to provide this type of help. The two friends, one from Morris County and the other from Bergen County immediately expressed interest to get involved. I thought we could give a name to the group -- something like TFAS PACC (Philanthropic and Community Activities Committee). It could be a local group one in every 30 or 40 miles for convenience. The members could be "unlisted" and those who need help will contact a TFAS Trustee who then will direct them to an appropriate PACC. If a PACC member does not mind being known, he or she can be listed in Telugu Jyothi as a direct contact.

TFAS PACC objective is to facilitate help to a member in distress. That means we need some volunteer professionals -- doctor, lawyer, accountant, etc. member of or accessable to each PACC. Also, we need to keep track of various agencies that provide different kinds of assistance. At this time I would not get into raising any general funds to provide financial help. We will provide publicity in Telugu Jyothi if money contributions are requested in a specific situation.

I hope I convinced some of you to form and participate in a PACC in your area. Please call me or send your name, address, telephone number and your expertise if you can provide a professional service. Also, please indicate if your name can be listed in Telugu Jyothi. Thank you!

Murty P. Bhavaraju
President, TFAS

## మనలో మాట

రెండు ఉగాది పండుగలకు ఒక దీపావళి పండుగకు విందు భోజనాలు సమకూర్చడం జరిగాక, ధైర్యంతో మీ ముందు ఈ మాటలు రాయాలనిపించింది.
"భోజనం బ్రహ్మాండంగా వుందండీ" దగ్గర నుండి,
"అసలు భోజనాలు ఎందుకండీ! అందరం తిని కార్యక్రమం చూడడానికి రావచ్చుగా!"
"నేను వంట సహాయం చేయలేనండీ. అసలు ఆరోజు వస్తానో లేదో!"
"ఈమధ్య పార్టీలకూ, బంధు మిత్రులకూ చేసి చేసి విసుగేస్తోంది. తె.క.స జరిపే పండుగ రోజున్నా వంటపని లేకుండా వుంటాం దనుకున్నానండీ."
"అసలు మీకు తెలియదేమో! "Catering" కు ఇస్తే ఎవ్వరికీ పనుండదు."

ఇలాంటి మాటలు విన్నా నాకు వచ్చే దీపావళికి (6 నెలలున్నా) ఆలోచనలు అప్పుడే మొదలయ్యాయి, ఏమి చెయ్యడమా? అని.
అమెరికాలో ఏ మూల తిన్నా Cater చేసిన భోజనం రుచి సుమారు ఒకే లాగా వుంటుందన్న కొందరి మాటలు నాకు కూడా కొంతవరకు నిజమనిపిస్తోంది, ఈమధ్య కొన్ని చోట్ల తిన్నాక. ఖరీదన్నారా? కనీసం 10 డాలర్లు భోజనానికి, మరొక 5 డాలర్లు ప్రోగ్రాముకు కలిపి 15 డాలర్లు ఒక్కొక్కరికి తప్పదు మరి.

రామరామా, తె.క.స. ప్రోగ్రాములకు 500 మందికి పైన సభ్యులు వస్తున్నారు. అందులో 90 పాళ్ళు మన తెలుగు వంటలను మరీ మరీ పొగుడుతున్నప్పుడు మన సభ్యుల వంటలతో, "Catering" వంటలను పోల్చడం సమంజసం కాదనిపిస్తోంది.

ఎప్పుడు వంట సహాయం అడిగినా "మేము తయారు" అని నాకు ధైర్యం ఇచ్చిన వారి పేర్లు.. ఇదిగో కొన్ని ప్రభ, విజయ, సావిత్రి, నిర్మల, ఉమ, పద్మ, సునంద, గౌరి, శ్రీలత, మాధవి, సుచిత్ర, భారతి, సీత, కల్పన, శైల, లక్ష్మి..... వీరంతా "Ready, Willing and able" అన్నాక, మీరు కూడా కలిస్తే వచ్చే దీపావళికి పసందైన విందు భోజనం తయారు చేద్దాం. కాదంటారా? మీ ఉద్దేశ్యాలు, సలహాలు తెలియజెయ్యండి......

భావరాజు భారతి
TFAS FOOD COORDNATOR
(UNELECTED, UN-OFFICIAL)

---

కొత్తగా వచ్చిన వాళ్ళు కలిస్తే పాతవాళ్ళు కొంచెం రెస్టు తీసుకోవచ్చు. ఎక్కువమంది వస్తున్నప్పుడు ఎక్కువ మంది వంటలకు కావాలిమరి. అందరూ సహాయపడుతారుగా

—— కి. వ.

# అవతలి ఒడ్డు



— జి. నారాయుడు

**ఆకాశం నిండా మేఘాలు. సన్నగా తుంపరలు. చల్లనిగాలి రివ్వున వీస్తూ... ఎముకలు కొరికేస్తోంది. ఒడ్డుల్ని ఒరుసుకుంటూ ప్రవహిస్తోంది నాగావళి. ఏటి అలలు తీరాన్ని తాకి శబ్దం చేస్తున్నాయి. ఒడ్డున పాతిన బలమైన కొయ్యకు ఇనుప తీగెతో కట్టబడిన ఓడ అలలతో పాటు ఒడ్డుకు కొట్టుకుంటోంది.**

తల మీద బర్దలగిడుగు ఒకసారి తీసి తలెత్తి చూసేడు సోములు. కానీ వేళ తెలీలేదు.

"పొద్దుగుంకి పోయుంతాది. నీలాటి రేవు పలపబడిపోయింది" అనుకుంటూ చిరుగుల దట్టి తీసి భుజాలమీదుగా బిగతీసుకున్నాడు. ఆ చిన్న దట్టి చలిని దూరం చేయలేకపోయింది. తుప్పచాటున వుంచిన అగ్గిబెంటుతో బర్దలగిడుక్కి దోపిన పొగాకు చుట్టను ముట్టించి గట్టిగా దమ్ము లాగాడు. తృప్తి తీరక అడ్డ పొగ వేసేడు.

"ఆ బావు ఎప్పుడొత్తాడో ఏటో..." అనుకుంటూ మోకాళ్ళ చుట్టూ చేతులు బిగించి కూర్చున్నాడు.

ఇసుక పర్రల్ని ఆక్రమించుకునే కొత్త నీటిలా చీకటి లోకాన్ని క్రమంగా కమ్ముకుంటోంది. మబ్బుల నీడలు పడి ఆ మసక చీకట్లో ఎర్రని బురదతో ప్రవహిస్తున్న ఏటినీరు నల్లగా కన్పిస్తోంది. ఏటి అలల చప్పుడు... ఎక్కడో వూళ్ళో మోగుతున్న తుడుం, డప్పు వాయిద్యాల చప్పుడుతో కలిసి వింతగా వినిపిస్తోంది. తుప్పల్లో అరుస్తున్న చింత గీరు అరుపు సన్నాయి రాగంలా వినవస్తోంది. ఒక్కో చినుకూ సోములు వేసుకున్న బర్దల గిడుగు మీద పడి టప్... టప్...... మంటూ శబ్దం చేస్తున్నాయి.

"ఇదేం వానో యేటో... తగ్గదూ పడదూ... నిన్నట్నుంచి సంపెత్తంది..." అనుకున్నాడు విసుగ్గా సోములు.

అవతలి ఒడ్డు వేపు చూసేడు. ఎవరూ వచ్చిన జాడ లేదు.

"యీ నీటి మీద ఓడెయ్యడమే కష్టం. అందలోన సీకటి. సావుకారి బావు యిప్పుడుకీ రాపోతే ఎలాగ? నా పీక మీదకి బాగ దాపరించినాడు దారవాత. డబ్బులిత్తానని ఆశపెట్టినాడని సూడ్డం. డబ్బులిత్తే మొన్న అరువు తీసుకున్న ఎదురుకర్రల అప్పు తీరిసేడిమైపోద్దిగదా. మరింక వత్తాడా...? ఉహూ... రాడు" అనుకున్నాడు విసుగ్గా.

యింతలో బురదలో ఎవరో జారి దబ్బున పడ్డ శబ్దం విని అటువేపు చూసేడు.

"వూ... వూ..." అంటూ ఏడుస్తూ కనిపించేడు సోములు చిన్న కొడుకు ఏడేళ్ళ 'తాత'.

"ఒరే నువ్వెందుకురా ఎలిపొచ్చినావీ సీకట్లబడి" అని వాణ్ణి దగ్గరకు తీసుకుని రేవులో వాడి ఒళ్ళంతా కడిగి దట్టితో తుడిచేడు.

"ఒరయ్యా... అమ్మ రమ్మంతంది. వంట సెయ్యడానికి బియ్యం నేవట. బేగిరారా..." అంటూ చెయ్యి పట్టుకు లాగేడు తాత.

"ఒరే, సావుకారి బావు యింకా రానేదు. వచ్చి వరకీ వుండాల. నువ్వెల్లి ఆ సావుకారి కొట్టుదగ్గిర నా నిమ్మన్నానని సెప్పి అడ్డడు బియ్యం, బుడ్డీడు కిరసనాయీ తెచ్చి దీపం పెట్టు" అన్నాడు బువరింపుగా.

"ఆ సావుకారి అరువివ్వడు..." తాత బుంగమూతి అందం చూస్తుంటె ఎవరొ అవతలి ఒడ్డు నుంచి కేకవేసేరు "సోములో" అని.

అటువేపు పరకాయించి చూసి "ఆ సావుకారి బావే అయ్యుంతాడు" అను కున్నాడు. వెంటనే..."ఒరే తాతా, యిద యీతేగ దుంప తినుకోని యిక్కడ కూకో. నాను గబీని ఓడేసుకోని యెల్లి ఆ మనిసిని తీసికొత్తాను" అని ఒక కర్ర పెండలం దుంప తాత చేతిలో పెట్టి ఓడలో దిగేడు.

ఒకసారి ఓడంతా కలయచూసి వెదురుబొద్దులు సరిచేసి ఓడలో చేరిన కొద్దిపాటి నీటిని కుండపెంకుతో బయటకు తోడి కట్టువిప్పి పడవను నీటిమీదికి పోనిచ్చేడు.

గడేస్తూ అవతలి ఒడ్డుకు చేరుకుని చూస్తే ఆ వచ్చిన వ్యక్తి సావుకారి బావు కాదు. నాయుడి బావమరిది.

నాయుడి బావమరిది ఓడలో కూర్చున్నాడు.

"బావూ... సావుకారి బావు అవుపడ్డాడా...? ఎలిపొత్తాను వుండమన్నాడు. యింకా రానేదేటి?" అనడిగేడు సోములు.

"ఆ... సావుకారా...? ఆ ఆ కనబడ్డాడు గానీ వస్తానన్లేదు. యింకేటొస్తాడు... యింతేలయ్యింది. వస్తే నేనొచ్చిన బస్సుకే రావాల. యీ బస్సుకి రాలేదంటే మరి రానట్టే... పద" అన్నాడు నాయుడి బావమరిది.

"నిజమే..." అనుకుంటూ గడ చేతిలోకి తీసుకున్నాడు సోములు.

చీకటి బాగా ముదిరింది. ఏమీ కనిపించడం లేదు. జాగ్రత్తగా గడ వేస్తున్నాడు. ఏటిలో అలల చప్పుడు, గడ నీటిలో పడుతున్న చప్పుడు తప్ప అంతా నిశ్శబ్దంగా వుంది.

ఓడ ఒడ్డుకు చేరుకుంది. యినుప తీగెతో ఓడను కట్టి

"బావూ..." అని తల గోక్కుంటూ నాయుడి బావమరిది వేపు చూసేడు యేమైనా పైసలు యిస్తాడేమోనని.

"సోములో... డబ్బులు మిగల్లేదురా. తరవాతిస్తాన్లే..." అని ముందుకు కదిలి పోయాడు నాయుడి బావమరిది.

సోములుకి కోపం వచ్చింది. కోపంతో పాటు దుఃఖమూ ముంచుకొచ్చింది.

పొద్దుతూరిన్నుండి... పొద్దు గుంకిందాకా పేగులు తెగిపోయినట్టగ ఓడేత్తే ఎవుడూ పైసా యివ్వడు. ఎప్పుడో పయ్యార్రోడొత్తే తప్ప 'గడియ తీరదు, గవ్వరాదు...' ఆ కల్లి కోట కూరాకలోలే నయిం ఓడెక్కితే పొత్తుదుంపలో, జొన్నపొట్టలో, తోటకూరో, జనపకూరో... ఏదో ఒకటిత్తారు. పరకో పావలో పేతల బెడతారు..." అని గొణుక్కుని అంతవరకూ తేగ దుంప నముల్తూ కూర్చున్న కొడుకును వెంటబెట్టుకుని సాయంత్రం దొరికిన కర్ర పెండలం దుంపలు పట్టుకుని వూరివేపు కదిలేడు.

యింటికి చేరుకునేసరికి యిల్లంతా చీకటిగా వుంది.

"యిప్పుడు దాకా రావొద్దా...? నాకా కళ్ళు కనబడవు. ఏటీ సేసుకోనేను. దీపం

ఏరుదాటేదాకా ఓడమల్లన్న, దాటాక బోడిమల్లన్న — అని సామెత. అవసరం వచ్చినప్పుడు బోడిమల్లన్నే మళ్ళీ ఓడ మల్లన్న అవుతాడు. ఏరుదాటిన మనిషి చేసిన పాపానికి ఏరుదాటవలసిన మనిషి బలి అయితే? ఇవతలి ఒడ్డుతో పనిలేని 'అవతలి ఒడ్డు'కు చేరుకుంటే?

ముట్టించడానికి ఎవులూ నేరు. కోడల్దాయి వత్తాది, ఏదో సేత్తాదని అనుకుంతే పెద్దోడు అత్తోరింట్లోన యిల్లరికముండిపోనాడు'' సోములు భార్య గొణుక్కుం టూంది. కళ్ళు కనిపించక ఏ పనీ చేసుకోలేదు ఆమె.

''సర్నే. యిద యీ తేగ దుంపలు యిక్కడ పెడతన్నాను. నాను దుకానం కెల్లి బియ్యం తెత్తాను. ఒరే తాతా కిరసనాలు బుడ్డీ అందుకోమీ...'' అని కొడుకుతో పాటు షావుకారి దుకాణానికి వెళ్ళేడు.

దుకాణం మీద షావుకారి పెదకొడుకున్నాడు.

సోములు బియ్యం యిమ్మని బ్రతిమాలేడు. కనీసం 'బుడ్డీడు కిరసనాని' యిమ్మని ప్రాధేయపడ్డాడు. ససేమిరా అరువివ్వనన్నాడు షావుకారి బిడ్డ.

''రొండు పూటలు ఓడేసి నీ అప్ప తీర్సీనేనా'' అని కూడా అన్నాడు. ఎన్నన్నా ఫలితం లేకపోయింది.

కాళ్ళీడ్చుకుంటూ యింటికి వచ్చాడు సోములు. వస్తూంటే దార్లో అన్నాడు తాత...

''ఒరయ్యా... ఆ సావుకారమ్మ పెందిల నాకూ ఆ బడ్డానోడి కొడుకు సీనుగాడికీ పిలిసి వక్ర బూర్లు యిత్తానని యీదిలోన యిటికిబెడ్డలు గడపల పడీమన్నాది. బెడ్డలన్నీ పెరిగింతరవాత మండకి కసింత బెల్లం రాప్పి తగిలీసిందిరా. నాకు కోపమొచ్చింది. పెద్ద రాయి తీసి యిసిరీసి పారొచ్చినాను'' వాడి ధోరణిలో వాడు చెప్పుకుపోతున్నాడు.

''నువ్వే నయింరా నాకంట...'' అనుకున్నాడు సోములు.

యింటికి వచ్చి పొయ్యి రాజేసి దాకలో నీరుపోసి అందులో క్ర పెండలం



దుంపలేసి పొయ్యిమీద పెట్టి ''ఒరే తాతా... అగ్గి గేసుకోని కూకోమీ, నానలాగ ఎల్లొత్తాను'' అని చెప్పి కల్లు పాకవేపు దారితీసేడు.

నాటుసారా అమ్మే 'అప్పడు' మాత్రం డబ్బులు అడక్కుండానే ఒక గళాసు యిచ్చాడు. ఆయన ఎప్పుడు ఓడెక్కినా సోములు డబ్బులడగడు, అదీ మొగమాటం.

కల్లు పాక నుండి బయటపడ్డ సోములు మైకం తలకెక్కేకొద్దీ కేకలు పెంచేడు. ఆరోజు డబ్బులివ్వకుండా ఓడెక్కిన అందర్నీ తిట్టేడు. అరువివ్వని సావుకారి కొడుకునీ తిట్టేడు.

యింటికి వచ్చేసరికి తేగ దుంపలు వుడికి వున్నాయి. ముగ్గురూ ఆ పొయ్యి మంట వెలుతురులోనే తేగలు తిన్నారు... అదే రాత్రి భోజనంగా భావించి. కుక్కి మంచంలో నడుము వాలుస్తూ అనుకున్నాడు సోములు.

''రేపట్నుంచి ఎవులొచ్చినా సరే పైసలివ్వకుంట ఓడల కాలుపెట్టనిత్తానా... ఎవుడైనా ఎక్కువ నేదు.''

యిలా అనుకోవడం ఏ వందోసారో.అయినా అప్పుడే ఆ నిర్ణయం తీసుకున్నట్టు తృప్తిగా నిద్రలోకి జారిపోయాడు.

పక్కింటి బడ్డానోడి కోడి కూతకు మెలకువ వచ్చి కళ్ళు తెరిచి చూసేడు సోములు. వెలుగింకా కమ్ముకోలేదు. చిరుచీకట్లు యింకా తొలగిపోలేదు. కుక్కి మంచంలో కూర్చునే కొంచెం సేపు కునికి రెండోసారి కూసిన కోడి కూతకు వులిక్కిపడి చూసేడు.

తెలతెలవారుతోంది. సాక్రలాముడు ఆవుకు పాలు తీస్తుంటే 'సుయ్... సూయ్' మంటూ వస్తున్న ఆ శబ్దాన్ని అనుకరిస్తూ ఆడుతున్నాడు వాడి కొడుకు దిసమొలతో. బడ్డానోడు భుజాన కావిడేసుకుని గొడ్డలి ఒకవేపు, గంజి తపేలా మరోవేపు పెట్టుకుని క్రల కోసం కొండకు బయల్దేరిపోతున్నాడు.

''ఓర్నాయిన. బడ్డానోడు అప్పిడే బైలెల్లి పోనాడు. కూరాకలోలు ఏటత్తల సూత్తారు గావాల'' అనుకుని మంచం దిగి భార్యతో చెప్పి ఏటివేపు కదిలిపోయేడు వేగంగా.

ఓడ రేవుకు చేరుకున్న సోములు ఒడ్డున తక్కున ఆగిపోయాడు. బొమ్మలా నిలబడిపోయేడు. తీగకు కట్టిన ఓడ వెదురుబొద్దులు లేకుండా బోసిగా పందులకు కుడితిపెట్టే దోనెలా వుంది. వెదురు బొద్దులు చిందర వందరగా ముక్కలుగా పడి వున్నాయి. అది చూసిన సోములు హృదయం వరద వచ్చిపడ్డ నాగావళి లాగా అయ్యింది. కోపం కెరటాలేసింది. ఉదయ కిరణాలు పడి మరింత ఎర్రగా మారిన నాగావళి బురద నీరు లాగా ఎరుపెక్కాయి సోములు కళ్ళు.

అవతలి ఒడ్డున కళ్ళికోట కూరాకలోళ్ళు కూరల గంపల్తో, కావుళ్ళతో నిలబడి ''సోములో...'' అని పిలుస్తున్నారు. కొందరు తెప్పల మీద యీదుతూ వస్తున్నారు. సోములు వారి కేకలు వినే స్థితిలో లేదు.

''ఏ నంజికొడుకు సేసినాడీ పని. నిన్నగాక మొన్న యాభై రూపాయలకి అరువు తెచ్చినానీ బొద్దులు. ఒక్క క్ర మిగలకుంట ఏనాకొడుకిలగ నరికీసినాడు. నాక్కనబడ్డాడు గాదు ముక్కలు ముక్కలు సేసి నరికిద్దును. యీ యేటొడ్డునే ఆడి కాష్టం పేర్సిద్దును. దొంగ నంజికొడుకు. నా కడుపు కొట్టినోడి కడుపు మసైపోదా, నా ఓడ పాడుసేసినోడి సేతులిరిగిపోనా, ఆడి బతుకు బుగ్గైపోదా...'' అంటూ బండబూతులు తిడుతున్నాడు. తిడుతూనే ముక్కలై పడివున్న వెదురు క్రల్ని ఒక దగ్గరికి చేరుస్తున్నాడు.

సోములు వేస్తున్న కేకలకూ తిడుతున్న తిట్లకూపక్కనే నీలాటి రేవులో ఆడోళ్ళంతా వింతగా చూస్తున్నారు. కొందరైతే అక్కడికే వచ్చేరు. వచ్చిన వాళ్ళంతా మనిషికో మాట అన్నారు.

''ఏ గండడు యిలగ సేసినాడు ఆడి బతుకు బండలైపోను...' అంటూ శాపనార్థాలు పెట్టిందో ముసల్ది. వచ్చిన వాళ్ళంతా సోములుకి సానుభూతి చూపించేరు.

అప్పుడొచ్చేడు షావుకారి. ఏటి ఒడ్డునే వున్న తన పొలం చూడ్డానికి పెద్ద కస్తవా బొరిగి భుజాన వేసుకుని.

ఆ వూరి ప్రెసిడెంటుకి కుడి భుజం షావుకారి. షావుకారి ఆ వూరు వచ్చిన మొదట్లో పిండొడేలూ చిట్టి గారెలూ అమ్ముకునేవాడట. యిప్పుడు ఆ వూరినే కొనగల భాగ్యవంతుడయ్యాడు. ఏటిపక్క పొలంలో కొంత వల్లకాట్లోంచి, ఏటి బాడవలోంచీ కలుపుకున్నదే అంటారు ఆ వూరి ప్రజలు. అలాంటి షావుకారి వస్తూనే...

"ఒరె... ఒరె... ఆపురా నీ తిట్లు. ఎందుకలగ పేల్తన్నావురా..." అన్నాడు.

సోములు షావుకార్ని ఆశ్చర్యంగా చూసి అన్నాడు వినయంగా... "అదేటి బావూ... తవరెప్పుడెలిపొచ్చినారు? మరి మీరు రారని ఆ నాయుడుబావు బామ్మర్ది గారు సెప్పినారు."

అది వింటూనే షావుకారి రంయ్ మంటూ లేచిపోయేడు...

"ఆ కల్లికోటోలు తెప్పల మీద తీసికిరాపోతే రాత్రికాడ నానేటైపోవాల్రా...ఎవుడో సెప్తే నువ్వెలిపోనావు అవున్రా. నేను రానని సెప్తాడాడు. ఆడు సెప్తే నువ్వెలిపోడ మేనేటి! ముసిలోడా ఎందుకురా వణికిపోతన్నావంతే... ఆకుదీతకి ఎగమెడ్డీడానికి అన్నాడట అలగుందిరా..."

"అదేటి బావూ... అలగంతనేటీ..."

"మరెలగనమంతావురా. అయినా నువ్వలగెందుకు సేసినావో నాకు తెలుస్రా... ఆలకీ... మాకూ పార్టీ అయితే మామూ మామూ తేల్చుకుంటాం మద్దిని నీయిదేట్రా..."

"బావూ... నా కదేటీ తెలీదు. తవరు రారనుకున్నాను అంతేగానీ ఆ సంగతులన్నీ నానెరగను"

"ఒరె నువ్వెరగవురా... 'ఏమెరగని ఏసగింజని-నుత్తమైన పత్తిగింజని'. నీకు కళ్ళు నెత్తిమీదికొచ్చినాయిరా. యీ వూర్లో ఎవులైనా నా ఒడే ఎక్కాల నేకపోతే గతి లేదని నీకు దీమా. అందుకే నువ్వలగ నీలుగుతున్నావు. నీ నీలుగుడంతా దేన్నిసూసి ఆ ఒడని సూసి, అంతే గదరా. అందుకేన్రా నీ ఒడ అలగయ్యింది. సంతోసించు రోరే... ఒడంతా పాడైపోనేదు. జాగర్త. మరెప్పుడలగ నీలక్కు..."

సోములుకి అర్థమైంది. అది సావుకారిపనే అని. సోములుకి ఒళ్ళు మండింది.

"ఏటిసేత్తావు బావూ. బొద్దులు నరికించేసినావు. రేపు ఒడ ముక్కల్సేయించెత్త నంతావు. అంతేనా. సేసీ బావూ...

"పొద్దుతూరిన్నుండి యీ ఏట్లబడి గింజుకుంతే మీలాంటోలిచ్చిన పైసలు నా సుట్టముక్కలకే సాలవు. పెద్దోదువు. పెద్దరికం నిలబెట్టుకో. పెద్ద పెద్ద మాట్లాడీకు."

"ఒరే ఏటి పేల్తన్నావురా... దొంగలం..."బూతులు తిడుతూ మీదికొచ్చేడు షావుకారి. సోములు నిగ్రహించుకోలేకపోయాడు. తానూ ఒకడుగు ముందుకేసేడు.

"ఎవులు దొంగనంజికొడుకులో యీవూరోలందరికీ తెలుసును. వడ్డీలకి అప్పలిచ్చి యిదిగీ బూవులు నాక్కుని ఆ రైతుల్ని బికారోల్ని సేస్సినావుగావా! సరక సరుకు పావలాకీ, పావలా నస్తవ రూపాయికీ అమ్మి పిండొడేల జంగిడి తోటి యీ వూరొచ్చినోడివి సెసిరెంటు బావుతోటి సమానమైపోనావుగావా! మరి నువ్వు దొంగ నంజికొడుకువా. నానా...?

పెద్దేరు వచ్చినపుడల్లా నన్ను ఒడెయ్యకుంట సేస్సి వుప్పకీ, కిరసనాయికీ రేటు పెంచీసి లాబాల మీద లాబాలు లాగీసి పెద్దోదువైపోనావుగావా! ఎవులు బావూ దొంగనంజికొడుకులు"

ఏమీ తగ్గకుండా మాటకు మాట సమాధానమిచ్చేడు సోములు. సోములలా మాట్లాడ్డం భరించలేకపోయాడు షావుకారి. "ఒరే నీ... య......" అంటూ మహా కోపంతో కస్తవా బొరిగి ఎత్తేడు. అంతే కోపంతో షావుకారి ఎత్తిన బొరిగిని మధ్యలోనే లాక్కుని విసిరిపారేశాడు సోములు.

అప్పటికే నీలాటి రేవుకు వచ్చిన ఆడా, మగా, అంతా చేరుకున్నారక్కడికి.

ప్రక్క పొలంలోకి వచ్చిన ప్రెసిడెంటూ వచ్చేడు. పొలాల్లో పనులు చేసుకుంటున్న వారు పనులాపి చూడసాగేరు.

"ఒరే సోంగే... నీకు కళ్ళు నెత్తిమీదికొచ్చాయేట్రా. పెద్దా సిన్నా సూడకుంట సెయ్యెత్తీడిమేనేటి! ఎల్లు..." సోముల్ని ప్రక్కకు నెట్టేడు ప్రెసిడెంటు.

"ఏటి బావూ నాన్సేసిన నేరము. యీసావుకారి నా ఒడ తాన్తీను సేస్సి తిరిగి నా మీదే బిగురుతాడా"

"ఒరే... నువ్వెవల్దన్ను సూసుకోని ఎగురుతన్నావో తెలుస్రా... సూస్తాను సూస్తాను" పంజా విసరడానికి ఒడుపు కుదరని పులిలా గుర్రుపెట్టేడు షావుకారి.

"నువ్వేటి సూత్తావు నా సంగతి, గోసికింక దిగనేటి? నా బూవులు నాక్కుంతావా పుట్టల్నాక్కుంతావా, యిదిగిదిగో సావుకారీ యిక్కడందరూ సూసినారు. సెసిరెంటు బావూ తమరూ యిన్నారు. నా ఒడకి ఎదురు బొద్దులివ్వకపోతే... అప్పుడు నాను సూత్తాను" సోములు తెగించి మాట్లాడేడు యేమైతే అదయ్యిందని.

"ఒరే నువ్వెళ్ళా... తగునెందుకు. సెప్తుంతె యినబడదురా...? షావుకారిగారూ మీరు పదండి" యిద్దర్నీ విడదీసి సర్ది చెప్పబోయేడు ప్రెసిడెంటు.

"మీరుండండి ప్రెసిడెంటుగారూ. ఆడి నులుపేటో అదీ సూత్తాను... మహ బిగురుతన్నాడు..." ఆవేశంతో వూగిపోతున్నాడు షావుకారి.

సరిగ్గా అప్పుడొచ్చేడు షావుకారి పెద్ద కొడుకు నీలాటిరేవు నుంచి. పొలం గట్ల మీదుగా పరుగులు తీస్తూ... ఆయాసపడుతూ... వస్తూనే అన్నాడు.

"నాన్నా... నాన్నా... మానిక్యంకి నొప్పులొచ్చాయి. చాల బాధ పడిపోతంది. కడుపుల బిడ్డ అడ్డం తిరిగి పోయిందట. గుంపదేవు బావు పట్నం తీసికెల్లకపోతే ప్రమాదమంటన్నాడు."

"ఆ..." ఆశ్చర్యంగానూ... రవంత భయంగానూ చూసేడు ప్రెసిడెంటు వేపు 'యిప్పుడెలాగా' అన్నట్టు.

"పదండి ముందు. ఏం చెయ్యాలో అక్కడాలోచిద్దాం"

అందరూ కదిలిపోయేరు సోములు తప్ప.

* * *

రామ్మందిరం స్తంభాలనానుకుని ప్రెసిడెంటూ, పెద్దలూ కూర్చున్నారు. రామ్మందిరం ఎదురుగా షావుకారిల్లు. ఎత్తరుగు మీద షావుకారి తలపట్టుకుని కూర్చున్నాడు. ఓడ సోములు చేతులు కట్టుకుని కాలి బొటన వేలితో నేలరాస్తూ మౌనంగా నిలుచున్నాడు.

"ఒరే సోములూ నువ్వలగ మంకుపట్టు పట్టీకు. బతిమాల్తుంతే మరీ బిరుసెక్కి పోతన్నావేట్రా" అన్నాడు ప్రెసిడెంటు.

"సోముల్దద్దా సావుకారి ఏదో అనీసినా ఆ బావుతోటి నీకేల. పాపం ఆడకూతురు ఆ మానిక్కెమ్మ గండం గట్టెక్కించెత్తు... ఎల్తు" అన్నాడొకడు చుట్ట వెలిగించు కుంటూ జనం లోంచి.

"సోములో... నువ్వు ఒడెయ్యక తప్పదురా" అన్నాడు షావుకారి.

సోములు ప్రెసిడెంటుని చూసేడు. షావుకార్ని చూసేడు. చూసి "బావూ... ఏ మొకం పెట్టుకుని యీ మాటంతన్నారు. యీ సావుకారీ..."

"ఒరే... యిప్పుడు నువ్వలగంతే ఎలాగరా... కోపంలోన ఏదో అనుంతే... దానికింతిదైపోతానేటీ..." అనునయించసాగేడు ప్రెసిడెంటు.

"కాదున్నాడు బావూ సావుకారి సేసినపని కోస్మాత్తే ఎవులిమీద పడిపోతే ఎవులు పల్లకుంతారు...?"

> కవిత్వం ఒక కత్తిపీట లాంటిది. చర్విత చర్వణ, అనుకరణతో కవిత్వం వాడుకతో మొద్దుబారిన కత్తిపీటలా పనికిరానిదై పో తుంది. కత్తిపీటనువాడి చెయ్యడానికి సానపురాయి కావాలి కదా! అది ఆంగ్లం, ఫ్రెంచి, స్పానిష్, రష్యన్ ... యెక్కడ నించి రానీ ఆ ప్రభావంతో కత్తిపీట వాడియైనట్లు కవిత్వం కొత్త పదును సంతరించుకుంటే తప్పేం వుంది?
>
> — బలివాడ కాంతారావు

"నిజమేన్రా... ఐతిప్పుడేటి? అదేదో సామిజెప్పినట్టు ఆ పిల్లని సంపెత్తామేట్రా..." అన్నాడో ముసలాడు.

ఆ మాటతో సోములు కొంచెం మెత్తబడ్డాడు. యిదంతా చూసిన షావుకారి పెద్ద కొడుకు దగ్గరగా వచ్చి అన్నాడు...

"సోములో... మా నాన్నవల్ల జరిగింది తప్పే... కాదన్ను. ఆ తప్పకి మా మానిక్యంని బలిసేసీనొద్దు... నీకు దండమెడతాను. నాయిన్నాయిన నీకు దరమ్మొం తాది ఒడెయ్యిమీ. నీకు అరువివ్వలేదని మనసుల పెట్టుకోకు"

రెండు చేతులు పట్టుకుని బ్రతిమాలేడు. అతనివేపు జాలిగా చూసి అనుకుందో ముసల్ది "పెల్తైఏడాదే అయ్యింది పాపం. మానిక్యెం ఏటౌతాదో."

అంతవరకూ బింకంగా సోములు ముందుకు రావడానికి యిష్టపడని షావుకారి ఏమనుకున్నాడో యేమోగాని అరుగు దిగి ముందుకు వచ్చి "సోములో... ఏదో అయ్యింది. మరిసిపో... యిద యీ వంద తీసుకోని ఒడ బాగుసెయ్యి" అని వంద కాగితం జేబులోంచి తీసేడు.

"ఒద్దు బావూ. డబ్బులొద్దుగానీ... ఎరకల సత్తిం దగ్గిర ఎదురు బొద్దులుం తాయి. రెండు బొద్దులు పంపించండి. డబ్బులు మీ దగ్గిరే వుంచండి..." అని చెప్పి అప్పుడనుకున్నాడు మనసులో.

"సర్నే ఆ సావుకారి సేసిన ఎదవ పనికి కడుపులోన పిల్లని సంపీడిం దరమ్మొకాదు. సావుకారికీ నాకూ మద్దిని యేదైనా వుంతే అది మాం తేల్చుకోవాల... మానిక్కెమ్మకి అన్యాయం సెయ్‌గూడదు..."

యిలా అనుకుని "బొద్దులు బేగి పంపించండి" అని అక్కడ నుండి కదిలిపోయేడు సోములు.

* * *

రేవులో దిగిన సోములు ఒడలోని నీటిని కుండ పెంకుతో తోడుతూ అనుకున్నాడు బాధగా.

"యీ వూరికీ బాధలు తప్పవుగావాల. పెద్ద బావులున్నారంతే ఆల తంటాలు,

తగువులు ఆలవేగాని వూరు మంచిసెడ్డలు అసలు పట్టించుకోరు. ఎలక్షన్లొత్తే సార్టీల్తోటి, పంతాల్తోటి పీకలు తెగ్గోసుకోడానికి తయారైపోతారుగాని వూరికి రోడ్డుండాల, కరంటుండాల, ఏటి మీద బిర్జీ వుండాల అని ఆలోసించరు."

"ఓ గుంప సోమన్న తండ్రీ యీవూరిని రచ్చించు. యీవూరి పెద్ద మనుసులకి బుద్దొచ్చినట్టగ సేసి వూరు బాగుపడి నట్టగ సెయ్యి తండ్రీ" అని రేవుకెదురుగా వున్న గుంప సోమేశ్వరుడి గుడివేపు తిరిగి రెండు చేతులెత్తి దండం పెట్టేడు. దండం పెట్టే "యింకా ఎదురు బొద్దులు రానేదేటి" అని ఒడ్డెక్కేడు.

షావుకారి రైతు అప్పలసోమి పరుగులాంటి నడకతో వచ్చేడు. వచ్చి అన్నాడు.

"దర్దా ఎరకల సత్తిగాడి దగ్గిర ఎదురు బొద్దులు నేవట. ఏటి సేత్తాం... అవతల మానిక్కెమమ్మని సవ్వార్ల తీసికొత్తన్నారు."

"యిప్పడెలాగైతే బొద్దుల్నేకపోతే... సూసినావా అందుకే అంతారు ఎవులు తీసిన గుమ్మిల ఆలే పడతారని" మరేటి సేత్తాం. యీ ఎదురు ముక్కల్నే బొద్దులు కదుదుంగాని... రా..." అంటూ వెదురు ముక్కల్ని ఒడకు బొద్దులుగా కట్టే ప్రయత్నంలో పడిపోయేదు సోములు.

మాణిక్యంను సవ్వారిలో తీసుకొచ్చి ఒడ్డున దించారు. షావుకారీ... షావుకారి పెద్దకొడుకూ చిన్నపిల్లల్లా ఏడుస్తున్నారు. ఆడాళ్ళ విషయం చెప్పనక్కర్లేదు. ప్రెసిడెంటు అందర్నీ సముదాయిస్తున్నాడు. అలా సముదాయిస్తూనే రేవులోకి చూస్తూ "సోములో అయ్యిందా" అంటూ తొందర చేస్తున్నాడు.

"ఆ. ఆ... అయిపోయింది బావూ" అని ఒడలో దిగి "పూటాం సరిపోయింది" అని తృప్తిగా నిట్టూర్చి "ఆ. తీసికిరండి బావు" అంటూ కేకవేసేడు.

వున్నట్టుండి టప టప చినుకులతో వాన మొదలైంది.

"యిదొకటి సాదు వాన. యిప్పడే పడాలా" అంటూ గడ చేతిలోకి తీసుకున్నాడు.

"అందుకే అన్నారు మేగమా-రోగమా అని" ఓ ముసలాడు గొణుక్కున్నాడు వర్షంలో తడుస్తూ... పైకి చూసి.

ఆ కురుస్తున్న వర్షంలో ఏడ్పుల రొద మరింత ఎక్కువయింది.

"ఏటలగ ఏడుత్తారు. తీసికిరాకుంట" అనుకుంటూ సోములు ఒడ్డెక్కేడు.

ఏడ్పుల ఘోష వుధృతమైంది.

వర్షం - బురద - జనాల తొక్కిడి.

"మాణిక్యం చచ్చిపోయింది" అన్నారు.

వరదలా జనం. జనంలా వరద.

సోములు యిసుకమేట తగిలి నిలిచిపోయిన ఒడలా నిశ్చలంగా నిలిచిపోయేడు.

సోములు కొడుకు తాత వచ్చి తండ్రి చేయి పట్టుకుని లాగుతూ అడిగేడు.

"ఒరయ్యా! సచ్చిపోడమంతే ఏట్రా..."

అది వినబడని సోములు అనుకున్నాడు

"అమ్మా మానిక్కెమమ్మా! ఒడ నేకుంటే అవతలొడ్డుకి ఎలిపోనావా తల్లీ"

అతని కళ్ళ మండీ రెండు కన్నీటి బొట్లు జారి బురదలోపడి ఇంకిపోయాయి.




రచయిత బెలూన్‌లా యెప్పుడు పొంగిపోతాడు? పాఠకులు పైపైకి పొగడ్తలతో యెత్తిన్నాడు, రచయిత పాపులారిటీ కోసం ప్రాకులాడిన్నాడు, రాయడం ఒక వృత్తిగా పెట్టుకుని ఆర్జనేధ్యేయంగా తీసుకున్ననాడు - యిలా మరికొన్ని కారణాల వలన బెలూనులా పొంగిపోతాడు. అలాంటప్పుడే ఒక విమర్శకుని సూది మొన ఆ బెలూనికి తగలాలి. అప్పటికి గానీ మళ్లీ రచయిత కాలేదు. ఆ సద్విమర్శకునికి అందకుండా పైకి యెగిరిపోయిన 'బెలూన్' యిక పాఠకులకు దక్కదు.

— బలివాడ కాంతారావు

గతుకులు - 8వ పేజీ తరువాయి

వాళ్ళు. ఆలకి సేన కష్టాలొచ్చి పడిపోనాయి. ఎందరో ఆలూర్లో ఆకలికి బరాయించలేక బలిమిన సచ్చిపోనారు. ఉరి తీసుకున్నారు. విషం తాగేవారు. మలమల మాడి సచ్చిపోనారు. అలాటప్పుడు అల్లుడు కూతురూ 'ఏ గంగలో కలిస్తే కలవనీ' అని ఎలా వదిలేస్తామని కమ్మెలు బేసరీలు అమ్మి చిన్న కొట్టు ఎట్టుకోమని డబ్బిచ్చినారు. గోరు సుట్టుమీద రోకలిపోటులా ఒకదానిమీదొకటి పడుతుంటే ఏ మనుషులు మాత్రం ఎత్తురుతారు. ఏ బతుకులు మాత్రం బాగుపడతాయి? రెండెకరాల పొలం మీద అంతమందీ ఆదారమున్నా. ఎట్నుంచీ పైసా వచ్చిన రాబడీ లేదు. ఏ పూట కష్టపడితే అది ఆ పూటకే!

అప్పడు కాలు కాలిన పిల్లిలా ఊరంతా తిరిగేసినాడు. ఆ రోజు అప్పడింట్లో పొయ్యిలో పిల్లి పడుకుంది.

సాయంత్రానికి గౌరిగాడు ఒక్కడూ ఎడ్లు బండి తోలుకొని వచ్చాడు.

"ఏమయింది" వరాలు పరుగునవచ్చి అడిగింది.

"బిడ్డ అడ్డం తిరిగిందట. ఆపరేషను సేసి బిడ్డను తియ్యాలట. పెద్ద డాకటేర్లు వున్నారు. తల్లికి ప్రమాదం కాదులే అన్నారు. పీజులకి మందులకి ఓ అయిదొందలు అందాకొట్టమన్నారు" గౌరిగాడు విషయం చెప్పాడు.

వరాలు ఏడుస్తూ ఇంట్లోకి పోయింది. అప్పడు నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

"ఏటి ఆలోసిత్తావు? సీకటపడతన్నది డబ్బులు సూడు. ఇద్దరం పట్నమెల్లి ఆ డబ్బులు కడితేగానీ ఆపరేషను చేసేటట్టుగా లేరు...ఇదిగో అదిగో అంతారు. కాలయాపన సేత్తారు. అది కదుపు నొప్పితో సచ్చిపోతుంటే మత్తు ఇంజీసను ఇచ్చారులే" మళ్ళీ అన్నాడు గౌరిగాడు.

అప్పడికి ఏడుపొచ్చేసింది. ఆపుకోలేకపోయాడు. ఏడ్చేస్తుంటే "ఆడదానిలా ఏనికా ఏడుపు...ఏదో సూడు" అంటున్నాడే గానీ గౌరిగాడికి కూడా అప్పడిని చూసి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

'రైతులకి రుణాల మాఫీ' సాయంత్రం రేడియోలో వస్తుంటే అది విని అంత ఏడుపులోనూ అప్పడికి నవ్వొచ్చింది. రుణాలే మన దాక రానీరు. తీసుకుంటే కదా మాఫీ! ఆ పెద్ద రైతులే...పలుకుబడున్నోళ్ళే అన్నీ వుపయోగించుకుంటారు. ఆళ్ళకే బేంకోళ్ళు అప్పలిత్తారు. వారయితే తీరుత్తారని నమ్మకమట. తామయితే తినేసి ఏరిగేస్తారని భయమట. హు...నిట్టూర్చాడు. ఎకరాసకరా భూమిగలోల్లంతా ఏకమయ్యారు కాని అప్పడ్ని ఆదుకోలేకపోయారు.

ఇదే అదననేమో అప్పుకెల్తే లేదని ఇప్పుడు ఇంటికొచ్చి కృష్ణమూర్తి, మాజీ కరణం మరికొందరు అన్నారు "అరే...అప్పడూ నీ పొలం ఈ ఏడాది పంట ఎంతయితే అంత...లాభమొచ్చినా, నష్టమొచ్చినా నాదే వెయ్యి...వెయ్యి రూపాయిలిస్తాను. ఇచ్చే..."

ఆ మాటలకు భూమి తన చుట్టూ తాను తిరగడం మానేసింది. కాని అప్పడి తల అంతకు రెట్టింపు వేగంతో తిరిగిపోసాగింది. వరాలు ఆలోచనతో చిట్లిపోతున్నాయి. అంతకన్నా గత్యంతరం లేదని అనిపిస్తోంది. కాని ఒక ఆలోచన అప్పడికి అడ్డుపడుతోంది. అదే రైతులందరితోను తనన్న మాట. మనం కష్టపడ్డ పంటకు మనమే ధరెట్టుకోవాలి. అలా సెయ్యాలంటే అందరూ ఒక్కటిగా వుండి ఒకే రేటుకి అమ్మాల మరి...ఇపుడు తనే మాట తప్పతున్నాడు...

"ఏటి ఆలోసిత్తన్నావు" తోటి రైతులడిగారు.

"ఎవడి కష్టాలకీ అవసరాలకీ వాడే ఒకడికి తెలీకుండా మరొకడు అమ్మేస్తూనే వున్నారు" అన్న సంగతి వారి వారి అంతరాత్మలకి తెలుసు.

"ఒప్పకొని వెయ్యి తీసుకో" సాటి రైతులు మళ్ళీ అన్నారు.

సరే అన్నట్టుగా తలూపాడు అప్పడు. వెంటనే చేతిలో వెయ్యి రూపాయిలు పడ్డాయి. "సంవత్సరమంతా ఎలా గడపాలి?" అన్న తలంపుని లోపలే గొయ్యి తవ్వి పాతేస్తూ "పద" అన్నాడు గౌరిగాడితో. ఆ చీకట్లో ఎడ్ల బండి కదిలింది. ఊరు దాటింది. చిమ్మచీకటయినా బండి వెళ్తూనే వుంది...ఆ చీకటి బతుకు చీకటి కంటే చిక్కనిదేం కాదు. అప్పడప్పడూ బండిని కుదిపేస్తున్న గతుకులు. తమని జీవితంలో కుదిపేసిన కష్టాల కంటే పెద్దవేం కావు. అందుకే అవేవీ పట్టించుకోకుండా బండెళ్ళిపోతున్నది.

వ్యంగ్యవ్యాస —————— సినిమారివ్యూ

తెలుగు వార పత్రికలో ధారావాహికంగా వెలువడి తెలుగు పాఠకుల్ని వెర్రెత్తించిన చిత్రనవలామణిగారి నవలే ఈ చిత్రానికి ఆధారం.

వాస్తవానికి దగ్గరగా వున్న తెలుగు నవల సినిమాకు పనికిరాదు కాబట్టి, దాన్కి కొన్ని మార్పులు చేసి దర్శింగాలమా చక్కని చిత్రంగా రూపొందించారు.

మూడు రోజులపాటు తెలుగు ప్రేక్షకుల్ని అలరించగల మహత్తర చిత్రమిది (నాల్గోరోజున మరొక తెలుగు సినిమా తప్పక విడుదలవుతుంది కాబట్టి!)

## పిప్పళ్ల సూర్యప్రకాశరావు

కన్నడ, మళయాళ చిత్రాలకు బంగారు పతకాలు వస్తుందే మన కెందుకు రావడంలేదో ఈ చిత్రం తప్పక నిరూపిస్తుంది.

నిజం చెప్పాలంటే నటనారావు గారి నటనే ఈ చిత్రానికి ప్రాణం. ముఖ్యంగా కొన్ని ఘట్టాలలో ఈయన చూపిన నటన అనితరసాధ్యం. నైట్‌క్లబ్ డాన్స్‌ల్లోను. రేప్‌సీన్లోను, మల్లయుద్ధంలోనూ ఈయన చూపిన నటన అందరి ప్రశంసలందుకుంటుంది.

ఇద్దరు చిన్నసైజు హీరోయిన్లతో తెగతిరిగి పదోరీల్లో "సారీ జరిగిపోయిందేదో జరిగిపోయింది. నన్ను మర్చిపోండి" అని అసలు హీరోయిన్‌ని పెళ్ళిచేసుకోవడం ఉద్యోగం వచ్చిన వెంటనే అన్నమీద చేయి చేసుకుని తల్లిదండ్రుల్ని బయటకు నెట్టడంలో ఆయన నటనాకౌశలానికి గీటురాయి వంటివి.

ఇంత సీరియస్‌మైన ఘుటిష్ఫత్రాన్ని ఎన్నుకున్నందుకు నిర్మాతలను ఎంతైనా అభినందించాలి.

హీరోయిన్ "నల్లశ్రీ" రస అంగచందాలతో తెలుగు ప్రేక్షకులకు మనోవికారం కలగచేస్తారు. తడిచీరలో ఈమె అవయవసొంపులన్నీ తెలుగు ప్రేక్షకులకు చూపిన కెమేరామెన్ పనితనం అందరూ మెచ్చుకో దగ్గది.

ముఖ్యంగా హీరోహీరోయిన్లను లాంగ్‌షాట్‌లోనే చూపించి ప్రేక్షకుల్ని బ్రతికించినందుకు ఛాయాగ్రహకునకు ప్రేక్షకులు సర్వదా ఋణపడి వుంటారు! ఇంగ్లీషు సినిమాలోని కొన్ని వాస్తవిక దృశ్యాలను ఎవరికీ తెలియకుండా అతికించిన ఈయన పనితనానికి తెలుగు వారందరూ గర్వించాలి.

మాటలు ముత్యాల మూటలు. నేలలో జోగే వాళ్ళకు, బెంచీలో గుర్రుపెట్టేవాళ్ళకు, కుర్చీలో తునికిపాట్లు పడేవాళ్ళకు తలకొక విధంగా అర్థం వచ్చేటట్టు రాసిన రచయితకు ఈ సంవత్సరం 'జ్ఞానపీఠ్' అవార్డు రాకపోతే ఆంధ్రులకు అన్యాయం జరిగిందనే చెప్పాలి',

ఒక్కొక్క పాట విస్కీబాటిల్‌కంటే ఎక్కువగానే కైపెక్కిస్తుంది. పల్లెటూరివాళ్ళు కూడా ఈ పాటల్లోని బూతు మాటలు విని తలలు వంచుకోవాలి!

దర్శకునిప్రతిభ ప్రతిఫ్రేములోనూ కనపడుతుంది. ముఖ్యంగా చిత్రాన్ని వాస్తవికతకు దగ్గరగా చిత్రీకరించిన తీరు ఈయన్ను నేటి ప్రముఖ దర్శకుల జాబితాలో చేరుస్తుంది. మచ్చుకు కొన్ని సహజమైన ఘట్టాలు :

పదిమంది పిస్టల్స్‌తోను, వందమంది కర్రలతోనూ వచ్చినా నిరాయుధుడైన హీరో చెమటపట్టకుండా, మేకప్ చెరక్కుండా చితక్కొట్టడం; కూలి చేసుకుంటూ, పదిమంది పిల్లల్తో రోగిష్టితల్లితో హీరో అన్న తమ్ముణ్ణి అమెరికా పంపడం, ఒకే యూనివర్సిటీలో ఒకేకోర్సు చదువుతున్న హీరో హీరోయిన్లు యిద్దరికీ యూనివర్సిటీ ఫస్టు రావడం; మర్నాడే రాజభవనం లాంటి ఇంటిలోనుంచి చెంచుమూడు కార్లలో ఉద్యోగమిప్పించడం యిత్యాదివి కోకొల్లలు.

చిత్రంలోని ప్రత్యేక ఆకర్షణ నృత్యాలు. తక్కువ బట్టను ఒంటికి ఎలా చుట్టుకోవాలో యింపుగా చూపెడ్తారు డ్యాన్సర్లు మనకు.

నృత్యాలను పప్పిగంటుర్రావు మనోరంజకంగా చిత్రీకరించారు. శాస్త్రీయ నాట్యాచార్యు లెవ్వరయినా చూస్తే ఆత్మహత్యకు పాల్పడక తప్పదు.

చిత్రంలోని పాటలు పలుగురినోటా పదికాలాలపాటు నానగలవు. సంగీతసారధి కాపీర్రావు. హిట్టయిన హిందీసినిమా పాటలకు మధ్యలో ఇంగ్లీషుసంగీతాన్ని చొప్పించి, తెలుగుపాటలను అరవపాటలుగా పాడించిన దిట్ట. ముఖ్యంగా ఈయన హీరోయిన్‌చేత స్వయంగా పాడించిన త్యాగరాయకృతి వింటే ఆయనఆత్మ నిత్యం స్వర్గంలో క్షోభిస్తూ వుంటుంది.

చిత్రానికి హాస్యం హైలెట్. కుక్క అరపులు, నక్క కూతలు హాస్యమంటే అసహ్యం పుట్టిస్తాడు బొజ్జిబాబు ఈ చిత్రంలో! కూని ఇన్నిహంగులున్న చిత్రం కిక్కిరిసిన సల్లులున్న మీ అభిమాన థియేటర్లలో నేడే కలియుగంద్వారా విడుదలైంది.

కనీసం పదిరోజులైనా ఆడకపోతే హీరోగారి అభిమాన సంఘాలు థియేటర్లను తగలబెడ్తారు గనుక నేడే చూడకపోయినా ఫరవాలేదు!

> అన్యాయాలు చేసేవానితో ఏకీభవించడం
> అపఖ్యాతి, అసత్యమైనది వినడం ద్రోహం.
>
> ఆత్మరుగ్మతను నయం చేయడానికి నీతోవి
> వైద్యుడు ఇచ్చే చేదుమందే వేదన.

శివరావు, గుంటూరు.

ప్ర. నేడు స్త్రీలలో గలిగిగి వస్త్రధారణ మార్పుపై మీ అభిప్రాయమేమిటి? హర్షిస్తారా మీరు?

జ: ఎప్పుడూ స్త్రీల వస్త్రధారణని గురించే సీరియస్‌గా ఆలోచిస్తారు తప్ప మీ మగవాళ్ళ వస్త్రధారణని గురించి మాట్లాడరే? గొంగళి పురుగుల్లా చెంపలమీదకు పాకిన వెంట్రుకలు, సర్కస్ బఫూన్ల లాగుల్లా లూజుగా ఉండే ఎలిఫెంట్ బాటమ్ పాంట్లూ - అదంగి రంగుల పూల చొక్కాలు ముందు వీటి సంగతేమిటో చెప్పండి ఆడ పిల్లలు అందంగా ఒంటి నిండుగా ఉండే బట్టలు ఏరకంవి వేసుకున్నా ఫరవాలేదు. పేరుకు చీరకట్టుకుని శరీరంలో సగభాగం కనపడేలా ఉండేకన్నా ఆడపిల్లలకి బెల్‌బాటమ్ పాంట్సు ఫుల్‌హాండ్స్ షర్టులే సభ్యతగా ఉంటాయని నా ఉద్దేశ్యం.

# THE OTHER SIDE

## మదర్ — ఇందిర

మదర్ అంటే
కొందరికి
డోర్ మాట్
మరికొందరికి
మెంటల్ స్క్రాచ్ పాడ్!

ఇండియాలో -
ఉత్తర భారత దేశంలో
ఉద్యోగరీత్యా నున్న
ఓ తల్లి కన్న కొడుకు
"మాతృ దేవో భవ" అంటూ
ముక్కోటి దేవతల సరసనే ఉన్న
తన మాత ఫోటోకి
- దండ వేసే రోజంటూ రాలేదు
అయినా -
సాంబ్రాణి ధూపం వేస్తాడు
ప్రతి శనివారం ప్రొద్దున్నే
అలవాటుగా చేసే
వెంకటేశ్వరుడి పూజలోబాటు!

ఏడాదికో సారి వచ్చే
పెద్ద పండుగ నాడు కూడా
సెలవు దొరకలేదంటూ
కుంటి సాకులేవో చెప్తాడు
కళ్లల్లో వత్తులేసుకుని
ఎదురు తెన్నులు చూసే
ఆ కన్నతల్లికి!
అమెరికాలో -
స్నేహితురాలి ఫ్యూనరల్ సర్వీస్ కెళ్లొచ్చిన
ఓ అమ్మ అనుకుంటోందిలా.....
"ఒరే బాబూ -.. నన్ను కన్నతండ్రీ, నా బుజ్జినాన్నా"
నీ ఫోన్ కాల్ కోసం
రోజూ పడిగాపులు గాస్తున్నారా...
ఏడాదికోసారి వచ్చే
క్రిస్మస్ నాడైనా
కన్నులారా నిన్ను చూసుకుందామని
కళ్ళు కాయలు కాచేలా
ఎదురు చూసే నన్ను
నిరాశ పరచకురా -
నేను బ్రతికుండగా
పంపగూడదట్రా
ఆ అందమైన పూలగుత్తులు
రోజూ...
ఆ సుమ సౌరభాల్నాస్వాదిస్తూ
ఆ పూల అందాల్లో
నిన్ను చూసుకుని
మురిసిపోనట్రా?"

మార్చి 26, 1991

**Independent Travel Services**

We Handle:

Itinerary Planning
Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
And Club Med

We Determine The Best Rates According to Client Needs

Personal and Professional Travel Planning
Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant

YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

**PACIFIC CONTRACTS, INC**

* Imports/Exports
* Offshore Manufacturing
* Offshore Film Production

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

**MATRIMONIALS:**

**M9103163:** Correspondence invited from college educated girls around 25 for a 32 yr. 5'8", MBBS (Guntur), Master's in Public Health (Buffalo) in academic circle, Joining residency in July. Marriage before the end of summer. Write to P.O.Box 487, Throngsneck Stn. Bronx, NY 10465.

**M9105171:** Alliance from charming girls for a 6 ft. tall, good looking, talented Telugu Brahmin gentleman in early 30's, PR. Comfortably settled in Northeast. Call sister at (908) 469-2476 after 5 PM.

**M9105181:** A 6'0" professional B.E., M.S., working as a transortation engg. consultant, 26 yrs, is looking for alliance from at least 5'4" girls (preferably Vysya), cheerful, outgoing with at least a Bacherlor's degree in such as accounting, hotel mgt., engg. or medicine) Please write to the following address.

**M9105191:** For a Brahmin Gentleman, 29 yrs, 6'2", Ph.D., employed in US from Tall educated Brahmin girls. Call Dr. Nandivada (718) 948-2301 after 7 PM E.S.T.

**M9105201:** Correspondence invited from Brahmin girls for a 5'11", 26 yrs, Engineer gentleman working in Vizag Shipyard. Pl. call sister Sujata at (517) 278-7559.

**F9103243:** Correspondence invited from US PR/CT gentlemen for a fair,28 yr, 5'5", BA,Diplomate in Tourism, Air Ticketing, Swith board operating girl. Presently working in India. Atreya gothra, Aswini nakshatra. Pl.w.r.t. the flg. address.

**F9105251:** Correspondence invited for alliance here or in India for a beautiful Telugu Brahmin Girl, 23 yrs. Post-Graduate in Mathematics, currently employed by a major corporation in India. Please call (404) 448-4109.

**F9105261:** For a Brahmin Lady, 34 yrs. 5'4", Ph.D., Employed in USA from educated Brahmin gentlemen. Pl.call Dr. Nandivada, (718) 948-2301 after 7 PM E.S.T.

****************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

******************************

PR=Permanent Resident
CT=Citizen of US

-------------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.



## తెల్లారింది కదా!

న్యూస్ పేపర్ కుర్రాడు విజిలేసాడు
పాలమ్మాయి 'పరబ్రహ్మ, పరమేశ్వర' పాడేసింది
ఉదయభానుడు రాత్రి తెర ఎత్తేసాడు
పక్క మీంచి లేస్తూనే
కాలూ, చెయ్యీ,
కన్నూ, ముక్కూ,
బుర్రా, వగైరా
గబగబా దాచేసాను
చొక్కా, ప్యాంటూ తగిలించాను
కళ్ళద్దాలూ, చెప్పులూ, టోపీ ధరించాను
మనీ పర్సులో
ఉదరాన్ని పడేసుకుని
రంగం మీదకొచ్చి నిలబడ్డాను

— మల్లాప్రగడ రామారావు



## " బస్సు కథ

బొలుద్యాయి

'పట్నం నుంచి బస్సొస్తుంది!'

'ఎప్పుడూ?'

'ఇయ్యాళే, పన్నెండు గంటలవేళ'

'ఓలమ్మ బస్సే! ఇంజను బస్సా?'

'మరే! డైవోరు చక్రం తిప్పితే పట్నం నుంచి ఇక్కడికొచ్చి వాలిపోతది.'

అంటే గాలిలో ఎగురుకుంటా వస్తదా?'

'నేలమీదే పరుగెత్తుతాది కాని, గాలిలో ఎగిరినట్టుంటది.'

'ఓలమ్మ బస్సొస్తందేవ్!'

'ఓరయ్య ఇంజను బస్సురోవ్!'

పట్నం నుంచి బస్సు వస్తుందన్న వార్త చిచ్చులా నిమిషాల మీద వూరంతా పాకిపోయింది. నీలాటి రేవులో ఇదే చర్చ. మాలక్ష్మమ్మవారి చెట్టు దగ్గర, పల్లవీథిలో, మిట్టమీద, గొల్లపాలెం, సాలెపేట అంతా రాబోయే బస్సు గురించే కబుర్లు. ఈ వార్త పొలాలకి కూడా పాకింది. వూరంతా అట్టుడికినట్టుడికిపోతోంది.

బస్సొస్తంది... బస్సొస్తంది......

చింతలచెట్టు రేవులో బట్టలుతుక్కోటాని కొచ్చిన ఆడవాళ్ళు కచ్చాపచ్చాగా తడిగుడ్డల్తో గబగబా ఇళ్ళకెళ్ళిపోయారు. చాకలాళ్ళు ఆ రోజు రేవు కట్టేశారు. సాలెపేటలో మగ్గా లాగిపోయాయి. రేవుపడవకి జనంలేరు. పిల్లలు బళ్ళు ఎగ్గొట్టేశారు. పొలాలమీద కూలిజనం పనులాపేసి పరుగెత్తుకొచ్చారు.

ఇళ్ళలో ఆడవాళ్ళు వంటలు ఆదరాబాదరాగా చేసి అన్నాలు పెట్టేశారు. పిల్లలు "నా కొత్తలాగూ ఎక్కడే?... నా పట్టు పరికిణీ ఇవ్వవే" అంటున్నారు. పెద్దలు చలవ పంచలు తీసి కట్టారు. ఆడవాళ్ళు జడలో పూలు తురుముకొని వడ్డాణాలు పెట్టారు. ఇంకా పన్నెండు కాకమునుపే ఇళ్ళకు తాళాలువేసి, అందరిళ్ళలో జనాన్ని పిలుచుకుంటూ వూరేగింపుగా పెద్ద బజార్లో కొచ్చారు.

వూరు వూరంతా పోలేరమ్మ జాతరలా కదిలివచ్చింది. పెద్దబజారు కిరుపక్కలా తొక్కిసలాడుకుంటూ జనం. ఆ జనం మధ్య చోటు చేసుకుంటూ సుబ్బయ్య, వీరయ్య చక్కిలాలు, ఉప్పుశనగలు పోటీగా అమ్ముతున్నారు. సందులో సందు జనమంతా కూడారు కాబట్టి గారడీవాడు ఆట ఆరంభించాడు. కాని జనం దృష్టి ఆటమీద లేదు, ఆ బస్సు గురించే ఆలోచనలు.

మన చిన్న రథమంత ఉంటదంటావా?"

"రెండు గడ్డిబళ్ళంత పొడుగయ్యా"

"ఓరమ్మ బస్సో"

"ఓరయ్య బస్సో!"

"అద్‌గద్‌గద్గో బస్సు"

జనమంతా ఒక్కుమ్మడిగా లేచిపోయారు. పిల్లలు తండ్రుల బుజాలెక్కారు. గారడీవాడి ఆట ఆగిపోయింది.

"వుహోయ్... హోయ్..." కేకలు.

అబ్బే! బస్సు రాలేదు. చూసి చూసి మళ్ళీ నేలమీద కూలబడ్డారు. ఎండ మాడు తోంది. చెమటలు కారుతున్నాయి. రోడ్డువైపే అందరి కళ్ళు. అందరి ఆలోచనలు ఆ బస్సు గురించే.

దూరంగా "పాయ్... పపాయ్," అందరి వొళ్ళు జల్లుమంది. అలాంటి కూత వాళ్ళెప్పుడూ వినలేదు. దిగ్గున లేచి నుంచున్నారు పసిపిల్ల బాలాది. "పాయ్... పపాయ్" ఆ కూత మరీ దగ్గరకొచ్చింది. విజయశంఖంలా వుంది ఆ కూత. దుమ్ము రేగింది. జనం తోసుకుంటున్నారు. కాళ్ళు తొక్కుకుంటున్నారు. బస్సొచ్చింది.

అద్గో బస్సు!

అద్గగ్గో బస్సు!

బస్సుని చుట్టుముట్టేశారు వూరంతా. ఆశ్చర్యంతో కళ్ళు విచ్చుకు చూస్తున్నారు. అందరి ముఖాలలో గొప్ప సంతోషం. ప్రపంచంలో అతి విలువైన వస్తువు వాళ్ళ వూళ్ళోకొచ్చినట్టు ఆ కళ్ళలో మెరుపు. అట్లాంటి సమయంలో బస్సులోంచి దిగాడు డ్రైవరు. ఏమి ఠీవిగా దిగాడు! యుద్ధంలో జయించి వచ్చిన అర్జునుడులా దిగాడు. ఒక్కసారి జనాన్నంతా విలాసంగా కలయజూశాడు. అందరివైపు చిరునవ్వులు నవ్వాడు. చూస్తున్న జనానికి దిగ్భ్రమ కలిగింది. మరో లోకంలోంచి దిగివచ్చిన అపూర్వ వ్యక్తిని చూచినట్టు చూస్తున్నారు. డ్రైవర్ ఒక హోదాగా నెత్తినున్న టోపి తీసి 'ఉస్' అన్నాడు. చూస్తున్న జనం కుతకుత లాడిపోయారు. పక్కనున్నవాళ్ళు ఉత్తరీయాలతో అతని చెమట అద్దారు. పిల్లలు అతని కాకీ యూనిఫారం తాకి "అబ్బో" అనితెల్లబోతున్నారు.

"ఇక్కడేదన్నా భోజన హోటల్ వుందా?" అన్నాడు.

"అయ్యా! తమకి పప్పూ, పచ్చడీ పెడ్తామా? మిలిట్రీ హోటల్‌లో భోజనం- రండి." అంటూ జనం డ్రైవరుగార్ని ముందుకు నడిపించారు. గార్డ్ ఆఫ్ ఆనర్

"అరె! ఏమైందిరా ఎంకా? - అట్టా పరుగెత్తుకొచ్చాండవ్."

"అయ్యా!... అయ్యా...!"

"ఏం జరిగిందిరా? కాయా...? పండా?"

"పండేనయ్యా! ... కాని..."

"ఆయ్. అద్గదీ. అట్టుండాల... పుల్రులా... మనోల్లు పెద్ద పులులు... రా! ఇట్టా కూసో అరే!... సేతికేమైందిరా? - అంత లావుగా గుడ్డ సుట్టినవ్"

"యాటకొడేల్తో ఏసిర్నయ్యా"

"సంపలేకపోయ్యినవ్ - నాకొడుకుల్ని"

"మూడు తలకాయలు కోసినానయ్యా."

"అదీ... అట్టుండాల నా మనిసెంటే. వూరునివిరా నువ్వు ఎంకా! వైద్దెం సేయిచ్చానుండు... ఓరే సుబ్బన్నా... ఒరేయ గవర్నమెంటు డాకటర్ను పిల్సుక రారా"

"అబ్బా! ఎంత నెత్తురు... ఎన్ని శవాలు..."

"అసలు జరిగింది యాందిరా! మిగతా మనోల్లంతా యాడున్రు?"

"వచ్చార్నయ్యా!"

"దొమ్మి అక్కడేనా జరిగింది?"

"కాదయ్యా సినిమాల్ దగ్గెర... మేము లారి నిండా జీబునిండా ఎల్లినం - బాంబులు యాటకొడేల్లతో. వాల్లూ రొండు లారీలకు మంది వచ్చిర్ను"

"రొండు లారీలొచ్చిర్నూ?... ఆనక..."

"దబదబ ఆ టేపోల్లు, ఇటేపోల్లం బాంబులు సేదు కున్నెం. సుట్టూ ఉన్నె జనమంతా సింమకోని పరి గెత్తిర్ను. యాటకొడేల్లతో బాంబుల్తో అక్కడ శానా సేపు దొమ్మి జేసినం"

"పడగొట్టిర్నా వాల్లను పదమందినన్నా?"

"మనోల్లో పదిమంది పడిపొయ్యిర్నయ్యా... వాల్లూ ఎనిమిది మంది సచ్చిర్ను"

"ఛ.. ఛ.. ఛ.. ఎదవనాయాల్లారా! మొగోల్లు సచ్చిర్నటరా?"

"మన సీమొగ్గ జయ్‌గాడు బాంబులు పట్టుకోని వాల్ల మందిలోకి దూకి నలుగుర్ని సంపిండు... ఆణ్నక్కడే వాల్లు నరికేసిర్ను..."

"అబ్బ! ఎంత తెగువ! ఎంత పౌర్సం! యీరుడంటే వాడేరా... వానికి యీ సొర్గం వాకింద్లు తెరిసే వుంటాయి. యీరుడెప్పుడూ నరకానికి పోడురా. సావంటే వాన్దేరా! అహో... ఏమి సావు? యీర మరణం... యీరమరణం"

"అంతలో మన సినబాబు జీబేసుకొని ఆడికొచ్చిం దయ్యా"

"యాందీ? సినబాబా?... సినబాబు ఆడి కొచ్చిండా?... మా సినబాబా?"

"ఆ..."

"వానికేం పనుందంట అక్కడ? వానికింకా పిల్లకాయ బుద్దులు పోలే"

"సినబాబు సేతిలో తుపాకితో వచ్చిండు"

"తుపాకితోనా? అయితే తెలిసే కావాల్సే వచ్చిండన్న మాట"

"అవతల మద్దిగాన్ని, ఎల్లుగాన్ని పిట్టల్ను కాల్చినట్టు కాల్చిండు"

"సినబాబుకు దెబ్బలేంతగల్లేదుగదా?"

"సినబాబు ఉశారు సూసి మేం గూడా ముందుకు దూకినం. బాంబులేసినం, కత్తులు విసిర్నాం."

"సినబాబుకు గాయాలేం కాలేదుగదా?"

"సోమిగాడు యాట కొడేల్తో వచ్చి సినబాబును నరకబొయ్యిండు..."

"తగిలిందా కొడేలి?"

"నే నడ్డ పడినా- నా సెయ్యి తెగింది. సినబాబు వాన్ని కాల్చి పారేసిండు"

"అంటే... సినబాబు సుట్టూ అటేపు మనుసులు సుట్టుకున్నెట్టే గదూ? ఒరే ఒరే... మీరంతా ఏమైర్నురా? సచ్చిర్నా..."

"దొమ్మి బోగోరంగా జరిగిందయ్యా! వాల్లంతా

## వీర మరణం



— సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి

సచ్చిర్ను. వాల్లతోబాటే మనపక్క ఒక గొప్ప యీరుడు కూడా..."

"ఎవరు? ఎవ్రురా ఆ వీరుడు?"

"ఆయన కాయంగా సొర్గానికే పోతాడయ్యా! యీర సొర్గం. యీరమరనం పొందినోనికి యీర సొర్గమే గదంటయ్యా వొచ్చేది... ఆయన యీరసొర్గానికి పోతాడు. మనమంతా ఆయన కోసం యాడ్సగూడ దయ్యా"

"ఎవ్రురా ఆయన?"

"సినబాబయ్యా!"

"రేయ్ నా కొడకల్లారా! ఎంత పన్జేసిర్నురా? ఇంత కాలం నా ఉప్పుదిని, నా బిడ్డను కాయలేక పొయ్యి ర్నురా? రేయ్... నిన్ను... నిన్ను బతకనియ్యను. నిన్ను కాల్సిపారేయాల్రోయ్...!"

నవ్వులు - పువ్వులు: — సరిపురప్ప రామేశ్వరరావు, Flushing, NY.

1. ఇది విన్నారా? మీరు! మెజీషియన్, అతని భార్య విడాకులు పుచ్చుకున్న సంగతి. అది అంతా స్నేహపూర్వకంగా జరిగిపోయినట్లు, ఆవిడ చెప్పేవరకూ తెలియదు! ఏదైనా సరే, సగం, సగం కావాలంట, ఆవిడ కల.
2. నౌకరు ఒక గంట ఆలస్యంగా ఆఫీసుకు రావడం చూసి అధికారి కోపంతో "ఇప్పుడు వరకూ ఎక్కడకు వెళ్ళావు?" అని మండిపడగానే నౌకరు, "మెట్ల మీద నుండి పడ్డానండి" అని చెప్పగా అధికారి "దీనికూడా అంతసేపు పట్టిందా" అన్నాడు

# కోపం

ఆవారుధ్యం.

రంగారావు బ్యాంకు నుండి మధ్యాహ్నం లంచ్‌కి ఇంటికొచ్చాడు. భార్య అన్నంపెట్టడానికన్నా ముందు ఒక ఉత్తరం చేతిలో పెట్టింది. రంగారావు చెల్లెలు రాయక రాయక రాసిన ఉత్తరమది. ఆత్రంగా విప్పి చదివాడు.



పుట్టాడని-కానీ 'పుట్టేటప్పుడు తిథి, నక్షత్రాలు మంచివి కాని కారణంగా శాంతి చెయ్యాల్సివొస్తుందని, లేనట్లయితే మేనమామకు కీడని, ఆ శాంతి కూడా మేనమామే జరిపించాలని సిద్ధాంతులు నొక్కి వొక్కాణించి చెప్పారని, కనుక వెంటనే బయల్దేరి రావల్సిందని రంగారావుకు చెల్లెలు రాసిన ఉత్తరంలోని సారాంశం.

రంగారావుకు విపరీతమైన కోపమొచ్చింది. తనకు పిల్లలు పుడితే తనకే ఖర్చు! చివరికి తన చెల్లెలికి పిల్లలు పుట్టినా ఖర్చు తనకే! ఇంటి ప్రక్కవాళ్ళకు పిల్లలు పుట్టినా తనకే ఖర్చు! (బాలసారె ప్రెజంటేషన్ తీసుకెళ్ళకపోతే పెళ్ళాం వూరుకోదు) 'వెధవ! పుట్టే వెధవ కాస్త మంచి ఘడియల్లో పుట్టి ఏడవకూడదూ!' అనుకుని కోపంతో గొణుక్కున్నాడు.

మామూలు రోజుల్లో అయితే రంగారావుకి అంత కోపం రాకపోయేది. కానీ నెలాఖరు రోజులు. శాంతి గీంతి అంటే ఎట్లా లేదన్నా వెయ్యో, పదిహేను వొందలో కావాలి. నెలాఖరున ఎక్కడి నుంచి వొస్తాయి?

కోపంతోనే ఆలోచిస్తూ పెళ్ళాం వంటా, వొడ్డింపు, అన్నీ బాగానే చేసినా-అనవసరాల్ని అవసరాలుగా మలిచి పెళ్ళాన్ని నాలుగు తిట్టి-తిండి సరిగ్గా తినకుండానే కొద్దో గొప్పో కడుపు నిండగానే చెయ్యికడుక్కుని లేచి పోయాడు. పెళ్ళానికి ఆకస్మికమైన ఈ పరిణామంలోని ఆంతర్యం అర్థం కాలేదు.

ఆఫీస్‌లో అడుగుపెడుతూనే ప్యూన్‌మీద విరుచుకు పడ్డాడు. కుర్చీలో కూర్చోకుండానే ఒక అకౌంటెంట్ మీద విరుచుకుపడ్డాడు.

సీట్‌లో కూర్చున్నాక విరుచుకు పడడానికి ఎవ్వరూ దొరక్క, 'ఛీ ఛీ! వెధవ బ్యాంకు, వెధవ స్టాఫ్! ఒక్కడికీ వర్క్‌రాదు-డిసిప్లిన్ లేదు-ఒక్కొక్కడినీ డిస్‌మిస్ చేసిపారెయ్యాలి' అనుకుంటూ అందరినీ హోల్‌సేల్‌గా తిట్టడానికి ఉపక్రమించబోతుండగా స్ప్రింగ్ డోర్ నెట్టుకుంటూ ఒక వ్యక్తి లోపలికొచ్చాడు.

దాంతో రంగారావుకు మరికాస్త మండింది. "ఏయ్! ఎవరయ్యా నువ్వు? ఏం కావాలి? అడక్కుండా చొరబడి రావడమేనా-ఆఁ! పో, బైటికి పో..."

"క్షమించండి-కొంచెం అర్జంటు పనుండి వచ్చాను".

"ఏంటి...ఏంటంత అర్జంటుపని?" కసురుకున్నాడు రంగారావు.

"కోళ్ళఫారమ్ పెట్టుకోవడానికి నాకు లోన్ శాంక్షన్ చేశారుకదా! మొదటి పార్ట్ పేమెంట్‌తో షెడ్ వగైరా, అన్నీ పూర్తయ్యాయి. సెకండ్ పార్ట్ పేమెంట్ కూడా ఇప్పిస్తేవెంటనే ఫారం ప్రారంభిస్తాను."

"ఇదిగో నీ మీద చాలా రిమార్క్ వుంది. నువ్వు షెడ్-గిడ్ ఏమీ కట్టలేదట. ఫస్ట్ పేమెంట్ అంతా వాడుకు దొబ్బావట-సెకండ్ పేమెంట్ లేదు ఏం లేదు. ముందు ఫస్ట్ పేమెంట్ డబ్బుకట్టు-నాటకమాడుతున్నావ్-నాటకం..."

"షెడ్ వేశాను. మీరిచ్చిన డబ్బంతా ఫారంమీదే ఖర్చు పెట్టాను. కావాలంటే ఒచ్చి చూడండి."

"నాకివ్వేమీ చెప్పక్కర్లేదయ్యా-నా మాటంటే మాటే! ఇవ్వనంటే ఇవ్వను!! ఇస్తేగిస్తే రెండు నెల్ల తర్వాత చూద్దాం వెళ్ళు! ఒక్కొక్కడికి బ్యాంకు సొమ్మంటే ఏదో తేరగా వుంది. ఇప్పుడేం కుదరదు వెళ్ళు..."

"అంతా సిద్ధం చేసుకున్నాక ఇప్పుడీమాట అంటే ఎట్లాసార్...చూడండి కొంచెం..."

"కొంచెం లేదు గించెం లేదు వెళ్ళవయ్యా-నీకే చెప్పేది...అబ్బబ్బ చంపేస్తున్నారు-ఫో-బైటికి ఫో..."

ఒచ్చిన కస్టమర్ మారుమాట్లాడకుండా టేబుల్ మీద ఐదొందలు పెట్టి "రేపొస్తాను. ఏదో విధంగా పని జరిగేట్లు చూడండి" అని ఇంకో మాటకు అవకాశ మివ్వకుండా బైటికెళ్ళిపోయాడు.

డబ్బు టేబిల్ మీద కొచ్చేసరికి కోపం కొంచెం తగ్గింది. డబ్బుతీసి జేబులో పెట్టుకున్నాడు. ఇంతలో వెంటనే ఒక మెరుపు లాంటి ఆలోచన వొచ్చింది-దాంతోపాటే కోపం తారస్థాయినందుకుంది.

మరో కస్టమర్ లోపలికొచ్చి ఏదో చెప్పబోయి రంగారావు కోపానికి-తిట్లకి బలైపోయాడు. తత్ఫలితంగా బల్లమీదికి మరో ఐదొందలు చేరింది.

సాయంత్రం వరకూ రంగారావు కోపం ఏ మాత్రం తగ్గలేదు. బ్యాంక్‌లో స్టాఫ్ అంతా ఆశ్చర్యపోయారు-ఎన్నడూ లేనిది ఏంటి ఈ వైపరీత్యమని.

దూర్వాసుడిలా బ్యాంకుకు వెళ్ళిన రంగారావు ఆనందంగా ఇంటికి వొచ్చాడు. రాగానే "రేపు రాత్రికి మా చెల్లెలి వాళ్ళ వూరు వెళ్తున్నాం మనం-బట్టలు సర్ది వుంచు. రేపే ప్రయాణం" అన్నాడు రంగారావు భార్యతో.

"నెలాఖరు కదా-ఎట్లావెళ్తాం-ఊరికే వెళ్ళిరావడం కూడా కాదు. ఖర్చుతోకూడినపని- అప్పుతెచ్చారా ఎక్కడైనా..."

"లేకపోతే లేదని ఏడుపు—వుంటే ఎక్కడిదని ఏడుపు. ఎక్కడో తెచ్చి చచ్చానుగాని-రేపటికి రెడీఅవు" మధ్యాహ్నంనుంచీ విరుచుకుపడడం అలవాటై-పెళ్ళాం మీద కూడా విరుచుకుపడబోయి తమాయించుకున్నాడు. రంగారావుకు ఒక పద్యం గుర్తొచ్చింది...

"తనకోపమె తన శత్రువు...ఛీ, ఛీ-తన మిత్రుడు" అని మార్చేశాడు. ●

---

బస్సు కథ...... 30వ పేజీ తరువాయి

అందుకుంటున్నట్టు ఆ జనం మధ్య నుంచి డ్రైవరగారు ముందుకు నడిచాడు. ఆడవాళ్ళు, పిల్లలు బస్సు తాకి చూస్తుంటే కండక్టరు, క్లీనర్ జనాన్ని అదుపు చేస్తున్నారు. పిల్లలు బస్సులో ఒక్కసారి కూర్చున్నందుకు క్లీనర్ దమ్మిడీ దమ్మిడీ వసూలు చేస్తున్నాడు.

ఆ వూళ్ళో ఇంతటి ఆనందోత్సవంలో పాలుపంచుకోనివాడు ఒక్కడే. అతను జట్కా సాయబు. పక్కసందులో జట్కా నిలబెట్టి ఈ జాతరంతా చూస్తున్నాడు. ఆ డ్రైవర్‌గాడి ఫోజు చూస్తున్నాడు. అతనికి కడుపు మండిపోతోంది. ఇక రేపట్నించి తన జట్కా ఎవరూ ఎక్కరు. నిన్నటిదాకా లాంఫారం నుంచి, అడ్రోడ్డు నుంచి, యండ్రాయి నుంచి జట్కాకట్టి జాం అంటూ ఉరుకుల పరుగుల మీద వచ్చేసేవాడు. పెళ్ళిళ్ళకి తన జట్కా, పేరంటాలకు తన జట్కా, మోతుబరులకు తన జట్కా...... పోయింది...... ఆ భోగం పోయింది.

జట్కా సాయిబుకి దుఃఖం గొంతులో కొచ్చింది. బస్సు దగ్గర జనం ఎక్కువ లేరు. సందులోంచి జట్కా ముందుకి నడిపాడు. బస్సు పక్క నుంచి జట్కా పోనిస్తూ 'ఛల్ రే బేటా ఛల్' అని చండ్రకోలతో బస్సు మీద ఒక్క పీకు పీకాడు. ఆ మోతకి ముసలి గుర్రం చెంగున ఎగిరి పరుగెత్తింది.

## JYOTHI SILKS & SAREES

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*



## Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

CHILDREN/: DATE OF BIRTH ______________ ______________
______________ ______________
______________ ______________

ADDRESS: ______________ No. Street
______________ City State/Zip Code

PHONE: ______________ Home ______________ Office

OCCUPATION: ______________ Member's ______________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:______________ DATE:__________

==============================================

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

==============================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

----------------------------------------------

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:______________
Address:______________

City/State/Zip Code__________ __________

# భారతంలో చిన్నకథలు

ప్రయాగ రామకృష్ణ

## వందే వాల్మీకి కోకిలమ్

కామ్యకవనంలో పాండవులు వనవాసక్లేశం అనుభవిస్తూ వుండగా మార్కండేయ మహాముని అక్కడికి వెళ్ళాడు. పాండవులు ఆయనను భక్తితో పూజించి తమ కష్టాలు విన్నవించారు.

"పాంచాలి వలె పరాభవాలు పొందిన రాకుమారిగాని, నావలె కారడవులలో కష్టాలు అనుభవించిన రాజపుత్రుడుగాని ఏకాలంలోనైనా వున్నారా మహర్షీ?" అంటూ ధర్మరాజు దుఃఖించాడు. అప్పుడు మార్కండేయ మహర్షి రఘురాముడి కథ చెప్పాడు.

అయోధ్యా నగరంలో ఇక్ష్వాకు వంశం అనే ఒక గొప్ప వంశం వుంది. కోసల దేశానికి రాజధాని ఆ నగరం. దశరథుడు పరిపాలిస్తుండేవాడు. అతనికి ముగ్గురు భార్యలు. కౌసల్య, కైకేయి, సుమిత్ర. వారిలో కౌసల్యకు శ్రీరాముడు, కైకేయికి భరతుడు, సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నులనే కవల పిల్లలు జన్మించారు.

శ్రీరాముణ్ణి గురించి తెలియని వారెవ్వరూ వుండరు. బుద్ధిమంతుడు. నీతి తప్పనివాడు. ధర్మాలన్నీ కుణ్ణంగా తెలిసినవాడు. చాలా బలవంతుడు. చేసిన మేలు మరిచిపోనివాడు. సత్యసంధుడు. ఎవరి మనసూ నొప్పించకుండా మాట్లాడడం బహుశః అతనికొక్కడికే తెలుసేమో! అతను పలికినంత మృదువుగా, చక్కగా ఎవరూ మాట్లాడలేరు. గొప్ప తేజశ్శాలి. అసూయ లేని వాడు. రుజువర్తనం కలిగినవాడు. సంగీతప్రియుడు, వీరాధి వీరుడు. ధీరుడు, శూరుడు. విలువిద్యలో నేర్పరి. అతని వక్షస్థలం చాలా విశాలం. చేతులు చాలా పొడుగు. అతను మాట్లాడితే ఖంగున మోగుతుంది స్వరం. సుందర వదనం. విశాలమైన నుదురు. చెంపకి చేరడేసి కళ్ళు అతనివి.

గొప్ప జ్ఞాని అతను. శుచిగా, శుభ్రంగా వుంటాడు ఎప్పుడూ. ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకుంటాడు. కంటికి రెప్పలా కాపాడుకుంటాడు. చెయ్యవలసిన పని చేయక మానడు. చెయ్యరానివి ససేమిరా చెయ్యడు. ఎవరినీ ధర్మం తప్పనివ్వడు. గాంభీర్యం చెప్పవలసి వస్తే సముద్రమే సాటి అతనికి. కొండంత ధైర్యం. కోపం వచ్చిందా అగ్గయిపోతాడు. సకల సద్గుణాభిరాముడు. ఇన్నెందుకు - అతణ్ణి చూసి ముచ్చటపడాల్సిందే తప్ప చెబితే తనివి తీరదు.

ఆ రాముడంటే తండ్రికి ప్రాణం. రాముణ్ణి చూడకుండా క్షణం కూడా వుండ లేడాయన. కొడుకుని తన తరువాత తనంతటివాణ్ణి చెయ్యాలనుకున్నాడు దశరథుడు. అందుకోసం రాముణ్ణి ముందు యువ రాజును చెయ్యాలనుకున్నాడు. ప్రయత్నాలు ప్రారంభించాడు. ముహూర్తం స్థిరపరిచాడు. కైకేయి అంతరంగిక సేవకురాలు మంథర కీవిషయం తెలిసింది. దుష్టబుద్ధి గలది. వెంటనే కైకేయి దగ్గరకు వెళ్ళి "మహారాజుకు నువ్వంటే ఇష్టమై వుండి కూడా ఆ కౌసల్య కొడుకుకే పట్టాభిషేకం చేస్తున్నాడు. ఇక నీకూ, నీ భరతుడికీ కష్టాలే గతి. మహారాజు నిన్ను ప్రేమతో మోసం చేశాడు. అవేవీ తెలీక తెల్లనివన్నీ పాలనీ, నల్లనివన్నీ నీళ్ళనీ నువ్వు భ్రమపడ్డావు" అని దుర్బోధ చేసింది.

కైకేయి నిజమే అనుకుంది.

విసవిస పడకగదిలోకి వెళ్ళి అలంకారాలూ, ఆభరణాలూ తీసేసి, జుట్టు విరబోసుకుని, పాత నూలు చీర చుట్టపెట్టుకుని రాని ఏడుపు ఏడుస్తూ పడుకుంది.

కాసేపటికి దశరథుడు వచ్చాడు. కోప కారణం చెప్పమని అడిగాడు. "రాముడికి పట్టాభిషేకమా? వల్లకాదు" అంది.

ఆ మాటలు వినగానే దశరథుడు నేల కొరిగాడు.

అదివరలో దశరథుడు కైకకు రెండు వరాలిచ్చి వున్నాడు. అవి వుపయోగించుకునేందుకు తగిన సమయం వచ్చిందనుకుంది కైక.

నా వరాలు నాకు తీర్చమని కూర్చుంది.

"ఒకటి - రాముణ్ణి అడవులకు పంపేయడం" అంది. రాముడు పధ్నాలుగేళ్ళు అడవిలో వుండాలని ఆంక్ష విధించింది.

"రెండోది - నా కొడుకయిన భరతుడికి పట్టాభిషేకం చెయ్యడం" అంది. ఇలా చెయ్యకపోతే నేను ప్రాణాలు తీసుకుంటాను అని చెప్పేసింది గట్టిగా.

దశరథుడు చాలా బతిమాలాడామెని.

రాముడు లేకుండా తను బతకలేనన్నాడు. లోకం రామరాజ్యం కోసం ఎదురుచూస్తోందన్నాడు.

మంచి చెడ్డలు వివరించాడు. ధర్మాలు చెప్పాడు.

"ఇది తప్ప మరే కోరిక కోరినా క్షణాల మీద తీరుస్తా"నన్నాడు.

మాట్లాడక ముఖం ముడుచుకు నిలబడితే కసిరాడు. మళ్ళీ సాదరంగా అనునయించాడు. తన మాట కాదనే సరికి నిందించాడు. దూషించాడు. చేతులు జోడించి అర్థించాడు. ఎలుగెత్తి ఏడ్చాడు. కాని లాభం లేక పోయింది. తన మాటే చెల్లాలంది కైక. మంకుపట్టు పట్టింది.

ఇంతలో రాముడి కీవిషయం తెలిసింది.

తండ్రిని సత్యసంధునిగా చేయడం తన కర్తవ్యమనుకున్నాడు. తన మూలంగా తల్లికిచ్చిన వరాలు తీర్చలేక తన తండ్రి నిందల పాలవడం యిష్టంలేకపోయింది రాముడికి.

అడవులకు వెళ్ళడానికే నిశ్చయించుకున్నాడు.

లక్ష్మణుడు వెళ్ళక్కర్లేదన్నాడు. ఎవరైనా నోరు మెదిపితే పీక నొక్కేస్తానన్నాడు. ఆయుధం పడితే నాకు అడ్డేమిటన్నాడు. కౌసల్య గుండె పగిలేలా ఏడ్చింది. అయినా వెళ్తానన్నాడు రాముడు. ఇది విన్నది సీత. "నేను కూడా మీ వెంట అడవులకు వస్తా" అంది భర్తతో. రాముడు వద్దన్నాడు. "రాకుండా వుండను. నేను చిన్న పిల్లగా వున్నప్పుడే నన్ను పెళ్ళి చేసుకున్నారు మీరు. అప్పటి నుంచి మీ దగ్గిరే వున్నాను నేను. మీ సఖ్యం లేకుండా వుండలేను. ఎక్కడికైనా వెళ్ళండి. నాకు అభ్యంతరం లేదు. కాని మీ వెంటే వుంటాను నేను" అంది.

"అడవుల్లో తిరగడం కష్టం" అన్నాడు రాముడు.

"మిమ్మల్ని విడిచి వుండటమే పెద్ద కష్టం నాకు" అంది సీత.

చేసేది లేక సరే నన్నాడు రాముడు.

ఇదంతా చూశాడు లక్ష్మణుడు. "నేనూ మీతోనే వస్తా" అన్నాడు. అన్న కాదనేసరికి పాదాలు పట్టుకున్నాడు. "నా బతుకంతా నీతోనే ముడిపడి వుంది. నీవు లేని అయోధ్య నాకు వల్లకాదు. నీవు లేక మనడం నా వల్ల కాదు. దేవలోకమైనా నాకు అక్కరలేదు" అన్నాడు.

"సరే, నువ్వు కూడా రా" అనుమతించాడు రాముడు లక్ష్మణుణ్ణి.

తరువాత రాముడూ, సీతా, లక్ష్మణుడూ తమకున్న ఆస్తి అంతా బ్రాహ్మణులకు ఇచ్చారు. వేల వేల గోవులు దానం చేశారు. వసిష్ఠుని కొడుకు సుయజ్ఞుణ్ణి పిలిచి రత్నాలు పొదిగిన బాహుపురులూ, కుండలాలూ, కేయూరాలూ, మురుగులూ ఇచ్చేశాడు రాముడు. ముగ్గురూ కట్టుబట్టలతో బయలుదేరారు.

Answer to last month's Question of the month

Q : Which city in the world attracts most visitors in the world ?
A : Mecca, Saudi Araabia, to where all Muslims willmake a trip (Haji).

Telugu Jyothi's Question of the month

Q : Before 1973, which sports/games was the leading 'paying customer' earnings?

Answer in next month issue

# దొరికి దొరక్కపోడు

చక్కటి కథలు రాస్తే రచయితగా గుర్తింపబడే కాలం చెల్లి, సస్పెన్స్ సీరియల్స్ రాస్తేనే రచయితగా వర్తింపబడే ఈ కాలంలో, ఓ వారపత్రిక ఎడిటర్, తమ వారపత్రిక జన్మదిన సందర్భంగా నిర్వహించిన కథల పోటీకి వచ్చిన కథల్లో మంచి కథలు ఎన్నికచేసి, వాటిల్లో మొదటి మూడు బహుమతులు పొందే యోగ్యత గల కథలని ఎన్నిక చేయమనడం నా అదృష్టంగాభావించాను.



సాయంత్రం సబ్ ఎడిటర్ కథల కట్టలని ఆటోలో తీసుకొచ్చి నాకిచ్చి ఎప్పటికి కథలు ఎన్నికచేసి ఇవ్వాలో డెడ్ లైన్ చెప్పాడు.

"మాధవరావు గారి కథుందా?" యథాలాపంగా అడిగాను. తలూపాడు. ఆ వుద్యోగం అతనికి మాధవరావే ఇప్పించాడని నాకు తెలుసు.

''ఏదో చెప్పకూడదండి. ఎవరో రాసారో మీకు తెలియకూడదని నియమాల ప్రకారం రచయితల పేర్లు కనపడకుండా కొట్టేశాం'' చెప్పారు సబ్ ఎడిటర్.

అతను వెళ్ళాక చిన్నగా నవ్వుకున్నాను.

* * *

ఆదివారం వస్తే చాలు పదేళ్ళ క్రితం ఎంతో సంబరంగా వుండేది.

కథలు రాస్తున్న కొత్తరోజులు. వారానికి రెండు మూడు కథలయినా రాసి తీసుకెళ్ళే వాణ్ణి. ప్రతీ ఆదివారం సాయంత్రం అయిదు నుంచి పది దాకా ఓ రెండు గంటలసేపు రఘురావ్ ఇంట్లో దాదాపు డజను మంది దాక రచయితలు చేరి ఆ వారంలో తాము రాసిన కథలు చదివి వినిపించే వారు. బావుంటే బావుందని మెచ్చుకునే వారు. ఎక్కడయినా లోపం వుంటే చెప్పే వారు.

అలాంటి సాహితీ సమావేశాలు నాలాంటి కొత్త రచయితలకి ఆసక్తికరంగా, విజ్ఞానదాయకంగా వుండేవి. కథా రచయితగా ఎదగడానికి అలాంటి మీటింగ్స్ ఎంతో వుపయోగిస్తాయని నాకు అనుభవ పూర్వకంగా తెలుసు.

కథలు రాయడం విరమించిన కొందరు రచయితలు కూడా ఆ మీటింగ్‌కి వస్తూండేవారు. అడపాదడపా కథలు రాసే మాధవరావు ఆ మీటింగ్స్‌లోనే నాకు పరిచయం. నే రాసిన కథలని మెచ్చుకునే వారు. బావుల్లేదని ఏ కథని విమర్శించేవారు కాదు.

ఆయన వయస్సు నలభై ఆరు.

నాచిన్నప్పటినుంచి ఆయనకథలు చదువుతున్నాను. ఎక్కువ బావ, మరదళ్ళ ప్రేమ కథలు రాస్తూండే వాడు. బహుమతి కూడా సంపాదించారు ఓ కథకి.

నాకు రచయితలుగా ఆ మీటింగ్స్‌లో పరిచయం అయిన వాళ్ళలో ఇప్పటికీ బాగా గుర్తున్నవాడు మాధవరావే. అందుకు కారణం నాఅభిమాన రచయిత అవటం కాదు.

నేను ద్వేషించే రచయిత అవటం.

ఓ ఆదివారం నేను ఓ వారపత్రిక కథల పోటీకి పంపడానికి రెండు కథలు రాసి తీసుకెళ్ళాను. ఆ రెండింటిలో ఏది పోటీకి పంపితే బావుంటుందో సలహా తీసుకుని మార్పులు, చేర్పులు ఏమైనా వుంటే వాటి ప్రకారం ఆ కథని తిరగ రాయడానికి నిర్ణయించుకున్నాను.

ఆ రెండు కథలని చదివాను. రెండూ బావున్నాయని అంతా మెచ్చుకున్నారు. అయితే ఏ కథని పోటీకి పంపాలా అన్న ఆలోచన అందరికీ వచ్చింది. రెండూ పంపించడంలో నాకిష్టం లేదు కాబట్టి ఏదో ఒకటే పంపదలచుకున్నానని చెప్పాను. రెండు పంపితే ఆ రెంటిలో ఏదీ బహుమతి గెలుచుకోవచ్చుననే నమ్మకం నాకు లేదని సంపాదకులు అనుకుంటారని నా భయం.

ఆ వారపత్రిక ఏ తరహా కథలకి ప్రథమ బహుమతి ఇస్తుందో రఘురావ్ చెప్పాడు. గతంలో మొదటి బహుమతి పొందిన నాలుగైదు కథలు క్లుప్తంగా చెప్పి అలాంటి సెంటిమెంట్ గల కథలకే బహుమతి లభిస్తుందని, కాబట్టి నేను రాసిన 'గండుపిల్లి' కథని పంపమని సలహా ఇచ్చారు.

రఘురావ్ సిఫార్సుని తోటి రచయితలంతా ఆమోదించారు. నేను రాసిన మరో కథ 'కిటికీ' ని ఆపి, దీపావళి ప్రత్యేక సంచికలలో దేనికయినా ప్రచురణకి పంపమని, అదీ బావుందని సలహా ఇచ్చాడుమాధవరావు.

ఆ ప్రకారం 'గండుపిల్లి' ని ఆ వారపత్రిక నిర్వహించే కథల పోటీకి పంపాను. అది మామూలు ప్రచురణకి మాత్రమే స్వీకరింపబడింది.

కాని ఓ ఘోరం జరిగింది. దీపావళి ప్రత్యేక సంచికల కోసం రెండో కథ 'కిటికీ'ని ఆపమన్న మాధవరావు నన్ను నిలువునా మోసం చేశాడు. ఆ కథని 'ఎదురింటి కిటికీ' పేరుతో తనే ఓ పత్రికలో రాసేసాడు. అది చదివిన నా రూం మేట్ ''ఇదేంటి గురూ, ఇది నీ కథలా వుంది. మీ ఇద్దరూ ఒకే ఇంగ్లీషు కథని చదివి రాసారా?'' అన్నాడు.

మాధవరావు మీద నాకు పీకలదాకా కోపం వచ్చింది. మళ్ళీ ఆదివారం మీటింగ్‌లో ఆయన నాకు చేసిన దొంగతనం గురించి రఘురామ్‌కి, తోటి రచయితలకు చెప్పాను. కాని అప్పటికే రైల్వేలో పనిచేసే మాధవరావు సికింద్రాబాద్ నుంచి హుబ్లీ బదిలీ అయి వెళ్ళిపోవడంతో ఏం చేయలేకపోయాం. మాధవరావు నన్ను ఆ విషయంలో అన్యాయం చేశాడన్న కసి నా మనస్సులోంచి పోలేదు.

** ** **

గుంటకల్‌లోని మాధవరావు క్వార్టర్ చిరునామా సంపాదించి ఆయనకు వుత్తరం రాసాను, మినీ కథల సంపుటి నొకదాన్ని వెలువరించాలను కొంటున్నానని, వీలయితే ఓ కథ పంపమని, పంపలేక పోతే ఆ సంగతి తెలియజేయమని స్వంత చిరునామా గల కవరు జత చేశాను.

పోటీ కోసం వచ్చిన కథలన్నీ చదివి బావుల్లేనివి, బావున్నవి, చాలా బావున్నవి, అతిగా బావున్నవి ఇలా నాలుగు రకాలుగా విభజించి వాటిమీద ఆ ప్రకారం ఏ, బి, సి, డి అక్షరాలు రాసాను.

వారపత్రిక సబ్ ఎడిటర్ రెండు రోజులకొకసారి ఫోన్ చేసి కథలను గురించి గుర్తుచేస్తున్నాడు. మాధవరావుకి టెలిగ్రాం పంపాను సమాధానం రాయమని.

మూడో రోజు సమాధానం వచ్చింది, చిన్న మినీ కథతో పాటు. కవరు చింపి ఆ రెంటినీ చూడగానే ఎంతో సంతోషం వేసింది.

మాధవరావు తను రాసిన కథలు చదివి వినిపించే వాడు. కాబట్టి నాకతని చేతి వ్రాతతో పరిచయం లేదు. ఇప్పుడతని ఉత్తరంలో నాక్కావలసిన చేతి వ్రాత నమూనా దొరికింది.

ఎన్నికకి నాకొచ్చిన కథల్లోంచి మాధవరావు చేతి వ్రాతనిబట్టి ఆయన కథని బయటకి తీసి దాన్ని 'బాగాలేవు' కథల దొంతరలోకి తోసాను, నిజానికది బావున్నా.

ఆ వారపత్రిక సబ్ ఎడిటర్ కథలు తీసుకోవడానికి వచ్చినప్పుడు నా కథను కూడా ఇచ్చాను, నన్ను జడ్జిగా వుంచామని ఎనౌన్స్ చేసే సంచికలో దాన్ని వేయమని!

అది మాధవరావు ఉత్తరంతోపాటు నాకు పంపిన మినీ కథ. దాన్ని యథాతథంగా నా చేతి వ్రాతతో ఫేర్ చేశాను.




మల్లాది వెంకట కృష్ణమూర్తి

# సందమామరావే! జాబిల్లిరావే!!



కుల రాజకీయాల కోప-తాపాలకు వేడెక్కిన విజయవాడ కొండలు వేసవి పూర్తిగా రాకముందే ఎండలు కక్కుతున్నాయి.

ప్లీడరు గారింట్లో పాచిపనిచేసే లక్ష్మి మామిడి చెట్టు క్రింద బిడ్డ నుంచి నీళ్లకుండీ దగ్గర అంట్లు తోముతోంది. బిడ్డ ఏడుపు వినిపించి తలెత్తి చూసింది. అంట్ల పని పూర్తిచేయకుండా బిడ్డ దగ్గరకొస్తే... ఇంటివారు ఏమంటారోనని చూసింది. గిన్నెలు తోముతూనే 'జిజ్జా... నేనిక్కడే వున్నానమ్మా! చూడూ... ఏడవకు' అని పలకరించింది.

బిడ్డ ఏడుపు నాపలేదు.

బిడ్డ ఏడుపు విన్నా పొంగని పాలిండ్లను చూసుకుంది. పాలుంటే కదా...? పొంగను అనుకుంది. వచ్చే దుఃఖాన్ని ఆపుకుంది. బిడ్డ ఆకలివేసే ఏడుస్తోందని గ్రహించినా అక్కడి నుండి లేవలేకపోయింది. గిన్నెలతో చప్పుడు చేస్తూ ఊరుకోబెట్ట చూసింది.

గిన్నెల చప్పుడూ అమ్మ మాటలూ విన్నా బిడ్డ ఊరుకోలేదు.

"జిజ్జా...! ఊరుకో అమ్మా! ఊరుకో చిన్నా... బంగారు తల్లీ ఊరుకో...? ఉచ్చోసుకుని ఏడుస్తున్నావా...? గెడ్డల్లో పాకలేక ఏడుస్తున్నావా? అమ్మ పాలివ్వలేదని అలిగి ఏడుస్తున్నావా...? అమ్మ నీ వద్దకు రాను పడదమ్మా...? ఊరుకోతల్లీ... ఊరుకో...!"

పలకరించినా పాప ఏడుపునాపలేదు. గుక్కపట్టింది.

"లక్కలా కరిగిపోతున్న తల్లి మనసును రాయిలా మార్చుకుంటూ... ఏడవకే... ఏడవొద్దని చెప్పతున్నానా...? ఎంతలా చెప్పినా వినవెందుకూ...? ఏడుపు నాపకుంటే గిన్నెతో కొట్టగలను. ఊరుకుంటావా...? లేదా...? ఊ... ఊరుకో..." కసురుతూ అంది.

తల్లి కఠినపు మాట విందేమో బిడ్డ మరీ వెక్కిళ్లి ఏడుస్తోంది.

శోకించే బిడ్డను చూస్తూ క్షోభిస్తున్న మనసుతో లక్ష్మి..."చిట్టీ ఏడవకమ్మా! ఏడవకే...! నీవు ఏడుపు గొట్టిదానివని పేరు తెచ్చుకోకే...! నా మాట విని ఊరుకోతల్లీ... ఊరుకో..."

"అవునూ, నోరులోని... నీవేం చెప్పగలవూ...? నోరున్న తల్లి పాపా... నీకాకలైంది కదూ? అని అడగలేనప్పుడూ... ఈ అంట్ల గిన్నెల్లో... ఇన్ని మెతుకులుంటే... నా ఆకలి కొంతవరకూ తీరుతుంది. ఆ తర్వాత నేను పాలిచ్చి నీ ఆకలి తీరుస్తాను. అందాకా ఊరుకోవాలి... తప్పదు.

"మెతుకు మెత్తబడినా... పులుసు వాసన వచ్చినా... నీ కోసం తినేస్తానమ్మా... కాస్త ఓపికపట్టు కన్నా..." అనుకుంటోంది లక్ష్మి. తల్లి గొడవ బిడ్డకు అర్థం కాలేదు. ఇక ఆగలేని లక్ష్మి అంట్లు తోమడం ఆపి చేతులు కొంగుతో తుడుచుకుంటూ... కూతురి వద్ద కొచ్చింది. రొమ్ము నోట్లో పెట్టింది. చప్పరిస్తూ... బిడ్డ ఏడుస్తూనే వుంది గాని ఆపలేదు ఏడుపును. అవును... చేపని రొమ్ములో పాలెక్కడ నుంచి వస్తాయి? చెట్టుకింద కన్నా... అమ్మవడిలోనే బిడ్డ ఏడుపు అధికమైంది. ఆలిచిప్పల్లాంటి పాప కళ్ల నుండి వచ్చే నీటిని అమ్మ తుడవగలిగిందే గాని ఆకలిని తీర్చలేక పోయింది. ఏడుపు నాపలేకపోయింది.

ఇంటి కప్పు లేచిపోతుందా? అనేంత కేకలు ఇంట్లో నుండి వినబడుతున్నాయి. "ఎవరక్కడా...! పార్టీలు కూర్చున్నాయి. వారి మాటలు విననీయకుండా ఆ కుర్ర ముండ ఏడుపు! దాన్నోరు నొక్కండి, ఎదవ ఏడుపూ... అదీనూ..." అరిచారు ప్లీడరు గారు.

"శ్రీరామచంద్రా! నిన్ను ప్రార్థించనీయదా... పాపిష్టి పిల్ల! దాన్ని ఇంటిదగ్గర దిగబెట్టి రాక... నేనమ్మా కన్నానని... వెంటబెట్టుకొస్తుందా... తల్లి. అదెక్కడ వచ్చిందీ...?" చిటపటలాడుతూ కేకవేశాడు ప్లీడరు గారి తండ్రి.

—కొండపల్లి కోటేశ్వరమ్మ

"పరీక్షలు దగ్గరపడ్డాయి. పుస్తకం తెరిస్తే దాని గోలే వినిపిస్తోంది. ఆ పాడుపిల్ల ఏడవకుండా తల్లి చూడక్కర్లా...? ఎదవ సంతను తెచ్చి ఇంట్లో వుంచారు. దాన్నింటిదగ్గర చూసే వాళ్లు లేరంటే... కుదరదని చెప్పండి! ఈ పని మనిషి కాకపోతే మరొకతి వస్తుంది" గట్టిగా అన్నాడు ప్లీడరు గారి జ్యేష్ఠ పుత్రుడు.

"ఒసేవ్ లక్ష్మి! ఎక్కడున్నావే? పది కావస్తోంది. గిన్నెలు కడిగిస్తావా... లేదా? అంట్ల గిన్నెలు తొలిపేయంది వంటెలా చేయనే...? అ గుంట ముండనెత్తుక్కూర్చున్నావా...? ఎరక్కపోయి నిన్ను పనిలో పెట్టుకున్నాను. ఎంతకీ పని తెమలనీయవూ! ఏదో యాక్సిడెంట్‌లో పెనిమిటి పోయాడని పక్కింటి పిన్నిగారి కోడలు చెపితే... పాపమని పనిలో పెట్టుకున్నాను. బాగుందమ్మా నీపని!" నిష్ఠూరంగా అంది ప్లీడరుగారి తల్లి.

"కాఫీ తాగొదిలిన కప్పులూ, టిఫిన్ ప్లేట్లూ ఈగలు శుభ్రపరుస్తున్నాయి. వంకనున్న దాన్ని చెట్టు కింద కూలేసి... ముందు వాటిని తీసుకువెళ్లు..." అసహ్యించుకుంటూ అంది ప్లీడరు గారి శ్రీమతి.

ఇక లక్ష్మి బిడ్డను ఒళ్లో వుంచుకోలేకపోయింది.

"చూడమ్మా! నువ్విలా ఏడిస్తే ప్లీడరు గారింట్లో అందరూ నిన్నూ నన్నూ తిడతారు! మన గుడిసెకు పోయాక ఇద్దరం ఏడ్చుకుందాం. అంత వరకూ ఏడవకే, నా తల్లి ఏడవకే..." అంటున్న లక్ష్మికి ఏదో జ్ఞాపక మొచ్చింది. ఆ రోజు పాప పుట్టిన రోజు... పాప ఎంతకీ ఏడవకపోయేసరికి అంతా భయపడ్డారు. పాపను ఏడిపించాలని మంత్రసాని తలకిందులా పాపను పట్టుకొని ఎంత ప్రయత్నం చేసిందీ! అమ్మా, తనూ పాప తండ్రీ అంతా పాప ఏడ్పుకోసం ఎంత ఆదుర్దాగా చూశారు! ఆఖరికి పాప ఏడిస్తే... అంతా ఎంత సంతోషించారు! ఆ రోజు అంతగా పాప ఏడుపు కోసం చూసి, ఇప్పుడు తన పాపను ఏడవొద్దని ఏడుస్తూ చెప్పుకుంటోంది! కళ్ళు తుడుచుకున్న లక్ష్మి కాఫీ కప్పుల కోసం ఇంట్లోకి వెళ్ళింది. కప్పులూ, సాసర్లనూ బకెట్లో తెస్తూ, పాప వైపు చూసి ఆశ్చర్య పడింది. ప్లీడరు గారి చిన్నపాప అక్కడ కూచుని, పాల గ్లాసును పాప నోటి దగ్గరుంచి, "తాగు తాగు... ఆకలేస్తోందా?" అంటోంది.

పెద్దవాళ్లు చూస్తారేమో, అందుకూ తననే తిడతారేమోనని లక్ష్మి భ[illegible]ంది. "చిన్నమ్మాయి గారూ! తప్పు... [illegible]" అంటూ పాల గ్లాసు తీసుకోబోయింది.

"ఊ... ఊ... నేనివ్వను. పాపకు ఆకలేసి ఏడుస్తోందిగా... పాలు తాపేస్తే ఎంచక్కా పాప [illegible]కుంటూ పడుకుంటుంది. నీకేం తెలీదు, అమ్మకూ నాన్నకూ ఏం తెలీదు. పాప [illegible]స్తోందని తిడుతున్నారు. పాలు తాపేస్తే ఏడవదు[illegible]

లక్ష్మి కళ్ళల్లో నీళ్లు! [illegible] కన్నీటికీ ఇంతకు ముందు కన్నీటికీ పోలిక లేదు.

"రోజూ అమ్మ నాకు పాలు తాపుతుందిగా. సం[illegible]మామ రావే! జాబిల్లి రావే, పాలబువ్వ తేవే [illegible] పాట గూడా పాడుతుందిగా... పాలు తాగితే [illegible] ఆకలుండదుగా" అని చెబుతోంది పాప. అవును పాలు తాగితే ఆకలుండదు. [illegible] తర్వాత తన బిడ్డ ఏడవదు. ఆ సంగతి తెలిసినా తను పాలు తాపలేక పోయింది. ఆ సంగతి తెలిసినా ఇంట్లోని పెద్దలు తెలీనట్లు నటిస్తున్నారు. బిడ్డ వూరికే ఏడుస్తున్నట్లు తిడుతున్నారు. లక్ష్మి వణుకుతున్న చేతుల్తో పాప చేతిలోని పాల గ్లాసందుకుంది. "బీర పాదు బిడ్డలను దాస్తుంది" అన్నట్టుగా, పాప ఇంట్లోని వారికి కనిపించకుండా కూర్చుని, పాలగ్లాసును బిడ్డ నోటిదగ్గరుంచింది. ఒక్కొక్క చుక్కే పాలు తాగుతోంటే, తాగుతున్న బిడ్డ ముఖంలోకీ, పాలు తెచ్చిన పాప ముఖంలోకీ మార్చి మార్చి చూస్తోంది. ఆ ఇద్దరు పాపల ముఖాల్లోనూ విచ్చుకుంటున్న కాంతిని కళ్ళనిండా పరుచుకుంటోంది.

"సందమామరావె, జాబిల్లిరావె! పాలబువ్వ తేవె!" అవును... ఆ సందమామే పాపగా పాల గ్లాసు పట్టుకుని వచ్చింది... అనుకుంటోంది.

NEWS: Lalitha Patnala (daughter of Rao and Indira Kattoju's) & Muralidhar Patnala are proud parents of Venkatashiva (Vijay), 7 lbs, 21" long, boy on March 12, 1991 at 2:08 PM. TFAS wishes Vijay and his parents long life. Congratulations Lalitha & Muralidhar!

ధర్మం తప్పిన వర్ష రుతువు గ్రీష్మాన్ని తలపింపచేస్తోంది. పైన నెత్తి మాడుస్తున్న ఎండ; కింద పాదాలు బొబ్బలెక్కిస్తున్న ఎండ; కళ్లల్లో సూదుల్లా పొడిచి నీళ్లు చిమ్మిస్తున్న ఎండ. గాలిలో తేమ పాల్లెక్కువై ఊపిరి సలపనీయక ఉక్కిరిబిక్కిరిచేస్తున్న ఎండ. ఉక్క, చెమట, జిడ్డు.

మధ్యాహ్నం రెండు గంటల వేళ పల్లె అంతా మాటుమణిగి వుంది. వీథుల్లో జన సంచారం లేదు. గుడి వీధిలోని బడి పిల్లల గొంతులు మాత్రం ఎక్కాలు వల్లె వేస్తూ ఆ ఊరికున్న నాలుగు వీథుల్నీ పలకరించి వస్తున్నాయి.

కరణం గారి పెరట్లో (ఆయన్నిప్పటికీ అందరూ కరణం గారనే అంటారు) బాదం చెట్టు నాల్గువైపులా కొమ్మల్ని విస్తరించుకుని అటు అవతలి వీథిలోకి, ఇటు ఇవతలి వీథిలోకి నీడని పంచుతోంది. చెట్టు మీద గూళ్లు కట్టుకున్న పక్షులన్నీ ఆహారాన్వేషణలో ఎక్కడికో వెళ్లినట్టున్నాయి. ఆ ఊరి వీథుల్లాగే ఆ చెట్టు కొమ్మలు కూడా ఖాళీగానే వున్నాయి. రెండో కొమ్మ మీది కాకి గూట్లో పిల్లలు మాత్రం అప్పుడే కళ్ళు తెరచినట్టున్నాయి. విశ్శబ్దంగా కువకువలాడుతున్నాయి.

ఊరికి తూర్పు చివర వున్న పాడుపడిన సత్రంలో పూసోళ్ల చిన్నిగాడు గంజి తాగడం పూర్తి చేసి ఆఖరి గంజి చుక్కేవైనా గిన్నెలో మిగిలిపోయిందేమోనని నాలుక పొడవుగా బైటికి చాపి గిన్నెను నాలుక మీద బోర్లించుకుంటున్నాడు. వాడి బాబు కొత్తగా పెళ్ళాడిన నాలుగో పెళ్లాం మంగి వాడి ఈడుదే, పన్నెండేళ్లు.

"ఓరి పిన్నిగా! గిన్నెలో గెంజి సుక్కల్లేవురా. అదేదో మాంసం కూర లాగా ఇంకా గిన్ని నంజుకున్నావేట్రా?" అంది ఫక్కున నవ్వుతూ.

"మాంసం కూరంటే నోరూరతందొరే, రెండు కాకుల్ని కొట్టుకు రాకూడదంట్రా" అంది వాడి రెండో తల్లి. చిన్నిగాడి తల్లి తప్ప మిగిలిన ముగ్గురూ అక్కడే వున్నారు. వాడి తల్లి మాత్రం వాడు పసికందుగా వుండగానే వాణ్ణి వాడి బాబు మొహాన పడేసి వేరే తండాతో వెళ్లిపోయింది.

చిన్నిగాడు గోడకి తగిలించిన కాటిల్‌బారు అందుకుని లేచాడు. నాటమైన రాళ్లేరుకుని మొలగుడ్డలో చుట్టుకున్నాడు. వాడు కాకుల కోసం వీధులన్నీ వెదుకుతూ కరణం గారి బాదం చెట్టు దగ్గరకొచ్చాడు.

ఊరికి పడమటి చివర పాకలో మూడంకె వేసి పడుకున్న మందులోళ్ల మారిగాణ్ణి వాళ్లమ్మ రెండం టించి నిద్ర లేపింది. రాత్రి కూడుకి బియ్యం తను అడుక్కొస్తానని, వాణ్ని మాత్రం కూరకేవైనా సంపాదించుకు రమ్మంది. నిద్రమత్తు పూర్తిగా వదలని మారిగాడు జోగుకుంటూ కరణంగారి బాదం చెట్టుకి అవతలి వీథిలోకొచ్చాడు. వాడి మొలతాడుకి ఎప్పుడూ కాటిల్ బారు వేల్లాడుతూనే వుంటుంది. నిక్కరు జేబులో గులకరాళ్లు స్టాకుంటుంది.

ఎప్పుడొచ్చిందో ఏమో తల్లి కాకి నోటి నిండా మెత్తని ఆహారాన్ని తెచ్చి పిల్లలకి తినిపిస్తోంది. ఓర్పుగా వాటికి తినడం నేర్పుతోంది. ఇంకా రెక్కలు కూడా రాని ఆ పిల్లలు దేహాన్ని మించిన తలకాయల్తో ఆ తల్లికెంతో అందంగా కన్పిస్తున్నాయి. వాటిలో కోకిల పిల్లయుందుగాక! ఆ కాకి మాతృమూర్తి. వివక్ష చూపకుండా అన్ని పిల్లలకూ ఆహారం అందేలా చూస్తోంది.

అదే సమయంలో చిన్నిగాడు చెవి వరకూ లాగి గురి చూసి వదలిన రాయి, మారిగాడు ఒక కన్ను మూసుకుని రెండో కంటితో చూస్తూ సాగదీసి విడిచిన రాయి




ఒక్కసారిగా ఆ తల్లి రెండు రెక్కల గుండా పొట్టను చీల్చుకుపోయాయి.

మరుక్షణం గిలగిల్లాడుతూ నేల పైన పడింది. బాధతో కొట్టుకుంటున్న ఆ మాతృమూర్తి హృదయం మాత్రం తన పిల్లలు ఆహారం లేక చచ్చిపోతాయేమోనని కన్నీళ్లు కారుస్తోంది.

ఇట్నుంచి చిన్నిగాడు, అట్నుంచి మారిగాడు గోడ దూకి కరణంగారి పెరట్లోకొచ్చారు. ఒకేసారి ఎగిరి దూకి రక్తం ఓడుతున్న కాకి శరీరాన్ని చెరో రెక్కా అందుకున్నారు. ఇద్దరి చేతుల్లోకీ చెరో గుప్పెడు ఈకలు ఊడొచ్చి వెల్లకిలా పడ్డారు. లేచి ఒకడి నొకడు తినేసేలా చూస్తూ కలియబడ్డారు. చేతుల్తో గుద్దుకున్నారు, గోళ్లతో రక్కుకున్నారు. నోటికొచ్చిన బూతులన్నీ తిట్టుకుంటూ మట్టిలో పొర్లుతున్నారు.

చిన్నిగాడు, మారిగాడు పొట్టకోస్తే అక్షరం ముక్క రాని పక్షుపాయలు మరి!

*　　*　　*　　*

అలీన దేశాలకి అధ్యక్షత వహిస్తున్న పవిత్ర భారత దేశంలో ఆ రోజు అసెంబ్లీ హాలు కేకల్తో, తిట్లతో మార్మోగిపోతోంది. బల్లలు విరుగుతున్నాయి, లైట్లు పగులుతున్నాయి. అధికార పక్ష సభ్యుడు చిన్నారావు, ప్రతిపక్ష సభ్యుడు మార్తాండరావు ఇంగ్లీషులో బూతులు తిట్టుకుంటున్నారు.

దేశంలో జరుగుతున్న మారణకాండకి విప్లవం అనే అందమైన పేరు పెట్టి సమర్థించపూనుకున్నాడు చిన్నారావు. లంచాల తతంగాల్ని మసిపూసి మారేడుకాయ చేయచూస్తున్నాడు మార్తాండరావు. ఎదుటివాడి మీద ఎంత బురద చల్లగలిగితే అంత గొప్పవాళ్లుగా చెలామణీ కావచ్చుననుకుంటున్నారిద్దరూ. వీలైతే దేశాన్ని గుటకాయస్వాహా చెయ్యాలనే ఆకాంక్ష ఇద్దరి కళ్ళల్లో.

మూలనున్న గ్రాడెజ్ కుర్చీ ఎగిరొచ్చి చిన్నారావు నెత్తినపడింది. ఈ చివరున్న స్టీలు స్టూలొకటి పైకి లేచి మార్తాండరావు చెంపను తాకింది.

గోడ మీద శాంతి కపోతం గుండెకు గాయమై రక్తం ధారకట్టింది. కాకి పిల్లల్లాంటి అమాయక జనం ఎవరో వచ్చి తమనుద్ధరిస్తారని నోళ్లు తెరుచుకుని ఎదురు చూస్తున్నారు.

అసెంబ్లీలో అగ్ని మండుతూనే వుంది.

చిన్నారావు, మార్తాండరావు కాలేజీ లెవల్లో చదువు వెలగబెట్టిన కా, పురుషులు మరి!

---

ఈనాడు దేశంలో ఎన్నో కవితా సంకలనాలు వెలువడుతున్నాయి. వ్యక్తిగతంగా కూడా కవులు తమ కావ్య సంపుటాలను వెలువరిస్తున్నారు. ఇదివరకు మాట ఎలా వున్నా ఇవాళ కవిత్వం రాయాలంటే ఉత్సాహం మాత్రమే చాలదు. విప్లవ చైతన్యం కూడా కావాలి. ఈ చైతన్యం మార్క్సిస్టు సిద్ధాంతంలో వెలిగించబడినప్పుడే కవిత్వం ఉన్నతోన్నత శిఖరాల నందుకోగలదు.

— శ్రీశ్రీ

సేకరణ: తవుటు నాగభూషణం

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. All of us know that peanuts are really not nuts; but they are peas.
2. Arachibrityraphobia : Fear of 'spider web like feeling'. The sticky feeling of peanut butter can give rise to this 'phobia'.
3. Apparently peanuts sprouted first in Peru some 3000 years ago. Peruvian excavations indicate that the wild peanut was domesticated by 750 BC. Spannish explorers sent them home along with gold and silver; from there it went to Africa for ivory trade and from Africa, it came back to USA thro' Brazil, then Southern States and with the help of Civil War !
4. In any country, peanuts come amongst the top ten list of foods. It is a 2 billion dollar a year industry. Peanuts are grown in almost in all US states, but Alabama, Virginias, Texas and Georgia top the list with Geogogia being the leader. Alan Shepard took a peanut to moon !
5. In 1890's, the boll weevil wiped out the money making cotton crop. As an alternative and for easy growing, peanuts were grown. A little before this, Dr G.W.Carver prooved the multiple uses of the peanut, "astonishingly versatile" crop; and every farmer went for this miracle crop.
6. Dr George Washington Carver discovered more than 300 commercial uses for the peanut. Believe it or not, he missed peanut butter !
7. From the seed, one make bleach, axle grease, shampoo, shoe polish, lino leum, plastics, cosmetics, shaving cream, paper dye, ink, glue, wallboard and even explosives ! From the shell, you can make plant mulch, pet and poultry litter, insulation filters, fire logs, cattle feed etc.
8. About half of annual US peanut production is churned into peanut butter (only 30% chunky, rest-smooth). About 40 million Americans eat peanut daily either as nuts or as peanut butter (about 800 mil pounds a year) The average child in USA consumes 1500 peanut butter sandwiches by the time he or she finishes high school. Annual per capita consumption in USA is 11 lbs. There are about 548 peanuts in a 12 ozs jar of peanut butter; and some 30,000 sandwiches can come from one acre of peanuts!
9. Yes! Again Dr Carver prooved that an entire meal made up of peanut products - peanut soup, mock chicken, creamed vegetables, salad, bread, cookies, ice cream and even peanut coffee can be made !
10. March is the National Peanut month. All US states celebrate this, but notably Georgia, Alabama, Virginia and Texas. The first National Peanut Festival was held in 1938 at Dothan, AL in honor of Dr Carver. Now most states which celebrate the Peanut Festival do so in October every year
11. Yes ! Notably the above mentioned 4 states conduct the Peagent.
12. In 1890, an unknown St Louis physician grounded some peanuts into a paste and spread it over bread as a protein substitute for his elderly patients who could no longer chew meat. This became an instant hit and one George Bayle Jr. owner of a St. Louis food products company sold it commercially under Bayle Peanut Butter brand name first
13. Kellogs manufactured peanut butter from steamed, rather than roasted, peanuts-which turned out as a tasteless concoction - and so failed.
14. November 3rd is the National Sandwich Day.
15. The world at large got its first taste of peanut butter in 1904 at St Louis World's Fair, where another food product was also introduced for the first time-ice cream cone. The centennial was celebrated in 1990, with a befitting White House proclaimation, in several cities in South. At Walt Disney World Village had a gathering of Adult Peanut Butter Lovers Fan Club (which has some 60,000"finger-licking"members worldwide
16. No cholestrol, but has lot of fat, which is bad !
17. Suffolk, VA has the nickname of "Peanut City".
18. 6 American communities have the name "Peanut"-one in CA, one in TN,one in WV; 3 in PA : Peanut, Upper Peanut and Lower Peanut
19. According to Guinness, the largest peanut is 3and 11/16" long peanut grown by Senkbeil, in Sylvester, GA in 1987.
20. A fossilised peanut, estimated at 100,000 years old was found in the Republic of China.

So much about peanuts ! One of the most tastiest foods in the world !




# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS Travel Agency Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**